20-01Pg1exHMNWJQERCL.qxd:20-01Pg1exHMNWJQERCL.qxd 01/01/01 9:07 AM Page 1


మాయల్ గత సారంబ్యాల్లై విలోకన్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 352 పేజీలు: 12 వెల: 6.50


అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ 2లో

పదవీ స్వీకారం నేడే

కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు



## 6 నెలల్లో రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లు



ఆదివారం గన్నవరంలో ఎన్ఐడిఎం భవనం ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు

ఎపి అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం

ప్రకృతి విపత్తులకు ఎన్‌డిఆర్ఎఫ్, మానవ విపత్తులకు ఎన్‌డిఎ

గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని అనేక రెట్ల అభివృద్ధితో భర్తీ చేస్తాం

2028కి పోలవరం పూర్తి: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

ప్రధాని సూర్యఘర్ ద్వారా మరింత సౌరశక్తి: సిఎం చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హామీఇచ్చారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో రూ.3లక్షల కోట్ల కేటాయింపులు చేసినట్లు వివరించారు. విజన్ గల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి మోడీ పూర్తిస్థాయిలో సహకరిస్తారని భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో ప్రకృతి విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) 20వ వార్షికోత్స వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా ఇక్కడ నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ శిక్షణసంస్థ (ఎన్ఐడియం) భవనాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ 10వ >>2

## సిఎం చంద్రబాబు దావోస్ పయనం

రాష్ట్రానికి పెట్టుబడులపై పారిశ్రామిక ప్రముఖులతో భేటీలు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబ ఆదివారం దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. సాయంత్రం అమరావతి నుంచి ఢిల్లీ చేరుకుని అర్ధరాత్రి దాటాక 1.30 గంటల సమయంలో బృందంతో కలిసి జ్యూరిచ్ బయల్దేరతారు. అక్కడి భారత రాయబారితో భేటీ అవుతారు. మొదటిరోజు జ్యూరిచ్‌లో 10 మంది పారిశ్రామివేత్తలతో సిఎం సమావేశమవు >>2






## జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

### విశాఖ ప్యాలెస్‌కు రూ. 200 కోట్ల జరిమానా?

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్తులు, ప్యాలెస్‌లపై ఏపీ మానవవనరుల శాఖా మంత్రిని అమిత్‌షా అడిగినట్లు టిడిపి వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతుంది. జగన్‌కు ఎక్కడెక్కడ ఎన్నెన్ని ప్యాలెస్‌లు ఉన్నాయి, వాటి విస్తీర్ణం ఎంత అని ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖ రుషికొండపై కట్టిన ప్యాలెస్‌కు ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.200 కోట్ల జరిమానా కట్టేల్సిందేనని అమిత్‌షా అభిప్రాయపడినట్లు తెలిసింది.

సిఎం చంద్రబాబు నివాసంలో జరిగిన గత రాత్రి విందు సందర్భంగా జరిగిన భేటీలో అమిత్‌షా జగన్ ప్యాలెస్‌ల గురించి అడిగి మరీ తెలుసుకున్నట్లు సమాచారం. ఇడుపులపాయ, బెంగళూరు ఎలహంక, హైదరాబాద్ లోటస్‌పాండ్, తాడేపల్లిలో ప్యాలెస్‌లు ఉన్నాయని లోకేశ్ అమిత్‌షాకు వివరించారు. ఒక్కొక్కటి ఎన్ని ఎకరాలు ఉండొచ్చని అడగ్గా హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్‌లో పది ఎకరాల్లోపు ఉంటాయని లోకేశ్ బదులిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ విస్తీర్ణం గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. సుమారు 30 ఎకరాలకు పైనే ఉందని లోకేశ్ అందుకు బదులిచ్చారు. దానికి అన్నిఎకరాల్లోనా? అంటూ అమిత్ షా అశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**ఎన్జీటీ 200 కోట్ల జరిమానా వేసిందన్న లోకేశ్ :**

విశాఖలోనూ రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టించారని లోకేశ్ చెప్పగా అది ప్రభుత్వ డబ్బుతో కట్టిందే కదా? అని అమిత్ షా అన్నారు. నిక్షేపంగా ఉన్న పాత పర్యాటకశాఖ కాటేజీలను కూల్చేసి, పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఆ >>2










ఆదివారం ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రాంగణం నమూనాను పరిశీలిస్తున్న అమిత్‌షా, సిఎం చంద్రబాబు

# రూ. 3 లక్షల కోట్లు

>> బెటాలియన్ ప్రాంగణంను ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి ఎన్‌డిఆర్‌ఎఫ్ క్యాంపస్ నమూనాను పరిశీలించి మొక్కలు నాటారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సభలో అమిత్‌షా ప్రసంగిస్తూ ప్రకృతి విపత్తుల పట్ల ఎన్‌డిఆర్‌ఎఫ్ స్పందిస్తుందని, మానవులు సృష్టించే విపత్తులను ఎన్‌డిఏ ప్రభుత్వం స్పందిస్తుందని చెప్పుకొచ్చారు. మానవ విపత్తు కారణంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ తీరని నష్టం వాటిల్లిందని దానిని సరిచేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అయిన విశాఖ స్టీలు ప్లాంటుకు రూ.11440కోట్లు కేటాయించామని, మోదీ భూమిపూజ చేసిన రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.27వేలకోట్లు ప్రపంచబ్యాంకు, ఆడ్బీ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రైల్వేజోన్ ఇచ్చామని, రాష్ట్రప్రజల జీవనాడి అయిన పోలవరం 2028నాటికి నిర్మాణం పూర్తిచేసి గోదావరి నీటిని రాష్ట్రమంతా అందిస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరిలో రూ.1600కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం పూర్తిచేసామని, విశాఖపట్నంలో రూ.2లక్షల కోట్లతో గ్రీన్‌హైడ్రోజన్ ఎనర్జీప్లాంటుకు ప్రధాని భూమిపూజ చేసిన సంగతిని గుర్తు చేసారు. లక్షలకోట్లు ఖర్చుతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నేతృత్వంలో కూటమికి రాష్ట్రప్రజలు తిరుగులేని మెజార్టీని ఇవ్వటం పట్ల ఈసందర్భంగా అమిత్‌షా రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి మోదీనేతృత్వంలోని కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ మన దేశంలోనే కాకుండా టర్కీ, వియత్నాం, నేపాల్, ఇండోనేషియా, మయాన్మార్ తదితర దేశాల్లోని ఆపదలోఉన్న ప్రజలకు సేవల అందిస్తూ ఆయా దేశాధినేతల మన్ననలు పొందటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. డిజాస్టర్ మేనేజ్‌మెంటులో మన దేశం గ్లోబల్ లీడర్‌గా మారనుందని ధీమా వ్యక్తం చేసారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ తమ అత్యుత్తమ సేవలతో ప్రపంచదేశాలలోని ప్రజల నమ్మకాన్ని పొందటం పట్ల సిబ్బందిని హోంమంత్రి అభినందించారు. గతంలో ఒరిస్సాలో సైను తుఫాను సంభవించినప్పుడు 10వేల మంది మృత్యువాత పడగా ఈమధ్య వచ్చిన రెండు తుఫానుల్లోనూ ఒక్కరు కూడా మృత్యువాత పడకుండా ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడటం అభినందనీయమన్నారు. గతంలో ఎన్‌డిఆర్‌ఎఫ్‌కి రూ.1200కోట్ల నిధులు కేటాయించగా, ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్రం ఈసారి 14వ ఆర్థికసంఘం ద్వారా రూ.61వేలకోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేవలం ఉపశమన చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు, ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారిస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు అన్ని ప్రభుత్వశాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని హోంమంత్రి అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎన్‌సిసి, స్కౌట్స్, పంచాయతీలు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఆస్తి, ప్రాణనష్టాలను నివారించవచ్చన్నారు. ఇక్కడ ఎన్‌ఐడిఎం శంకుస్థాపన కార్యక్రమంలో సిఎంగా చంద్రబాబు పాల్గొన్నారని, మళ్లీ ఆయన సిఎంగా ఉండగానే ఈభవనం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. 2024లో మహారాష్ట్ర, హర్యానాలో ఘనవిజయం సాధించామని, 2025లో ఢిల్లీలో జెండా ఎగురవేయబోతున్నట్లు హోంమంత్రి ధీమా వ్యక్తం చేసారు.

**గ్లోబల్ లీడర్‌గా మన దేశం : చంద్రబాబు**

ప్రధాని మోదీ, అమిత్‌షాల నేతృత్వంలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికల వల్ల 2047నాటికి మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి గ్లోబల్ లీడర్‌గా ఎదిగి, ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేసారు. 2014లో రాష్ట్రవిభజన, 2019నుండి 24వరకు ఆర్థిక విధ్వంసంతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న సహకారం మరువలేదన్నారు. దాదాపు రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, వీటిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టేందుకు కేంద్రం మరింత సాయం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రఆర్థిక పరిస్థితి కేంద్రం సహకారంతో ప్రస్తుతం వెంటిలేటర్ నుండి బయటకు వచ్చిన ప్రస్తుత పేషెంట్‌గానే ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ సహకారంతో 2027 ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. గోదావరి -కృష్ణా అనుసంధానం పూర్తి అవుతుందని, గోదావరి-పెన్నా, గోదావరి-బనకచర్ల అనుసంధానానికి కేంద్రం సహకరించాలని అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ప్రధాని మోదీ చేపట్టిన సూర్యఘర్ పథకం ద్వారా కొన్ని పేదలతో సహా చిన్న ఇళ్లకు సైతం సోలార్ వ్యవస్థల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవిపత్తు సంభవించినా ముందుగా గుర్తుకు వచ్చేది ఎన్‌డిఆర్‌ఎఫ్ అలాంటి సంస్థని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయటం సంతోషకరమని సియం పేర్కొన్నారు.

**ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలు నిరుపమానం : ఉపముఖ్యమంత్రి పవన్**

ఆపదలో ఉన్న ప్రజల్ని, మూగజీవాలను కాపాడటంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ చేస్తున్న సేవలు నిరుపమానమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవల్ని కొనియాడారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించి, 1.58లక్షల మంది ప్రాణాలను కాపాడారని, 8.92లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని తెలిపారు. అంతేకాకుండా విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించి వారి మనో వేదనను తొలగించారని ప్రశంసించారు. అంతేకాకుండా 19,368 మూగజీవాల ప్రాణాలను కాపాడారని వివరించారు. రాష్ట్రంలో ఎజెట్ పాలిమర్స్ ప్రమాదంలోనూ, అచ్యుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలోనూ ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తుచేసారు. విజయవాడ వరదల్లో వీరి సేవలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్రానికి ప్రధాని మోదీ, అమిత్‌షాలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్న ఆయన వీరిద్దరికీ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రులు బండి సంజయ్, రామ్మోహననాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ప్రభుత్వవిప్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, బీజేపి రాష్ట్రఅధ్యక్షులు పురందేశ్వరి, కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవిందమోహన్, అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్, ఎన్‌డిఆర్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ పియూష్ ఆనంద్, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి, జిల్లాఎస్పీ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో అమిత్‌షాకు వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాకు ఘనంగా వీడ్కోలు

**గన్నవరం, జనవరి 19, ప్రభాతవార్త :** రెండురోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా తన పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, రాష్ట్రబీజేపి అధ్యక్షులు పురందేశ్వరి, యంపి లావు కృష్ణదేవరాయలు, కనకమేడల రవీంద్రకుమార్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజి, ఏలూరురేంజ్ ఐజి హరీష్‌కుమార్, ఎస్పీ గంగాధరరావు తదితరులు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు అందించి కేంద్రహోంమంత్రికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ తరలివెళ్లారు. అమిత్‌షా రాక సందర్భంగా ఆయన పర్యటన ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

>> తారు. అనంతరం హోటల్ హయత్‌లో మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పొరా పేరుతో జరిగే తెలుగు పారిశ్రామికవేత్తల సమావేశంలో పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వర్చిస్తారు. అనంతరం దావోస్ వెళ్లి పారిశ్రామికవేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. ఆర్సెలర్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. రెండోరోజు సీఐఐ సెషన్‌లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చ, సోలార్ ఇంపల్స్, కోకోకోలా, వెల్‌స్పన్ ఎనర్జీ, కార్ల్స్‌బర్గ్, సిస్కో వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్, కాగ్నిజెంట్ తదితర సంస్థల ఛైర్మన్లు, సిఈఓలతో జరిగే సమావేశానికి యుఏఈ ఏకానమీ మంత్రి అబ్దుల్లా బిన్‌తో కలిసి చంద్రబాబు హాజరవుతారు. అనంతరం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ చర్చల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చాగోష్టులు బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చే ఇంటర్వ్యూలలో ఆంధ్రప్రదేశ్ విధానాలను వివరిస్తారు. మూడోరోజు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికి పైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొని, రాష్ట్రంలో మానవవనరులు, మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ రాయితీలు సమర్థ నాయకత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరిస్తారు. నాలుగోరోజు ఉదయం స్వదేశానికి బయల్దేరతారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

# పదవీ స్వీకారం నేడే

## 47వ అధ్యక్షుడుగా మళ్లీ అధికారంలోకి

## కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు

## భారత్ తరపున హాజరవుతున్న విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్, జనవరి 19:** అగ్రరాజ్యం అధ్యక్షపదవీస్వీకారంపై ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నాయి. ఆహ్వానాలు అందుకున్న అధినేతలు అందరూ ఇప్పటికే అమెరికాకు చేరుకున్నారు. గడ్డకట్టే చలిలో అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసేందుకు ఇప్పటికే డొనాల్డ్‌ట్రంప్ వాషింగ్టన్ చేరుకున్నారు. సోమవారం వాషింగ్టన్ డిసిలో మైనస్ 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందన్న అంచనాలతో ట్రంప్ పార్లమెంటు భవనంలోనే రోటుండా కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారంచేస్తారు. తూర్పు ప్రామాణిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. అదే భారత కాలమానంప్రకారం రాత్రి 10.30 గంటలకు ప్రమాణస్వీకారం జరుగుతుంది. ముందుగా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరిస్తారు. తర్వాత అధ్యక్షుడి ప్రమాణస్వీకారం ఉంటుంది. తన తల్లి ఇచ్చిన బైబిల్‌తోపాటు మరొక ప్రత్యేక బైబిల్‌ను చేతబూని ట్రంప్‌చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయిస్తారు. క్యాపిటల్ హిల్స్‌లో జరిగే ప్రమాణ స్వీకారానికి శరవేగంగా ఏర్పాట్లుపూర్తిచేసారు. డొనాల్డ్‌ట్రంప్ కుటుంబ సమేతంగా ఇప్పటికే వర్జీనియాలోని తన గోల్ఫ్‌క్లబ్‌కు చేరుకున్నారు. తన కేబినెట్ నామినిలు పీటే హెగ్‌సేత్, లీజెల్డిన్‌లు కూడా ఆయన వెంట ఉన్నారు. పూర్వ అధ్యక్షులతోపాటు పలుదేశాల ప్రతినిధులు, అధినేతలు మాజీలు కూడా ఈ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. ఇప్పటికే టికెట్లు పొందిన అతిథులు అందరూ క్యాపిటల్‌హిల్స్ వైపు రాసాగారు. టెక్, పారిశ్రామిక దిగ్గజాలతోపాటు మాజీ అధ్యక్షులు వారి కుటుంబాలతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పూర్వ అధ్యక్షులు బిల్‌క్లింటన్,జార్జి డబ్ల్యు బుష్, బరాక్ ఒబామా, ప్రస్తుతం దిగిపోనున్న అధ్యక్షుడు జోబైడెన్ సతీసమేతంగా హాజరవుతారు. అయితే బరాక్ ఒబామా సతీమణి మిషెల్ ఒబామా తాను రాలేనని ప్రకటించడంతో ఒబామా మాత్రమే హాజరవుతున్నారు. హిల్లరీ క్లింటన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, అర్జంటీనా అధ్యక్షుడు గ్జేవియర్‌మిలీ, హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బన్, భారత్ తరపున విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జపాన్ విదేశాంగమంత్రి తకేసి ఇవాయాలు హాజరవుతున్నారు. ఇంగ్లండ్ మాజీ అధ్యక్షుడు నిగెల్‌పాల్ ఫారెజ్, ఎరిక్ జెమ్మూర్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారోలు కూడా ఆహ్వానితుల్లో ఉన్నారు. ఎనిమిదేళ్లక్రితం ట్రంప్ తొలిసారి 2017లో అమెరికా అధ్యక్షుడుగా వచ్చారు. 2017నుంచి 2021వరకూ సేవలందించారు. 2020 ఎన్నికల్లో జోబైడెన్ చేతిలో ఓటమి చవిచూసారు. అయితే అనూహ్యంగా గత ఏడాదిజరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రంప్ విజయం సాధించారు. దీనితో సోమవారం 47వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారంచేస్తారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఆహ్వానం వెళ్లలేదు. అయితే తర్వాత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక భేటీ కానున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీలు ఈ కార్యక్రమానికి హాజరుకావడంలేదు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ వున్‌కు ఆహ్వానం ఉందా లేదా అన్నది స్పష్టత రాలేదు. కాగా 2020లో క్యాపిటల్‌హిల్స్ భవనంపై దాడిలో ఉన్న నిందితులకు కూడా ఆహ్వానం అందింది. వారంతా కోర్టు అనుమతులు తీసుకుని ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమాచారం.

## టిటిడి ఘటనలపై కేంద్రహోంశాఖ

# పర్యటనలో ఆసక్తికర పరిణామం

## రాత్రికి రాత్రే రెండు ఉత్తర్వులు, ఆఖరునిమిషంలో

## హోంశాఖ అదనపు కార్యదర్శి పర్యటన రద్దు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగింపుకు చేరుకునే తరుణంలో టోకెన్లజారీకి 8వతేదీ మొదటిరోజే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన,13వతేదీ లడ్డూవితరణశాలలో అగ్నిప్రమాదంపై ఆరా తీయడానికి కేంద్రహోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్‌జిందాల్ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న జిందాల్ ఆదివారం రాత్రికి తిరుమలకు వస్తున్నట్లు శనివారం రాత్రి కేంద్రహోంశాఖ వర్గాలు ఢిల్లీనుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఆదేశాలందాయి. రెండురోజులు తిరుమలలో ఉండి టిటిడిలో విషాద ఘటనలపై విచారణ చేస్తారని సమాచారం ఇచ్చారు. దీనిపై టిటిడి అధికారులు కూడా అవసరమైన చర్యలు తీసుకునేలా సిద్ధమయ్యారు. ఈ విషయం విజయవాడ పర్యటనలోనేఉన్న కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు చేరింది. అయితే టిటిడిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే చర్యలు తీసుకున్న విషయాన్ని సిఎం టిటిడి అధికారులతో, ఇటు అమిత్‌షాతో కూడా చర్చించారు. ఈ నేపథ్యంలో జిందాల్ పర్యటన ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపు రాత్రికిరాత్రే శనివారంరోజే జిందాల్ తిరుమలపర్యటన రద్దయినట్లు రాత్రి 11గంటలకు టిటిడికి ఢిల్లీ హోంశాఖ కార్యాలయం నుండి మరోసారి ఉత్తర్వులు అందాయి. దీంతో టిటిడిలో తొలి సారిగా కేంద్రహోంశాఖ విచారణ చేపట్టనుండటం అన్ని వర్గాలను విస్మయం కలిగించి.



ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## దుర్గమ్మను దర్శించుకున్న

# కేంద్రమంత్రి బండి సంజయ్

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

>> ప్యాలెస్ కట్టారని లోకేశ్ వివరించారు. దానికి ఎన్జీటీ రాష్ట్రప్రభుత్వానికి 200 కోట్ల జరిమానా వేసిందని లోకేశ్ గుర్తు చేశారు. ఆ భారం ఇప్పుడు తమ ప్రభుత్వంపై పడిందని వివరించారు. ఆ జరిమానా కట్టేశారా? అని షా ప్రశ్నించగా ఇంకా లేదని లోకేశ్ బదులిచ్చారు.

**ఎన్జీటీ జరిమానాను కట్టాల్సిందేనన్న అమిత్ షా :**

ఎన్జీటీ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయని అమిత్ షా తెలిపారు. ఎన్జీటీకి ఆ డబ్బు ఎప్పటికైనా కట్టాల్సిందేనని అమిత్‌షా అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా? అని షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారంటున్నారు. ఆదివారం అమిత్‌షా జగన్ ఆస్తులపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను ఆరా తీసారంటున్నారు.

# ట్రంప్ త్వరలోనే భారత్ పర్యటన?

**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ తర్వాత ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ తర్వాత చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం.

మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది.

ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## మిమ్స్ మెడికల్ కళాశాలలో

# విద్యార్థి ఆత్మహత్య

## మృతుని స్వస్థలం నిడదవోలు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా),జనవరి 19 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల లోని మిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్థి ఆత్కూరు సాయి మణిదీప్ (24) కళాశాల హాస్టల్‌లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి వరకు స్నేహితులతో మాట్లాడిన మణిదీప్ ఆదివారం ఉదయం పది గంటల వరకు బయటకు రాకపోవడంతో పక్క రూమ్‌లో విద్యార్థులు తలుపులు పగలకొట్టి పరిశీలించారు. తన రూమ్‌లోని బాత్ రూమ్‌లో విగత జీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హాస్టల్‌కు చేరుకున్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.



ఎ.సాయి మణిదీప్ (ఫైల్)

మృత దేహంవద్ద సూసైడ్ నోట్‌కూడా పోలీసులకు లభించింది. 'అమ్మా, నాన్న, తమ్ముడూ క్షమించండి' అంటూ వేడుకుంటూ సూసైడ్ లేఖ రాశాడని పోలీసులు తెలిపారు. ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో తప్పడంతో ఆ పరీక్షలు రాసేందుకు సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లకుండా రూమ్‌లోనే ఉండిపోయాడు. తన రూమ్‌లో ఉన్న మిగిలిన స్నేహితులు పండుగకు ఇంటికి వెళ్లిపోవడంతో రూమ్‌లో గత ఐదురోజుల నుంచి ఒంటరిగా ఉన్నాడు. చదువులో వెనుకబడడంతో పాటు మానసికంగా కుంగుబాటుకు గురికావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతుని స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. తండ్రి రామారావు నిడదవోలు మండలం అట్లపాడులోని వికాస్ కళాశాల డైరెక్టర్. తల్లిదండ్రులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో మృతుడు మణిదీప్ పెద్దకుమారుడు. మిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో కళాశాలలో విషాదం నెలకొంది. విద్యార్థి మృతి పట్ల కళాశాల యాజమాన్యం తీవ్ర విచారం, సంతాపం వ్యక్తంచేసింది. తల్లిదండ్రులు, సహ విద్యార్థులు భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నదుల అనుసంధానానికి కేంద్రం సానుకూలం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం మద్దతుతో సంక్షోభా లను సమర్థవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం తమలో ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్రంలో నదుల అనుసంధానికి కేంద్రప్రభుత్వ పూర్తి సానుకూలరీతిలో ఉందన్నారు. ఎన్ఆర్‌డిఎఫ్ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గౌరవార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు గత రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో సిఎం చంద్రబాబు ఏకాంతంగా మాట్లాడారు.ఈ అంశాలను సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా ఆదివారం వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించినందుకు అమిత్‌షాకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సీజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మీ నాయకత్వంలో ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఉత్తరాంధ్ర వాసులు కాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బిపిసిఎల్‌కు ప్రధాని మోడీ ఇటీవల శంకుస్థాపనచేశారు. రాష్ట్రాన్నికరువు రహితంగామార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం. గోదావరి- బనకచర్ల అనుసంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పిపిపివిధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచి స్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని అమిత్‌షాకు విజ్ఞప్తిచేసినట్లు చంద్రబాబు తెలిపారు,భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్థవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్థతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు.

**గోదావరిని బనకచర్లదాకా తీసుకువెళ్తా : సిఎం చంద్రబాబు**

## వారం - వర్జ్యం

తేది : 20-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.9.59
హస్త రా.8.29
వర్జ్యం : తె.5.31-7.20
దు.మ.12.48-1.33, 2) మ.3.03-3.48
శుభసమయం: ఉ.6.00-7.00
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** తనఖాలను విడిపించ గలుగుతారు. చాలా సందర్భాలలో మీ అంచనాలు తారుమారు అవుతాయి.

**వృషభం:** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు చేయడం మంచిది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఉపకరిస్తాయి. ధనలాభం.

**సింహం:** మానసిక, శారీరక శ్రమ అధికంగా ఉండటం వలన కొన్ని సందర్భాలలో ఏకాగ్రత లోపిస్తుంది.

**కన్య :** ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్గానికి కావాలని చెరువ అవుతారు.

**తుల :** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. అయితే ఇది తాత్కాలికంగా అయివుంటాయి.

**వృశ్చికం:** ఊహాజనితమైన మాటలతో మిమ్మల్ని నమ్మించడం కష్టతరమని ఇతరులు తెలుసుకోగలుగుతారు.

**ధనుస్సు:** ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. తనఖా వస్తువులను విడిపించుకోగలుగుతారు.

**మకరం:** తోటలు కొనాలనుకునే మీ ఆలోచనలకు రూపం కల్పించడంలో కృతకృత్యులవుతారు.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిచ్చి లాభపడుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వికసిత్ పంచాయత్ లక్ష్యంగా ప్రణాళిక

## ఎంపీ కేశినేని చిన్ని ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం



ఎన్ఐఆర్డిలతో సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండే విధంగా కృషి చేస్తున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హోటల్‌లో ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశకు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్న సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి నాలుగునియోజకవర్గాలకు కలిపి 32 మందికి హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందిస్తామన్నారు పదిహేను రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు. వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్(పేదరికంలేని గ్రామం) గా ఏ విధంగా తీర్చి దిద్దుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ప్రొడక్ట్స్ కి సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థల తో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దీలిప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసనలు





ఆదివారం విజయవాడ ధర్నా చౌక్‌లో అమిత్‌షా రాకకు నిరసనగా వామపక్షాల ధర్నా

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం,సీపీఐ.ఇతర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,కార్మిక సంఘాలు నిరసనలు నిర్వహించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇంచుమించు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిరసనలు జరిగాయి.సామ్రాజ్యవాద అనుకూల,లౌకిక రాజ్యాంగ వ్యతిరేకిగా ఉన్న అమిత్‌షా రాష్ట్రానికి రావడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ఆందోళన కారులు వ్యాఖ్యానించారు. గోబ్యాక్ అమిత్‌షా అని నినాదాలు చేసారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షాగో బ్యాక్ అంటూ వామపక్షాల ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేసారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నందిగామ. జగ్గయ్యపేట, తిరువూరు. ఇబ్రహింపట్టణంలో ధర్నాలు చేసారు. కృష్ణాజిల్లా మచిలీపట్టణం, గన్నవరం, ఉయ్యూరులో వామపక్షాల ధర్నాలు జరిగాయి.శ్రీకాళహస్తిలో ధర్నా వామపక్షాలు ధర్నాల నిర్వహించారు.అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఘనులు కేటాయించి, సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రమంత్రి పర్యటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్‌లో విలీనం చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ,శ్రీకాకుళం,అనకాపల్లి, రాజ మండ్రి, కాకినాడ, గుంటూరు, ఒంగోలుల్లో సీపీఎం, సీపీఐల ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి.

# జీఓ 53ను రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మాదాసి కురువ/మాదారి సామాజికవర్గానికి చెందినవారి విషయంలో కుల ధ్రువీకరణ పత్రాన్ని మండల స్థాయిలో తహసీల్దార్ డిప్యూటీ తహసిల్దార్ ఇచ్చేందుకు వీలుగా 2022 నవంబర్ 2న అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 53ను హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు న్యాయవాదుల సంఘ ప్రతినిధులు ఈ రోజు సంబంధిత సమాచారం వెల్లడించారుజమాదాసి కురువ/మాదారి కురవ సామాజిక వర్గానికి చెందినవారికి రెవెన్యూ సబ్ డివిజనల్ అధికారి/ డిప్యూటీ కలెక్టర్/డిప్యూటీ కమిషనర్ మాత్రమే ధ్రువ పత్రాలు జారీచేయాలని, మండలస్థాయిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా జీఓ 53 ఉందని స్పష్టంచేసింది. ఆ జీఓను రద్దుచేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్. రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. జీ6 53ను సవాలు చేస్తూ మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాలమహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చలువాది రంగయ్య తదితరులు హైకోర్టులో వ్యాజ్యంవేశారు. మాదాసి కురువ/మాదారి కురువ పేర్లనుపోలిన, బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు ఎస్సీ ధ్రువపత్రాలను పొందుతున్నారని, దీంతో అసలైన ఎస్సీలు ఫలాలను కోల్పోతున్నారన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రీమాన్ వాదనలు వినిపించారు. కొన్ని కులాల విషయంలో ఆర్డీవో మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. సుప్రీం తీర్పును హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం జీవో 53 ను రద్దు చేసింది.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకం త్వరితగతిన జరగాలి

## ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తమను ఉద్యోగాల నుంచి తొలగించి రెండో నెల కావస్తోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం మీద, తమ శాఖ ఉన్నతాధికారుల మీద అపారమైన నమ్మకం, విశ్వాసంతో ఇన్ని రోజులూ వేడుకుంటూ వచ్చాం. కోర్టు తీర్పుతో తొలగించిన మమ్మల్ని, మెరిట్ ద్వారా తిరిగి పునర్నిమాయకం చేయాలన్న హైకోర్టు తీర్పును అమలు చేసి న్యాయం చేయాలని ఇప్పటికి కోరుతున్నాం! ఈ విషయంలో ఎవ్వరికీ ఎలాంటి న్యాయం జరగకుండా వైద్య ఆరోగ్య శాఖకే ఆదర్శవంతంగా జరగాలి.. ఇదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్యఆరోగ్యశాఖలో తొలగింపుకు గురైన దాదాపు వెయ్యి మంది ఆరోగ్యసహా యకుల ఆకాంక్ష. ఇదే విషయమై ఆంధ్రప్రదేశ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్ ఆదివారం పత్రికల వారితో మాట్లాడుతూ పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని 920మంది కాంట్రాక్టు ఆరోగ్యసహాయకులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డిసెంబర్ 5న తొలగించిందన్నారు. నియామక విధాన ప్రక్రియలోలోపాలున్నాయని వాటిని సరిచేసి ఆర్డర్ ఆఫ్ మెరిట్‌తో జాబితా తయారు చేసి అర్హులైనా వారందరికీ పునర్నిమాయకం చేయాలని తెలంగాణా ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తరీఉ్ప తక్షణమే అమలు చేయాలని ఆరోగ్యసహాయకులు కోరుతున్నారన్నారు.అత్యవసర సర్వీస్‌ల్లో భాగమైన వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరింత బలోపేతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్యసహాయకుల పునర్నియామక ప్రక్రియ జరగాలని ప్రసాద్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం ఆర్థికశాఖ ఆమోదం పొంది ఇప్పటికీ ట్రజరీ ద్వారా జీతాలు పొందుతూ పనిచేస్తున్న ఆరోగ్య సహాయ కులందరినీ మెరిట్ ప్రతిపాదికన తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యంగా 2006లో సుప్రీంకోర్టు అనుమతితో అప్పటి ప్రభుత్వం మంజూరు చేయించుకునన అదనపు శాంక్షన్డ్ ఆరోగ్య సహాయకుల 1780 పోస్టులుని కూడా ఈ పునర్నియామక ప్రక్రియలో పరిగణలోకి తీసుకుని రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ఆర్డర్ చేసి వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్యసహాయకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. తద్వారా కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నా గ్రామీణ స్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్రంలో చర్యలు తీసుకోవడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమరింత బలోపేతమయ్యే అవకాశం వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండాఏళ్ల తరబడి ఉద్యోగం చేసి, యాభైఏళ్ల పైబడి వయస్సులో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులందరికీ న్యాయబద్ధంగానే పునర్నియామకం పొందే అవకాశం, అది కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన భిక్షగా ఆ ఆరోగ్యసహాయకులందరూ భావిస్తారని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘనేత ప్రసాద్ వివరించారు.



ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్ కృష్ణయ్య

# ఒబిసి డిమాండ్ల సాధనకు 28న సమావేశం

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :** ఒబిసి డిమాండ్ల సాధనకోసం ఈనెల 28న బిసికుల సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఏపి స్టేట్ బిసి కమీషన్ మెంబర్ రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ తెలిపారు. 80పైగా బిసి కుల సంఘాలతో జరిగే ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదివారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కేంద్రప్రభుత్వం ద్వారా ఓబిసిలకు జాతీయస్థాయి న్యాయం సాధించుకుందామని, చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కలి ్పంచాలని, 56శాతంకు బిసిల రిజర్వేషన్లు పెంచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు బిసిలకు అట్రాసిటి యాక్ట్ పెట్టాలని, ప్రవైటు రంగంలో ఉద్యో గాలకు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లుండాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు జరిగే ఈ సమావేశంలో ప్రతి బిసి కుల సంఘం నుండి ప్రతినిధులు పాల్గొనాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సంఘం నేషనల్ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నేషనల్ యూత్‌ప్రెసిడెంట్ భరత్‌కుమార్, సి రాజేందర్, వేముల రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్‌ని కలిసిన ఎపి అమెరికన్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ అమె రికన్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం లో అసోసి యేషన్ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల పవన్ కల్యాణ్ కలిసి అమెరికాలోని పెన్సిల్వేనియా ఓక్స్ ఫిలడెల్ఫియాలో జరిగే ఏపిఏ తొలి జాతీయ కన్వెన్షన్ ఆహ్వానపత్రిక అందజేశారు. మార్చి 28,29 వ తేదీల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.



# అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం

## పదిరోజుల్లో 6.82 లక్షల మందికి పైగా దర్శనం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం అర్ధరాత్రితో మూతబడ్డాయి. పవిత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని ఈనెల 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు ప్రశాంత దర్శనం చేయించారు. 10వతేదీ వైకుంఠఏకాదశి,11నద్వాదశి ఘడియల తో బాటు అదనంగా ఎనిమిదిరోజులు 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులు ఆన్‌లైన్ టిక్కెట్లు, ఆఫ్‌లైన్ టోకెన్లుకలిగి వైకుంఠద్వారంలో శ్రీనివాసుడిని దర్శించుకోవడం సంతోషం చెందారు. పదిరోజుల్లో రోజుకు సరాసరి 65వేలమంది భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు శ్రీవారి దర్శనం తోబాటు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలలో 6,82,478మంది భక్తులు ఆదివారం రాత్రి వరకు మహాలఘులో దర్శనం చేసుకోగలిగారు. హుండీ ఆదాయం 34.75కోట్ల రూపాయలు పైగానే చేకూరింది. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో 4.35లక్షల టోకెన్లు,ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు 1.40లక్షలు, శ్రీవాణి బ్రేక్ 19,500, దాతలు 8వేలవరకు ,ఇకప్రోటోకాల్ ప్రముఖులు ఇలా వరుసగా 65వేలమంది వరకు దర్శనాలు చేసుకోగలుగుతున్నారు. మోక్షమార్గం వైకుంఠ ద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకుని భక్తులు ఆధ్యాత్మిక భావంతో అనుభూతి చెందారు. కాగా గత ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో 6.50లక్షలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## సాధారణ సర్వదర్శనం సమయం విస్తృతంగా ప్రచారం చేయాలి: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆర్ధరాత్రితో ముగియడంతో సోమవారం(నేడు) తెల్లవారు జాము నుండి అనుమతించనున్న సాధారణ సర్వదర్శనం వైకుంఠమ్2 భక్తులకుఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. భక్తులకు దర్శన సమయం, టోకెన్లుటిక్కెట్లు లేకపోవడంతో అనుమతించే విధానం తెలియజే యాలన్నారు. ఆదివారం ఉదయం తిరుపతిలోని విష్ణునివాసంలో ఆయన జెఇఒ వీరబ్రహ్మంతో కలసి తనిఖీ చేశారు. విష్ణునివాసంలో భక్తులు వేచివుండటం, గదులు లేక లోపల లాకర్లు పొందడం, తిరుమలకు వెళ్ళే విధానం భక్తులతో మాట్లాడి తెలిపారు. తిరుమలకు చేరుకునే విధానంపై నిరంతరాయంగా ప్రచారం చేయాలని సూచించారు.

# కొండపై పొగమంచు

## ఆహ్లాద వాతావరణంలో భక్తులు పరవశం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై మారిన వాతావరణం, చిరుజల్లులు కురుస్తుండటంతో ఆదివారం వేకువజామున పూర్తిగా తిరుమల ఆలయం పరిసరాలు పొగమంచుతో కమ్మేసింది. ఆలయం పూర్తిగా పొగమంచులో అద్భుతంగా కనువిందుచేసింది. ఆలయ నాలుగు మాఢవీదులు, జిఎంసి, ఘాట్‌రోడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు కూడా పొంగమంచులో కమ్ముకోవడంతో భక్తులు వైకుంఠంలో విహరించినట్లు అనుభూతి చెందారు. ఆలయం ముందున్న పుష్పాలంకరణఎలతో తమతమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు.

# తిరుమల సమాచారం

# ఫిబ్రవరి 4న 'రథసప్తమి'

## ఏడువాహనాలపై ఊరేగనున్న ఏడుకొండలస్వామి



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభ వాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడం ప్రత్యేకత. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఉదయం 5.30 గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేష వాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

# అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'

## విజయవంతంతో శ్రీవారి సేవలో సినీబృందం



**తిరుమల.జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని సక్రాంతి పండుగకు విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం"చిత్రం విజయవంతమైందని చిత్రనిర్మాత, దర్శకుడు అనిల్‌రావిపూడి, దిల్‌రాజు తెలిపారు. ఈ చిత్రం నిజంగా సంక్రాంతిపండుగరోజు ప్రతి పల్లెల్లో, పట్టణాల్లోని ఇళ్ళలో ప్రజలు జరుపుకునేలా నిర్మితమైందన్నారు. పండుగకు ఒక మంచి చిత్రం తీసుకురావాలనే అభిప్రా యంతో ఈ చిత్రం విడుదల చేయడం, ప్రేక్షకుల నుండి ఆదరణ రావడం సంతోషమన్నారు. ఆదివారం ఉదయం ఈ చిత్రం బృందం మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్, అనిల్‌రావిపూడి, దిల్‌రాజు, బులిరాజురేవంత్, శ్రీనివాసులురెడ్డి, చిత్ర నిర్మాత దానయ్య తదితరులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు.ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన చిత్రబృందాన్ని చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు, భక్తులు ఆసక్తిచూపారు.

# ఊటకాలువపైనే అక్రమ నిర్మాణాలు

## ఆక్రమణలతో నిబంధనలకు విరుద్ధంగా భవనం



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలపై కూడా కొందరు ఏకంగా ఊట కాలువలను ఆక్రమించుకుని భవనాలు నిర్మించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొండపై బహుళ అంతస్థుల నిర్మాణాలు గానీ, కొత్తగా ఎటువంటి కట్టడాలు చేపట్టరాదని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు కాలుష్యనియంత్రణలో భాగంగా కొండపై తవ్వకాలు చేపట్టి కొత్తగా కట్టడాలు నిర్మించరాదని పాలకమండలి కూడా నిర్ణయం. అలాంటిది అందుకు విరుద్ధంగా తిరుమలకొండపై ఓ మఠం ప్రతినిధులు శ్రీవారి ఆలయానికి ఎత్తులో ఐదంతస్థుల భవనం నిర్మాణం చేయడం, దాని పక్కనే ఊటకాలువను ఆక్రమించుకుని కాలువను పూడ్చివేసి రేకులతో షెడ్‌లు వేసుకుని అవసరమైన కార్యక్రమాలు చేసుకొంటున్నారు, ఇదీ టిటిడి నిబంధనలకు, హైకోర్టు ఆదేశాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నా టిటిడి అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ అక్రమ కట్టడాలను, ఊటకాలువ ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివారం సాధుసంఘ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతిస్వామి, తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ డిమాండ్ చేశారు. ప్రతివాదభయంకర మఠం భవనాలను,ఆక్రమణలను ఆదివారం వాళ్ళు పరిశీలించారు. టిటిడి అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే తిరుమలలోని మఠాల నిర్వహణ, భక్తుల దోపిడీపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం, టిటిడి అధికారులు,పాలక మండలి విచారణ చేపట్టడం జరిగింది.

# మొదటిఘాట్‌లో లోయలోపడిన కారు





## ఆర్టీసిబస్సుకు ప్రమాదం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమైన కడప జిల్లా భక్తులు తిరుపతికి మొదటిఘాట్‌లో దిగుతుండగా 7వమైలు వద్ద ప్రమాదవశాత్తు ఇంజన్ ఆయిల్‌కారణంగా అదుపుతప్పి చిన్నపాటి లోయలో పడింది. కారు బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు స్వల్పగాయాలకు గురయ్యారు. వెంటనే వెనుకనే వచ్చిన ఆర్టీసి బస్సు కూడా డీజిల్‌కారణంగా బ్రేక్‌లు పడక డివైడర్‌ను ఢీకొని పక్కకు వరిగింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న క్షతగాత్రు లను టిటిడి విజిలెన్స్ సిబ్బంది తిరుమల అశ్వనీకి తరలించారు. కాగా ఘాట్‌రోడ్లపై తరచూ వాహనాల ఇంజిన్ ఆయిల్ కారి ఈ ప్రమాదాలు జరు గుతున్నాయి. తరచూ ద్విచక్ర వాహనదారులు మొదటిఘాట్‌లో ప్రమాదాల బారిన పడతున్నారు.

# టిటిడి ట్రస్ట్‌లకు దాత భారీ విరాళం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత భారీమొత్తంలో విరాళాలను అందించాడు. తమిళనాడు చెన్నైకి చెందిన వర్ధమాన్‌జైన్ ఆదివారం ఉదయం 6కోట్ల రూపాయలు డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఇందులో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 5కోట్లు రూపాయలు, ఎస్వీ గోసంరక్షణ పథకానికి కోటిరూపాయలు వినియోగించాలని దాత కోరారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులకు శ్రీవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. గతంలోనూ పలుమార్లు పెద్దమొత్తంలో పలు పథకాలకు దాత విరాళాలందించారు.

pnb Housing Finance Limited నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం : ప్లాట్ నం.39-3, 2వ అంతస్తు, ఎం.జి. రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010.
తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును ప్లాట్ నం.39-3, 2వ అంతస్తు, ఎం.జి. రోడ్, కళాంజలి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010 వద్ద ఉన్న మా విజయవాడ కార్యాలయంచే జారీ చేయబడింది. ("చట్టం"గా ఇటుపై రిఫర్ చేయబడును) ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో అటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| రుణ అకౌంట్ నంబరు(లు) | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేదీ నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/ VJWD/ 0324/ 1239106 B.O.: విజయవాడ | శ్రీ సీరా విజయ్ భాస్కర్ S/o జీవరత్నం సీరా, ఇ.నం.49 4 12 2, ఫ్లాట్ నం. Se 2, ఆదిత్య కర్నేల్ నగర్, గుణదల, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520004, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.20 105a, శాంతినగర్, నాదిని తిరువూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521235, శ్రీమతి సీరా నీలిమ W/o సీరా విజయ్ భాస్కర్, ఇ.నం.49 4 12 2, ఫ్లాట్ నం.Se 2, ఆదిత్య కర్నేల్ నగర్, గుణదల, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520004, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.20 105a, శాంతినగర్, నాదిని తిరువూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521235, M/s. న్యూ 7 ఫ్యామిలీ రెస్టారెంట్, సీరా విజయ భాస్కర్‌చే మేనేజ్ చేయబడే యాజమాన్య సంస్థ, ఇ.నం. 20 105a, శాంతినగర్, నాదిని తిరువూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521235, వద్ద కూడా అందుబాటులో: ఫ్లాట్ నం. జెబి-5, 1వ అంతస్తు, జయత్రి బ్లాక్, శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్, ఇ.నం. 8 200, చిన్న అవుటపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521101. | లభ్యం కాలేదు | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ తూర్పు, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క పరిధిలో గన్నవరం మండలం, గ్రామం మరియు గ్రామ పంచాయతీ చిన్న అవుటపల్లిలో ఉన్న ఆర్.ఎస్. నం.151/2 కలిగిన నివాస స్థలం యొక్క 5012.35 చ.గజాలు లేదా 4190.976 చ.మీటర్లు మొత్తంలో, 40.134 చ.మీటర్లకు సమానమైన 48.0 చ.గజాల యొక్క విస్తీర్ణం యొక్క అనిర్దేశిత జాయింట్ హక్కు మరియు అవిభాజ్యం. సరిహద్దులు: తూర్పు: మద్దినేని వెంకయ్యకు చెందిన ఆస్తి, దక్షిణం: డా॥ లంకా వెంకటేశ్వరరావుకు చెందిన ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్, ఉత్తరం: మద్దినేని వెంకయ్యకు చెందిన ఆస్తి, షెడ్యూల్-బి (ఫ్లాట్ వివరాలు) జెబి-5 నం. కలిగి ఉన్న ఫ్లాట్, శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లోని జైత్రి బ్లాక్, మొదటి అంతస్తులోనిది. మరియు ఒక ప్లింత్ ఏరియా యొక్క 1650 చ.అడుగులు, కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియా మరియు విద్యుత్ ఫిట్టింగ్స్ సర్వీస్ కనెక్షన్, సెక్యూరిటీ డిపాజిట్, మెట్ల వరుస యొక్క కామన్ హక్కులు, లిఫ్ట్, వాటర్ మరియు సానిటరీ వగైరాలు అన్నీ కలుపుకొని, సహ యజమానులతో మరియు ఈజ్‌మెంట్ యొక్క అన్ని హక్కులతో మరియు 'ఏ' షెడ్యూల్‌తో నిర్మించబడిన దాని అనుబంధ ఫిక్చర్‌లు, తూర్పు: బహిరంగం, దక్షిణం: బహిరంగం, సౌత్ వెస్ట్: కామన్ కారిడార్, ఉత్తరం: బహిరంగం. | 06-జనవరి-2025 | రూ.37,43,644.04/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల నలభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు మరియు నాలుగు పైసలు మాత్రమే) 07-01-2025 నాటికి |

ప్రదేశం : విజయవాడ, తేది: 18.01.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

వార్త

ఆకలి రుచి ఎరుగనట్లే మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.

న-ఆస్కార్‌వైల్డ్

# మారణకాండకు ముగింపు

మరుభూమిగా మారుతున్న దేశానికి ఊరట లభించింది. ఏడాది కాలంగా జరుగుతున్న మారణకాండకు తెరపడింది. ఎట్టకేలకు కాల్పుల విరమణకు ముందుకురావడం, ఆపై ఇరుదేశాల్లోని జైళ్లలో ఉన్న ఖైదీలను విడుదల చేసుకోవడం అన్నరెండే రెండు అంశాలపై ఈకాల్పుల విరమణ ఒప్పందం ముగిసింది. ఒక చిన్న గల్ఫ్‌దేశం ఖతార్ ఇందుకు నెరపిన మధ్యవర్తిత్వం మంచిఫలితాలే ఇచ్చిందని చెప్పాలి. సుమారు 40వేలమందికిపైగా మరణించడం లక్షలాదిమంది నిరాశ్రయులు కావడం లేదా ఇతరదేశాలకు శరణార్థులుగా వెళ్లిపోవడం వంటి సంఘటనలతో పాలస్తీనా దేశంమొత్తం ప్రపంచ చిత్రపటంలో కనుమరుగయ్యే ప్రమాదం నెలకొంది. ఈతరుణంలో కాల్పుల విరమణ ఒప్పందం తెరపైకి రావడం పాలస్తీనా ప్రజలకు కొండంత ఊపిరిపోసినట్లయిందని చెప్పాలి. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రెయిన్‌పై యుద్ధం, పాలస్తీనాపై దాడులు వంటివి నిలిపివేస్తానని ఒక్కరోజు ఆలస్యం జరిగినా ఉపేక్షించనని ప్రకటించిన ట్రంప్ అనుకున్నట్లుగానే ఈ విరమణ ఒప్పందానికి మిత్రదేశం ఇజ్రాయెల్ ముందుకు వచ్చింది. ఆ దేశ కేబినెట్ కూడా ఇందుకు ఆమోదం తెలపడమేకాదు వెనువెంటనే అమలుకు తెచ్చింది. ఈజిప్టు, అమెరికా, ఖతార్‌దేశాల మధ్యవర్తిత్వంతో ఎట్టకేలకు పాలస్తీనాలో మారణహోమం ముగిసిందనే విశ్వసించాలి. ప్రపంచ దేశాలు ఎంత అరిచి గీ పెట్టినా పట్టించుకోని ఇజ్రాయెల్ హఠాత్తుగా కాల్పుల విరమణ ఒప్పందానికి దిగివచ్చిందంటే అగ్రరాజ్యం వత్తిళ్లేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. మూడు దశల ఒప్పందంలో కాల్పుల విరమణతోపాటు బందీల విడుదల కూడా జరగాలి. కాల్పుల విరమణ ఒప్పందం జరిగినది తెలియడంతోనే దేశంలో తలదాచుకుంటున్న పాలస్తీనా వాసులు తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నారు. ఇజ్రాయెల్‌పై దాడికిని గత ఏడాది అక్టోబరు నెలలో హమాస్ వందలాది మందిని చంపి వేయడంతోపాటు కొన్ని వందల మందిని కిడ్నాప్ చేసి తమవెంట పోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ప్రారంభమైన ఈ మారణహోమం చివరకు హమాస్ అగ్రనేతల అంతం కూడావివిమనుంది. మొత్తం హమాస్ ను తుడిచిపెట్టే లక్ష్యంతో పనిచేసిన ఇజ్రాయెల్ గాజా నగరంలో రక్తపుటేరులు పారించింది. ఒప్పంపు కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వస్తున్నదని చెబుతున్నా మరోవైపు గాజాలో 50కిపైగా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఏడాది కాలంగా ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య జరిగిన యుద్ధంలో ఎక్కువ నష్టపోయింది కూడా పాలస్తీనాయే. నగరాలకు నగరాలే ధ్వంసం అయ్యాయి. ఇజ్రాయెల్ ప్రయోగించిన క్షిపణుల తీవ్రతకు బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టం అయ్యాయి. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 46 వేలమందికిపైగా చనిపోయారని చెబుతున్నా లెక్కకు రాని మరణాలు ఎన్నెన్నో ఉన్నాయి. ఒ ఒప్పు డీల్ కుదిరినట్లు ప్రకటించినా కూడా ఇజ్రాయెల్ తన దాడుల పరంపరను కొనసాగించింది. స్పష్టమైన లక్ష్యాలపై జరిపిన దాడుల వల్ల సుమారు 100మందికిపైగా చనిపోగా కొన్ని వందల మంది తీవ్రగాయాలపాలయ్యారు. అటు ఐక్యరాజ్యసమితి చెప్పినా, ఇటు అంతర్జాతీయ నేర న్యాయస్థానం అరెస్టు వారంట్లు జారీచేసినా కూడా ఇజ్రాయెల్ వెనక్కి తగ్గలేదు. హమాస్ అంతమే లక్ష్యంగా ముందుకు సాగింది. కానీ ఈలోపు అమెరికాలో అధికార మార్పిడి జరుగుతుండటం, రిపబ్లికన్లు మళ్లీ అధికారంలోకి వస్తుండటంతో పరిణామాలు కూడా శరవేగంగా మారిపోయాయి. కాల్పులవిరమణ విజయం తమదంటే తమదని అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు ఎవరికివారు చెప్పుకుంటున్నా బాధిత దేశంలో మాత్రం ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. మరుభూమిగా మారిన దేశంలో ఇక నుంచి అయినా ప్రశాంత జీవనం సాగించేందుకు వీలుకల్పించిన మధ్యవర్తులను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులే అప్పట్లో అలా అలుముకున్నాయి. తొలిదశలో 42 రోజులపాటు కాల్పుల విరమణ అమలుకు వస్తుంది. 33మంది బందీలను కూడా విడుదలచేయాలన్న షరతులున్నాయి. మొదటిదశ అమలు బాధ్యత మాత్రం ఉండని మధ్యవర్తిత్వం వహించిన ఖతార్ కూడా ప్రకటించింది. జనసాంద్రత ఎక్కువవున్న ప్రాంతాల నుంచి ముందు ఇజ్రాయెల్ తన బలగాలను ఉపసంహరించుకోవాలి. అంతేకాకుండా నిరాశ్రయులైన పాలస్తీనియన్లను వారివారి నివాసాలకు వెళ్లేందుకు స్వేచ్ఛనివ్వాలని ఖతార్ ఈ ఒప్పందం మౌలిక సూత్రాలను వివరించింది. మూడు దశల ఒప్పందం అమలైతే గాజాలో యుద్ధకాండ శాశ్వతంగా ముగిసినట్లవుతుందని ఐరాస కూడా ప్రకటించింది. గాజా అధికారుల లెక్కల ప్రకారం చూస్తుంటే సుమారు 24లక్షలమంది నిరాశ్రయులయ్యారు. యుద్ధ తంత్రంలోభాగంగా వారికి ఆహారం మంచినీరు, విద్యుత్ వంటి సరఫరాలను కూడా ఇజ్రాయెల్ కట్టడి చేయడంతో ఆకలి దప్పులతో గాజావాసులు అలమటించిపోయారు. ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి వంటివి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసినప్పటికీ ఇజ్రాయెల్ శాశ్వత శత్రుత్వం కొని తెచ్చుకోవడం కొన్ని సడలింపులు ఇచ్చింది. ఉక్రెయిన్ పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలు కాకుండా ఏడాది కాలంలోనే పాలస్తీనా ఇజ్రాయెల్ సమస్యను కొలిక్కితీసుకురావడం మంచిపరిణామం. యుద్ధాల శకం ముగిసిందని, చర్చలు సంప్రదింపులతోనే శాంతియుత పరిష్కారాలు అనివార్యమన్నది రుజువైంది.

# మానవ అక్రమ రవాణా దోపిడీకి పరాకాష్ట

**మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేక మార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కను గొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి.**

డాక్టర్. పిఎస్. చారి

మానవ అక్రమ రవాణా అనేది దోపిడీ ప్రయోజనం కోసం బలవంతం, మోసం ద్వారా వ్యక్తులను ఎంపిక చేయడం, రవాణా చేయడం, బదిలీచేయడం, ఆశ్రయం కల్పించడం లేదా స్వీకరించడం. ఈదోపిడీలో బలవంతపు శ్రమ, లైంగిక బానిసత్వం లేదా ఇతర రకాల వాణిజ్య లైంగిక దోపిడీలు ఉండవచ్చు. ఇది తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన ఆధునిక బానిసత్వ రూపం. ప్రతి సంవత్సరం, యునైటెడ్‌నేషన్స్‌తో సహా మిలియన్ల కొద్దీ పురుషులు, మహిళలు, పిల్లలు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా చేయబడుతున్నారు. ఇది ఏ సంఘంలోనైనా జరగవచ్చు. బాధితులు ఏ వయస్సు, జాతి, లింగం లేదా జాతీయత అయినా కావచ్చు. హింస, తారుమారు చేయడం, మంచి జీతంతో కూడిన ఉద్యోగాల గురించి తప్పుడు వాగ్దానాలు, శృంగార సంబంధాలు మొదలైన వాటికి బాధితులను ఆకర్షించడానికి అక్రమ రవాణాదారులు (ట్రాఫికర్లు) ఈ వివిధ పద్ధతులను ఉపయోగించవచ్చు. మానసిక లేదా భావోద్వేగ దుర్బలత్వం, పేదరికం, నిరుద్యోగం, జ్ఞానంలేకపోవడం, విచ్ఛిన్నమైన కుటుంబాలు, సాంస్కృతికపద్ధతులు, సామాజిక భద్రతావలయం లేకపోవడం, సహజ విపత్తులు, రాజకీయ అస్థిరతతోపాటు వివిధకారణాల వల్ల సులభంగా లక్ష్యంగా చేసుకునే వ్యక్తుల కోసం ట్రాఫికర్లు వెతుకుతారు. భాషాపరమైన అడ్డంకులు, వారిజాత్యతీకృత భయం, చట్టాన్ని అమలు చేసేవారి భయం తరచుగా బాధితులను సహాయం కోరకుండా చేస్తుంది. దీనితో మానవ అక్రమరవాణా బాధితులు వారి అక్రమ రవాణా అనుభవ సమయంలో, తర్వాత వినాశకరమైన మానసిక ప్రభావాలను అనుభవించవచ్చు. చాలామంది ప్రాణాలతో బయటపడిన వారు నిరాశ, జ్ఞాపకశక్తి కోల్పోవడం, సంబంధాలలో ఇబ్బందులు, ఆందోళన, భయం, అపరాధం, అవమానం, ఇతర తీవ్రమైన మానసిక గాయాలను అనుభవించవచ్చు. మానవ అక్రమరవాణా తరచుగా 'ఆధునిక బానిసత్వం'తో పోల్చబడిన మానవ హక్కుల నేరం ఏసమయంలోనైనా ప్రపంచవ్యాప్తంగా 27 మిలియన్ల మంది బాధితులను ప్రభావితం చేస్తుందని అంచనా వేయబడింది. ఒక నివేదిక ప్రకారం, మానవ అక్రమరవాణాలో (79శాతం) లైంగికదోపిడీ. లైంగికదోపిడీకి గురవుతున్న వారిలో ప్రధానంగా మహిళలు, బాలికలు ఉన్నారు. ఆశ్చర్యకరంగా 30శాతం దేశాల్లో అక్రమ రవాణా దారులలో మహిళలే అత్యధికంగా ఉన్నారు. లైంగిక దోపిడీకి సంబంధించిన అక్రమ రవాణాకంటే బలవంతపు శ్రమకొక్క వ తరచుగా కనుగొనబడింది. ప్రపంచవ్యాప్తంగా, అక్రమ రవాణా బాధితుల్లో దాదాపు 20శాతంమంది పిల్లలున్నారు. ఒక నివేదిక ప్రకారం, గుర్తించబడిన ఆఫ్రికన్ బాధితులు అత్యధిక సంఖ్యలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. మొత్తంగా, 2022లో కనీసం 162 వేర్వేరు జాతీయులు 128 వేర్వేరు దేశాలకు రవాణా చేయబడ్డారు. డ్రగ్స్ అండ్క్రైమ్‌పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ప్రచురించిన వ్యక్తుల అక్రమ రవాణాపై నివేదిక 2024 గ్లోబల్ రిపోర్ట్ 156 దేశాలను కవర్‌చేస్తుంది. 2019,2023 మధ్య కనుగొనబడిన ట్రాఫికింగ్ కేసులను విశ్లేషించడం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు ప్రతిస్పందన అందిస్తుంది. 2019తో పోలిస్తే 2022లోప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన ట్రాఫికింగ్ బాధితుల సంఖ్యలో 25 శాతం పెరుగుదలను నివేదిక నమోదు చేసింది. 2019, 2022 మధ్య, బలవంతపు కార్మికుల కోసం అక్రమ రవాణాకోసం గుర్తించబడిన ప్రపంచవ్యాప్తంగా బాధితుల సంఖ్య 47 శాతంపెరిగింది. 2024 ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ (టిఐపి) నివేదిక బాధితుల గుర్తింపు, నేర ఆరోపణలు మార్పులలో ప్రాంతీయ వ్యత్యాసాలను హైలైట్ చేస్తూ వ్యక్తుల అక్రమరవాణాపై వివరణాత్మక గణాంకాలను అందిస్తుంది. ప్రపంచస్థాయిలో 133,943 మంది బాధితు



లను గుర్తించారు. 7,115 మంది దోషులుగా నిర్ధారించబడ్డారు. ఆఫ్రికాలో 21,877 మంది బాధితులను గుర్తించారు. 758 దోషులు తూర్పుఆసియా, పసిఫిక్‌లో 6,543 మంది బాధితులను గుర్తించబడ్డారు. 1,802మంది దోషులు, ఐరోపాలో 32,996 మంది బాధితులు గుర్తించబడ్డారు. 1,667 దోషులు, దక్షిణమధ్య ఆసియాలో 50,815 మంది బాధితులు, 1,245మందిదోషులు,పశ్చిమ అర్ధగోళంలో18,292 మంది బాధితులు గుర్తించారు. 873 మందిదోషులుగా గుర్తించబడ్డారు. 2024 శ్రేణి ర్యాంకింగ్‌లు ట్రాఫికింగ్ బాధితుల రక్షణపట్ల కనీస ప్రమాణాలకు అనుగుణంగా దేశాలు చేసే ప్రయత్నాల ఆధారంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్‌స్టేట్ దేశాలను నాలుగు అంచెలుగా వర్గీకరిస్తుంది. ఒకటవ అంచెలో దేశాలు పూర్తిగాచట్టం ప్రమాణాలకు అనుగుణంగాఉన్నాయి. ఉదా. అర్జెంటీనా,ఆస్ట్రేలియా, ఫ్రాన్స్,గ్రీక్,స్పెయిన్. రెండవ అంచెలో దేశాలు పూర్తిగా చట్టం ప్రమాణాలకు అనుగుణంగా లేవు. కానీ గణనీయమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉదా.భారతదేశం, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా. మూడవ అంచెలో చట్టం ప్రమాణాలను అందుకోని దేశాలు. ఉదా. ఆఫ్ఘనిస్తాన్, చైనా, రష్యా. నాల్గవ అంచెలో చట్టం ప్రమాణాలకు ప్రయత్నాలు చేయనివి. భారతదేశంలో మానవ అక్రమరవాణా, భారతచట్టం ప్రకారం చట్టవిరుద్ధమైనప్పటికీ, ఒక ముఖ్యమైన సమస్యగా మిగిలిపోయింది.

వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బలవంతపు, బంధిత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రజలుతరచుగా భారతదేశం ద్వారా అక్రమంగా రవాణా చేయబడుతున్నారు. బలవంతపు, బంధిత కార్మికులపై విశ్వసనీయమైన అధ్యయనం పూర్తికానప్పటికీ, ప్రభుత్వేతర సంస్థలు20 నుండి 65 మిలియన్ల మంది భారతీయులను ఈసమస్య ప్రభావితం చేసినట్లు అంచనావేసింది. భారతదేశంలో వివిధకారణాల వల్ల పురుషులు, మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యారు. వాణిజ్యపరమైన లైంగికదోపిడీ బలవంతపు వివాహాల ప్రయోజనాల కోసం దేశంలో మహిళలు బాలికలు అక్రమ రవాణా చేయబడుతున్నారు. ముఖ్యంగా పురుషులకు అనుకూలంగా లింగనిష్పత్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పిల్లలలో గణనీయమైన భాగం ఫ్యాక్టరీ కార్మికులుగా, గృహ సేవకులుగా, యాచకులుగా, వ్యవసాయ కార్మికులుగా బలవంతపు పనికిలోనవుతున్నారు. కొన్ని తీవ్రవాద తిరుగుబాటు గ్రూపులచే సాయుధ పోరాటయోధులుగా ఉపయోగించబడ్డారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం నేపాల్ బంగ్లాదేశ్ నుండి అక్రమరవాణా చేయబడిన మహిళలు బాలికలకు భారతదేశం కూడాగమ్యస్థానంగా ఉంది. సర్కస్‌లలో బలవంతపుపనికోసం నేపాలీపిల్లలను కూడా భారతదేశానికి రవాణా చేశారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం భారతీయమహిళలను మధ్యప్రాచ్య దేశాలకు రవాణా చేశారు. భారతదేశం 2011లో 2000 యునైటెడ్ నేషన్ ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ ప్రోటోకాల్‌ను ఆమోదించింది. భారత ప్రభుత్వం ఫిబ్రవరి2014లో మానవ అక్రమరవాణాకు వ్యతిరేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం వాణిజ్యపరమైన లైంగికదోపిడీకి అక్రమ రవాణాకు జరిమానా విధించింది. అనైతికట్రాఫికింగ్ నిరోధక చట్టంద్వారా ఏడేళ్ల నుంచి యావజ్జీవకారాగార శిక్ష విధించబడుతుంది. భారత ప్రభుత్వం ట్రాఫికింగ్ నిర్మూలనకు కనీసప్రమాణాలను పూర్తిగాఅందుకోలేదు కానీ అలాచేయడానికి గణనీయమైన ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశంలోని రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలు అక్రమరవాణా నిరోధక ప్రయత్నాలకు ప్రాథమిక బాధ్యతను కలిగిఉంటాయి. కేంద్రప్రభుత్వం నుండి విధాన పర్యవేక్షణ ఉంటుంది. అన్నిరకాల అక్రమ రవాణాను నేరంగా పరిగణించేందుకు ప్రభుత్వం శిక్షాస్మృతిని సవరించలేదు. మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేకమార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కనుగొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి. ●

> సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

> అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.




శ్రీ రమణ మహర్షి

# ఆర్థిక వ్యవస్థలో మందగమనాన్ని అధిగమించలేమా?

శ్రీనివాస్ గౌడ్ ముద్దం

భారత ఆర్థిక వ్యవస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో 6.4శాతం వృద్ధి రేటును సాధించనుందని అంచనాగా ఉన్నట్టు ఇటీవల కేంద్ర సంస్థలు వెల్లడించాయి. అయితే ఇది గత నాలుగేళ్ల కనిష్ట స్థాయి కావడం ఆర్థిక విధాన నిర్వాహకుల, పెట్టుబడిదారుల మధ్య ఆందోళన రేకెత్తిస్తోంది. ఏదేమైనా ఈ మందగమనం కారణాలు, దుష్ప్రభావాలు, అలాగే దీన్ని అధిగమించేందుకు అవసరమైన అవకాశాలను పరిశీలించడం అత్యంత కీలకం. ప్రైవేటు రంగ పెట్టుబడులు ఆర్థికవృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తాయి. కానీ అనేక రంగాల్లో పెట్టుబడులు మందగించడం, పన్ను విధానాల్లో స్పష్టత లోపం, వడ్డీ రేట్లపెంపు వంటి అంశాలు ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం చూపించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం, వాణిజ్య యుద్ధాలు, రష్యా ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంశాలు భారత ఎగుమతులను ప్రభావితం చేశాయి. ముఖ్యంగా చైనావంటి ప్రధాన మార్కెట్లలో వృద్ధి మందగమనం మన దేశ ఎగుమతులపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గ్రామీణ వినియోగం కొంత మెరుగుపడినా, పట్టణ వినియోగం, సాధారణవినియోగంలో ఆశించిన స్థాయివృద్ధి కనిపించడం లేదు. దీన్ని ద్రవ్యోల్బ ఉపాధి లోపం వంటి అంశాలు మరింతకుంచింపాయి. ప్రభుత్వ వ్యయం 4.1శాతం పెరగడం పాజిటివ్ అనిపించినప్పటికీ, ఇది అంచనాలకు తక్కువ. మౌలిక వసతుల ప్రాజెక్టుల మీద మరింత వ్యయం అవసరమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వృద్ధి మందగమనం ఉద్యోగ కల్పనను నెమ్మదింప జేస్తుంది. ముఖ్యంగా నిర్మాణ,పరిశ్రమల రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశంఉంది. ఆర్బీఐ వృద్ధి అంచనాలను 7.2శాతం నుండి 6.6శాతానికి తగ్గించడం ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను తెరమీదకు తెచ్చింది. వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణ నియంత్రణమధ్య సరైన సమతుల్యత అవసరం. ఆరోగ్యకరమైన ఖరీఫ్, రబీ పంటలతో గ్రామీణ ఆదాయం మెరుగుపడే అవకాశం ఉంది. ఇది వినియోగాన్ని పెంచడంలో సహాయపడగలదు. దీనికోసం వ్యవసాయ రంగానికి మరింత సబ్సిడీలు, పంటల సరసమైన ధరలు అందించడం అవసరం. సేవల ఎగుమతులు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. ఐటీ, టెలికాం, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో నిరంతరం బలపడే అవకాశాలు ఉన్నాయి. టెక్నాలజీ పై మరిన్ని పెట్టుబడులు పెడితే ఫలితాలు ఉంటాయి. మౌలిక సదుపాయాలు, రవాణా, నిర్మాణరంగాలకు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే స్టార్టప్‌హబ్‌గా ఎదుగుతోంది. యువతకి ఉపాధి కల్పించడంలో ఇది కీలకం. అలాగే పన్నురాయితీలు వాణిజ్య పెట్టుబడులకు ప్రోత్సాహం అం దించాలి. ప్రైవేటు పెట్టుబడులను పెంచాలి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ వాతావరణం కల్పించాలి. మౌలిక వసతుల నిర్మాణం చేపట్టాలి. రోడ్లు, రైళ్లు,నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టు లను వేగవంతం చేయడం ద్వారా ఆదాయంసృష్టించవచ్చు. ఉద్యోగ కల్పన కూడా ముఖ్యమైనది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేదిశగా పరిశ్రమల ఏర్పాటుకుప్రోత్సాహం అందించాలి. ఇకపోతే భారత ఆర్థికవ్యవస్థ 6.4 శాతంవృద్ధి రేటుతో ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో నిలుస్తున్నా, ఈవృద్ధి స్థిరంగా ఉండేందుకు ప్రైవేటు పెట్టుబడులను పెంచడం,వినియోగాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ రంగంలో మరింత బలమైన మద్దతు కల్పించడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని సాధించవచ్చు. ●

# ప్రజావాక్కు



## కేసుల పురోగతి ఎక్కడ?

**తిరుమల** స్వామి వారి దర్శనంటికెట్లలో పలు అక్రమాలపై నిత్యం పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినా తదుపరి చర్యలు శూన్యం! అలాగే పింక్ డైమండ్ అదృశ్యం కేసు నుంచి కల్తీ నెయ్యి దర్యాప్తు వరకు ఎటువంటి పురోగతి కానరావడం లేదు. ఇందుకుబాధ్యులు ఎవరు? స్వామివారి దర్శనానికి ప్రక్కరాష్ట్రాల నుంచి వచ్చిన వారు రాజకీయ విమర్శలు చేస్తున్నా పట్టించుకోరు. ఇంకా దర్యాప్తులు, కేసులు నమోదులు ఎవరిని మభ్యపెట్టడానికి? దేవస్థానం పాలకమండలి, అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి!పదవులుఅలంకారప్రాయానికి, శాలువాలుకట్టడానికికాదు. ప్రతి ఒక్కరిలో జవాబుదారీ తనం ఉండాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఆరోగ్య కార్డులను విడుదల చేయాలి

గత కొన్నేళ్లుగా సీనియర్‌సిటిజన్లు తమన్యాయమైన కోర్కెలు తీర్చమని ప్రధానమంత్రి గారికి ఎన్ని విన్నపాలు చేసినా ఇవేమీ ఆయన చెవికెక్కకపోవడంతో సామాన్య జీవి తాలు అనేక ఆర్థికసమస్యలతో సతమతమవుతున్న వారు పండుగలు, పబ్బాలు కుటుంబ సభ్యులతో సంతోషాలు, ఆనందాలతో గడపలేకపోతున్నారు. వీరికి కావలసిన ముఖ్యమైన కోర్కెలు ఏమంటే రైళ్లలో రాయితీలు, ఎంప్లాయిస్ పెన్షను స్కీము 1995 వారి పెన్షన్లు, వెయ్యి రూపాయల నుండి రూ.9000 రేపు సమర్పించబోయే వార్షిక బడ్జెట్లో పెంచడం, ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఆరోగ్య కార్డులను విడుదల చేయడం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## కల్లోల పరిస్థితి

**ప్రపంచంలో** కల్లోల పరిస్థితిని ఎదుర్కొంటుంది. అది వాతావరణ మార్పులపరంగా కావొచ్చు. వరదలాగా ప్రవహించే సాంకేతిక ప్రవాహం వల్ల కావొచ్చు. అయితే ఈ పరిస్థితిలో మనిషికి కావాల్సింది ఉపాధి మాత్రమే అయితే గ్రామ స్వరాజ్యాన్ని రూపకల్పన చేయడంలో ఉపాధి హామీ పని మరింత విస్తారం అయింది. దానిని ఇంకా పూర్తిస్థాయిలో పండ్ల పెంపకానికి, కూరగాయల సాగుకు, నీటి నిల్వకు మరింత ఎక్కువ స్థాయి ప్రాధాన్యత ఇవ్వాలి ఉపాధి హామీ మరింత విస్తరించాలి.

- భారత అవినాష్, జనగామ

## తీరని అన్యాయం

**ధాన్యం** సేకరణలో రైతుకు తరతరాలుగా తీరని అన్యాయం జరుగుతోంది. రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కల్లాల్లో ధాన్యం పెట్టుకొని విక్రయించడానికి ఎదురుచూస్తున్న రైతు బలహీనతను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వ పరంగా చర్యలు బలహీనంగా వున్నాయని రైతాంగం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మన వ్యవస్థలో దళారులవలన ధాన్యం రైతులకుదక్కాల్సినసొమ్ములో నేరుగా30దక్కకుండా పోతోంది. మిల్లర్లు-దళారుల దోపిడీని నిలువరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత వుంది. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంలో 90 శాతానికి పైగా రైతుల పేరిట దళారులే సేకరించారని మీడియా వార్తలు తెలియజేస్తున్నాయి. ఇప్పటివరకు తాము సేకరించామని చెబుతున్న ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు రూ.5,397 కోట్లు చెల్లించినట్టుగా తెలుస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సమాచార కమిషనర్లను నియమించాలి

**సమాచార** హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలుతీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమీషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో వుండటం వల్ల ప్రజలకు కాలవసిన సమాచారం సకాలంలో రాకపోవడంవల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేకప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి వుంచారు. అధికారులకు అవగాహన లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## పెన్షన్ చెల్లింపు చేయాలి


ఏపి సచివాలయంలో సిబ్బందిలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. గతంలో పెన్షన్ చెల్లింపుల్లో ఉన్న సహాయం లేదు. అయినా పింఛను అతివేగంగా ఇవ్వాలని, నిబంధనలతో పనిభారం సహజంగా పెరుగుతుంది. కొన్నిచోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జాబ్‌కార్డు ఇవ్వడం సరైనదే దానితోపాటు వాస్తవ పనిభారం, సిబ్బంది సంఖ్య ప్రాతిపదికన ఇస్తేప్రజలకు, సిబ్బందికి టార్గెట్ టైంలో అన్ని విధులు చక్కగా నిర్వహించగలరు.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

# విద్యాసంస్థల్లో ఎన్నికలు ఒక చారిత్రక అవసరం

నాదెండ్ల శ్రీనివాస్

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని జనవరి12న సిఎం రేవంత్ రెడ్డి ఓ సభలో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని, విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరంగా రాణించిన వారుంటే ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా నమ్మిన సిద్ధాంతంకోసం దశాబ్దాల పాటు జీవితాలను త్యాగం చేస్తారని, ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, దాని ద్వారానే ఆయా సమస్యలు, పరిష్కారమవుతాయంటూ మాట్లాడారు. ఇదొక ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే ఇవి కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మనం ఆశిద్దాం. సుప్రీంకోర్టు 2005 డిసెంబర్ 2న ఇచ్చిన ఆదేశాల ప్రకారం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కేంద్ర మాజీ ముఖ్య ఎన్నికల అధికారి జేఎం లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో, విద్యార్థుల యూనియన్ ఎలక్షన్లను సమీక్షి ంచి తగిన సూచనలు చేయాలని కమిటీని నియమించింది. కమిటీ 2006 మే 26న రిపోర్ట్ ను సమర్పించింది. అదే ఏడాది సెప్టెంబర్ 22నసుప్రీంకోర్టు కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూని వర్సిటీలకు, కాలేజీలకు సూచించింది. విద్యార్థి ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిటీ చాలా సూచనలు చేసింది. విద్యాసంవత్సరం మొదలైన 6నుంచి 8వారాల మధ్యలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ఈ ప్రక్రియ మొత్తం 10రోజుల వ్యవధి మించకుండా పూర్తిచేయాలి. దేశంలో ఉన్న యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడానికి శాంతి, స్వేచ్ఛాయుతమైన వాతావరణం ఏర్పాటు చేయాలి. పరిస్థితులు ప్రతికూలంగా ఉంటే ఆయా వర్సిటీల్లో నామినేషన్ పద్ధతిలో విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఐదు సంవత్సరాల తర్వాత నామినేషన్ పద్ధతి నుంచి నిర్మాణాత్మకమైన ఎన్నికల విధానానికి రావాలి. అంటే పార్లమెంటరీ తరహాలో పరోక్షంగా లేదా అధ్యక్ష తరహాలో ప్రత్యక్షంగా లేదా రెండు కలిపిన ఎన్నికల విధానం అనుసరించాలి. విద్యార్థి సంఘాల్లో ప్రతినిధులుగా రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే ఉండాలి. విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండాపని చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2006లో జేఎంలింగ్డో కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఐదేండ్లు నామినేషన్ పద్ధతిలో విద్యార్థి నాయకులను ఎన్నుకుని, ఆ తర్వాత విద్యార్థి యూనియన్ ఎలక్షన్స్ నిర్వ హించాలి. కానీ కోర్టు ఆదేశించి 17ఏండ్లు గడచినా మన తెలంగాణతో సహాచాలా రాష్ట్రాల్లో అది ఆచరణలోకి రాలేదు. కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రాష్ట్రస్థాయిలో కేరళ, పశ్చిమ బెంగాల్,



అస్సాం, రాజస్థాన్, పంజాబ్ తదితర వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇప్పటివరకు విద్యార్థి సంఘాల ఎన్నికలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో ఆర్థిక, సామాజిక,రాజకీయ చైతన్యం లేకుండాపోతుంది. విద్యలో కాషాయికరణ, ప్రైవేటీకరణ, ఫీజుల దోపిడీ, ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, నిరుద్యోగం, కులం, మతం,ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం ఇలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నా విద్యార్థులు కనీసం వారి హక్కుల కోసం గళంఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నారు. దీనివల్ల ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. ఒకవైపు చదువుకుంటూనే మరో వైపు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని సంఘ విద్రోహశక్తులపై చదువుతూ పోరాటం, చదువుకై పోరాటం చేసేవాడే విద్యార్థి. అలాంటి విద్యార్థుల నిస్వార్థపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదంచేస్తాయి. ఇలా యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల నేతలుగా ఎదిగిన అనేకమంది నేడు దేశంకోసం,ప్రజలకోసం నిర్విరామంగా అలుపెరుగని పోరాటాలు నిర్వ హిస్తున్నారు. ఇలా నిస్వార్థంగా పనిచేసేందుకు ఒక్క వామ పక్షాలు తప్ప మిగతా రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగిన కాలంలో విద్యావ్యవస్థను పరిశీలిస్తే నాయకులు, విద్యార్థులంద రూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు. అందు వల్లనే ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీల దాకా విద్యార్థి, టీచర్ నిష్పత్తి ప్రకారం నిరంతరం అధ్యాపకుల నియామకాలు జరిగాయి. నాణ్యమైన విద్యాబోధనడిమాండ్ చేయడంతోపాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటాలు చేసేవారు. అంతేకాకుండా ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండడంతో విద్యాసంస్థలు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. ఒక్క విద్యాసంస్థలకే పరిమితం కాకుండా సామాజిక ఉద్యమాల్లో కూడా విద్యార్థులు కీలకపాత్ర పోషించారు. ఉదాహరణకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం రాజకీయ పార్టీల పోరాటం కంటే విద్యార్థులు ముందుండి వీరోచితంగా ఉద్యమించడంవల్లనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. ఈ పోరాటాలు సమాజం పట్ల విద్యార్థి నాయకులకు, విద్యార్థులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తాయి. దేశంలో ప్రస్తుతం విద్య, ఉపాధి రంగాల్లో రాజకీయ ప్రభావం లేని వ్యవస్థ అంటూలేదు. ప్రస్తుతం చాలామంది రాజకీయ నాయకులు వారు పదవుల్లో ఉండగానే మరో పక్క వారి వారసులను రాజకీయ రంగప్రవేశం చేయించి, భవిష్యత్ తరాలపై రాజకీయ నాయకులుగా బలవంతంగా రుద్దుతున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇదే తరహా రాజకీయం నేడు నడుస్తున్నది. ఈ పోకడలను మనం ప్రోత్సాహించినా, కొనసాగించినా ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారి,ఫాసిజం వైపు దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రజాస్వామ వాదులు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల్లో ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ●

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## యోగి వేమన పద్యాలు తెలియని తెలుగువారు ఉండరు

**బాపట్ల,జనవరి19,ప్రభాతవార్త:**



యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారందరని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అదివారం యోగి వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ యోగి వేమన తెలుగు బాషలో భారతీయ తత్వవేత్త మరియు కవి అని అన్నారు. ఆయన కవితలు సరళమైన బాష,స్థానక యాసలను కల్గి ఉంటాన్నారు. అందుకే వారి కవితలు పరిస్దితి చెందాయన్నారు. తెలుగు వారు వేమన పద్యాలను వల్లేవేస్తూ ఉంటారన్నారు. యోగి వేమన జీవిత చరిత్రపై చలన చిత్రం కూడా నిర్మించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.గంగాధర్‌గౌడ్,బీసి సంక్షేమశాఖ అధికారి జి.వి శివలీల సిబ్బంది పాల్గొన్నారు.

## వాహన దారులు ఇ.కెవైసి మండల మ్యాపింగ్‌లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**బాపట్ల,జనవరి19,ప్రభాతవార్త:**



వాహన దారులు ఇకెవైసి మండల మ్యాపింగ్‌లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె పరందామరెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో అదివారం విలేకరులతో మాట్లాడుతూ సాంకేతిక సమస్యలు అదిగమించడానికి గానూ ఈ త్రైమాసిక పన్ను ను వారం రోజులు ముందుగానే చెల్లించాలని కోరారు.ఈ నెల 31వ లోపు చెల్లించవలసిన పన్నులను ఎన్ఐసి (నేషనల్ సాఫ్ట్ వేర్) ద్వారా చెల్లించవలసి ఉన్నందున ప్రతి వాహనదారుడు ఇకెవైసి చేయించుకోవాన్నారు. లేని పక్షంలో పన్ను చెల్లించడానికి వీలు ఉండదన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో వాహన కేసులు బకాయి ఉన్న యెడల పన్ను చెల్లిచడానికి వీలు కాదన్నారు. అందువలన వెంటనే వాటిని క్లియర్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని చివరి రోజు వరకు ఉండకుండా సాంకేతిక సమస్యలను అదిగమించెందుకు వారం రోజులు ముందుగానే ఈ త్రైమాసిక పన్నును చెల్లించాలని వాహన యజమానులకు ఆయన కోరారు.

## తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ : కళాతోరణం సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త:**



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన వ్యక్తి అన్న నందమూరి తారకరామారావు అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పాటలపోటీలను వీక్షించి అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రత్తిపాటి బహుమతులు అందచేశారు. ఈ సందర్బంగా కళాసంస్ద కళాతోరణం వ్యవస్దాపక అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు దంపతులను, సినీ కళారంగ ప్రముఖులు హరిదాసుల శ్రీనివాసరావులను ప్రత్తిపాటి ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో గత 20 సంవత్సరాలుగా చిలకలూరిపేటలో కళాతోరణం సంస్ద పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మేకపోతుల వెంకటేశ్వర్లు దంపతులను ఆయన అభినందించారు. ఈ కళాపరిషత్‌కు తన వంతు సహాయసహకారాలు అందిస్తానని ప్రత్తిపాటి తెలియచేశారు.

## సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 181మంది ఉపాధ్యాయులకు ప్రతిభ అవార్డులు

**గుంటూరు విద్య,జనవరి 19,ప్రభాతవార్త :**








సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉభయతెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళాశాలల్లో,పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ తదితరులుకు సావిత్రిభాయిఫూలే నేషనల్ ప్రతిభా అవార్డు ్స బహుకరించారు. ఆర్గనైజేషన్ అధ ్యక్షులు,వ్యవస్థాపకులు డాక్టర్ పి.నాగయ్య ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డు ్స వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమం ఆదివారం శ్రీవేంకటేశ్వర విద్యామందిరంలో గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ కెఎస్‌లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధులుగా మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు,కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ అంగలకుదురు గాయత్రీదేవి,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వేంకటేశ్వర్లు, బయో టెక్నాలజీ ప్రొఫెసర్ కె.వసుంధరలు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. గౌరవాతిధులుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.కన్నామాస్టారు,అపుంసా స్టేట్ జాయింట్ కోశాధికారి,కాటూరి పబ్లిక్ స్కూల్ అధినేత కాటూరి వెంకటేశ్వరరావు లు హాజరయ్యారు. ప్రత్యేకాతిధులుగా ఆంధ్రక్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్,ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.రాణిశ్రీ అమృతవర్షిని,లాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్,ఆక్స్ ఫర్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్,రీజనల్ ఇన్‌చార్జీ అమీనాలు హాజరయ్యారు. కార్యక్రమంలో వక్తలు వారి ప్రసంగాల్లో సావిత్రిభాయి ఫూలే స్త్రీ విద ్య కోసం,ఆనాటి సాంఘీయ సామాజిక,దురాచారాలు మూఢనమ్మకాలు పట్ల ఆమె చేసిన పోరాట పటిమ,ప్రతిభ గురించి వివరించారు. సావిత్రిభాయి ఫూలే ప్రతిభా అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులు సైతం ఆమె పేరుతో అవార్డుల్ని అందుకోవడం ఎంతో గర్వంగా ఉందని,స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ప్రతిభ అవార్డుల వేడుకల్లో దాదాపు 181మంది ఉపాధ్యాయ,అధ్యాపక,ప్రొఫెసర్ లు ఎ మ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు,కన్నా మాస్టారు.కాటూరి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను దుశ్శాలువాలతో సత్కరించి,ప్రశంసా పత్రం,జ్ఞాపిక లను అందించారు. ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలేజేస్ కె.గోవిందరాజులు,వర్కింగ్ ప్రెసిడెంట్ స్కూల్స్ కొండపల్లి విల్సన్,కన్వీనర్ పి.ఆర్.రత్నకుమార్,మీడియా ప్రెసిడెంట్ ఎన్‌వివిఎస్ రఘు ప్రదీప్,సెక్రటరీ ఎం.రాకేష్,ఐఏఎస్ జికె వింగ్ అధ్యక్షులు పిఎస్ ఆదిత్య,విమెన్ కోఆర్డినేటర్ డి.నాగమణి,కన్వీనర్ ఎస్పీ రసూల్‌ల సమన్వయ సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.


## వీర్ల దేవాలయంలో పందుల సంచారం

**- భయాందోళనకు గురవుతున్న ఆచారవంతులు - పట్టించుకోని అధికారులు**

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:**



పవిత్రమైన వీర్ల దేవాలయం పందులకు సంచారంగా మారింది. వందల సంవత్సరాలుగా దేవాలయం పవిత్రతను కాపాడుతూ వస్తున్నా, నేడు పందులు పాగా వేస్తున్నాయి. పందుల పెంపకందారులు ఆలయం సమీపంలోనే ఉంచడం వలన ప్రజలకు, ఆచారవంతులకు ఇబ్బందికరంగా మారింది. వీర్ల దేవాలయం చాపకూడు మండపం వద్ద పందులు గుంపులుగా చేరుతున్నాయి. వీర్ల దేవాలయంలో ఆనాడు మృతి చెందిన శిలలు, పల్నాటి యుద్ధంలో మృతి చెందిన జాఫర్, ఫరీద్ ముస్లిం సోదరుల సమాధులు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వీరాచారవంతులు మొక్కుబడులు తీర్చుకోవడానికి కారంపూడి లోని వీర్ల దేవాలయానికి వస్తున్నారు. పందుల సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు. మొక్కుబడులను చేసిన పొంగళ్లు, ఆహార పదార్థాల వద్దకు రావడం జరుగుతుంది. ఇటీవల కాలంలో పందులు ఆచారవంతుల పిల్లలపై దాడికి దిగిన సంఘటనలు ఉన్నా, పందులను మాత్రం అధికారులు అరికట్టడం లేదు. కారంపూడి, పేటసన్నెగండ్ల గ్రామ పంచాయతీల పరిధిలో దేవాలయం ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. పురావస్తుశాఖ



అధికారులు, వీరాచార పీఠం కూడా పందుల సంచారంపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. పందులపై ఈగలు, దోమలు వాలి అక్కడి నుంచి ప్రజలకు కుడితే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కొందరు వైద్యులు తెలుపుతున్నారు వీర్ల దేవాలయం పవిత్రతను కాపాడి పందులను నివారించి, సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆచారవంతులు, ప్రజలు కోరుతున్నారు.

# అమరావతి వార్త



## ఉచిత పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ - నేడు నడిగడ్డలో ప్రారంభించనున్న జీ.వీ**

**వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త:**



పాడిపరిశ్రమ అభివృద్ధి, సంరక్షణ చర్యల్లో భాగంగా నియోజకవర్గంలో ఈ నెల 20 నుంచి 31 వరకు ఉచిత పశు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని నడిగడ్డలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఉచిత పశు వైద్య శిబిరాలు ప్రారంభించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ శిబిరాల్లో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలపై పాడిరైతులకు పూర్తి అవగాహన సదస్సులు నిర్వహిస్తారని నియోజకవర్గ పాడి రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎలక్ట్రికల్ ట్రాక్టర్ రైతులకు వరం

- *దేశంలో మొట్టమొదటిసారి గుంటూరులో తీసుకొచ్చాం*
- *రైతులకు సబ్సిడీపై అందించేందుకు చర్యలు*
- *గుంటూరు నగరాభివృద్ధికి వినియోగిస్తాం*
- *ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే నసీర్*

**గుంటూరు తూర్పు,(కార్పొరేషన్),జనవరి 19, ప్రభాతవార్త**



భారతదేశానికి వెన్నెముకగా ఉన్న రైతాంగం కోసం ఎలక్ట్రికల్ ట్రాక్టర్లు తీసుకొస్తున్నందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం గుంటూరులో ఎలక్ట్రిక్ ట్రాక్టర్‌ను మురుగప్ప కంపెనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరులో ప్రారంభిస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచంలో అధికంగా ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆటోలు, ఇతర రంగాల్లో ఎలక్ట్రికల్ వాహనాలు వచ్చినా, ట్రాక్టర్‌ను తీసుకురావడం ఇదే ప్రథమమని చెప్పారు. ఈ ట్రాక్టర్‌లో ఐదు టన్నుల వరకు సరుకు తీసుకెళుతుందని తెలిపారు. సిఎం చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలో ఈ వాహనాలను రైతులకు ఎలా అందించాలనే అంశాలపై చర్చిస్తామని వెల్లడించారు. ఇప్పటికే సోలార్ పవర్‌ను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని, ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను విషయంలోనూ చర్చిస్తామని తెలిపారు.

**గుంటూరు నగరాభివృద్ధిలో వినియోగం : ఎమ్మెల్యే నసీర్**

మురుగప్ప గ్రూప్ ఆధ్వర్యంలో అందిస్తోన్న ఎలక్ట్రికల్ ట్రాక్టర్ ఒక చరిత్ర అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు నగరంలో ఈ ట్రాక్టర్‌ను ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ పనులతో పాటు ఇతర రంగాల్లో డీజిల్ ట్రాక్టర్ వినియోగం మాదిరిగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గుంటూరు నగరంలో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, ఇతర అభివృద్ధి పనుల్లోనూ ఎలక్ట్రికల్ ట్రాక్టర్‌ను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఇలాంటి ట్రాక్టర్‌ను అందించినందుకు మురుగప్ప గ్రూపునకు ధన్యవాదాలు చెప్పారు.

**రైతులకు చాలా ఉపయోగం : మురుగప్ప గ్రూప్**

డీజిల్ ట్రాక్టర్ చేసే ప్రతి పనిని ఎలక్ట్రికల్ ట్రాక్టర్ నిర్వహిస్తుందని మురుగప్ప గ్రూప్ ప్రతినిధులు వెల్లడించారు. రోటేవేటర్, కల్టివేటర్, ఇతర వ్యవసాయ రంగ పనులకూ ఈ ట్రాక్టర్ ఉపయోగపడుతుందని చెప్పారు. మాగాణి, మెట్ట అన్ని రకాల పంట పొలాల్లో పని చేస్తుందని, బ్యాటరీ ఒక్కసారి చార్జి చేస్తే ఐదు గంటలు ఉంటుందని తెలిపారు. ఇది రైతులకు మంచి ఆదాయం ఇచ్చే వనరు ఉంటుందని పేర్కొన్నారు.

## టిడిపి లక్షరూపాయిల శాశ్వత సభ్యత్వం తీసుకున్న 3 మండలాల టిడిపి అధ్యక్షులను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల సమాజంలో ఒకమంచి గౌరవం లభిస్తుందని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్26 నుంచి 175 నియోజక వర్గాలలో ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం తక్కువ సమయంలోనే కోటి మందికి పైగా సభ్యత్వాలు తీసుకోవడం పట్ల ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని 3మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులైన జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబులు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వంకు లక్షరూపాయిలు చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందారు. కాగా ఆదివారం ప్రత్తిపాటి తన నివాసంలో 3మండలాల పార్టీ అధ్యక్షులకు టిడిపి శాశ్వత సభ్యత్వ కార్డులను అందచేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సభ్యత్వం తీసుకోవడం కలిగే ప్రయోజనాలు, లభించే గౌరవం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. రూ 100 చెల్లించి తీసుకునే సభ్యత్వంతో రూ5లక్షల ప్రమాద భీమా ప్రయోజనం లభిస్తుందన్నారు. దురదృష్టవశాత్తు ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్పుడు, తెలుగుదేశం పార్టీ మృతుల కుటుంబసభ్యులకు అండగా నిలుస్తుందని ప్రత్తిపాటి వివరించారు.

## ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా సదుపాయం

**: ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్**

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :**



జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించటం తమ లక్ష్యంగా కృషిచేస్తున్నామని ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని విలియంపేటలో మంచినీటి సరఫరా లేకపోవటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ నివాశితులు రహదారిపై ఆందోళన చేపట్టిన సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర విలియంపేట వెళ్ళి నీటి సమస్యల గురించి తెలుసుకుని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఒక్కరోజు వ్యవధిలోనే మంచి నీటి సరఫరా జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో నివాశితులు ఆందోళన విరమించారు. స్వచ్ఛ ఆంధ్రవైపు అడుగులు వేద్దాం... జగ్గయ్యపేట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, స్వచ్ఛ ఆంధ్రవైపు అడుగులు వేద్దాం అను నినాదాలతో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. స్వచ్ఛ జగ్గయ్యపేట దివగా అడుగులు వేద్దాం అంటూ ప్రతిఒక్క పౌరుడు ఇందుకు సహకరించాలని నేతలు విజ్ఞప్తిచేశారు.

## జోరుగా హుషారుగా కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు

- 8వ రోజు విజయం సాధించిన కడప,కృష్ణా జిల్లా జట్లు
- వేలాదిగా క్రికెట్ పోటీలను వీక్షిస్తున్న క్రీడాభిమానులు

**మంగళగిరి,జనవరి 19,ప్రభాతవార్త :**




మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు 8వ రోజు జోరుగా హుషారుగా కొనసాగాయి. క్రీడాకారులతో పాటుపోటీలను వీక్షించేందుకు వచ్చిన క్రీడాభిమానులతో స్టేడియం సందడిగా కనిపించేది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది క్రికెట్ పోటీలను తిలకించారు. కడప వర్సెస్ తూర్పుగోదావరి మధ్య జరిగిన మ్యాచ్‌లో కపడ జట్టు టాస్‌గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. కడప నిర్ణీత 20ఓవర్లలో 9వికేట్ల నష్టానికి 106పరగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన తూర్పుగోదావరి జట్టు 14.4ఓవర్లలో 75పరుగులు చేసి ఆల్ అవుట్ అవ్వడంతో కడప జట్టు 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. నాలుగు ఓవర్లలో 18పరుగులు ఇచి ్చ మూడు వికెట్లు తీసిన షేక్ ఆరీఫ్ భాషా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు. మధ్యాహ్నం కృష్ణా వర్సెస్ చిత్తూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 9వికెట్ల నష్టానికి గాను 152 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 16.5ఓవర్లలోనే 155 పరుగులుచేసి విజయం సాధించింది. 21పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసిన ఎం.శ్రీను మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కోక్కరికి రూ.10వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈవెంట్‌స్పాన ్సర్లుగా సేక్,సక్కు,మారో ్కరోస్, ఉషోదయ సంస్థలు వ్యవహరిస్తున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపి టివి యూట్యూబ్ చానల్,వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుంది. ప్రీమియర్‌లీగ్, సిజన్-3 ఫోటీల్లో ప్రధమ బహుమతి కింద రూ.3లక్షలు కొమ్మారెడ్డి కిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ.2లక్షలు కాట్రగడ్డ మధుసూదన్ రావు, తృతీయ బహుమతి కింది రూ.లక్ష నగదును పల్నాటి నాగేశ్వరరావు,అమిరిశెట్టి సాంబశివరావు సహకారంతో బహుమతులు ప్రధానం చేయనున్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరిస్ రూ.50వేలు బత్తుల హరిదాస్,బెస్ట్ బ్యాట్ ్స మెన్‌కు రూ.25వేలు కాసరనేని జస్వంత్,బెస్ ్ట బౌలర్ కు రూ.25వేలు తాడిపత్రి అజయ్ కుమార్,ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.10వేల నగదును భోగి వినోద్,కనికళ్ళ చిరంజీవి సహకారంతో నగదు బహుమతులు అందించనున్నారు.

## ఈతకు దిగి యువకుడి మృతి

**తాడేపల్లి, జనవరి 19, ప్రభాతవార్త :**







ఉండవల్లిలోని ఎత్తిపోతల పథకం వద్ద కృష్ణానదిలో ఈతకు వచ్చి యువకుడు మృతి చెందిన సంఘటన. మృతిచెందిన యువకుడు విజయవాడకు చెందిన చాట్ల బాలు(18)గా గుర్తించారు. ఘటనా స్థలాన్నిపరిశీలించిన తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు,చీకటి పడడంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు రేపుఉదయం చేపడతామని అన్నారు. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిండికేట్ పేరుతో దోచుకుంటున్నారు

- ఇష్టారాజ్యంగా గల్లీల్లో బెల్టుల లొల్లి ...
- సిండికేట్ పేరుతో రూ.20లు అక్రమ వసూళ్ళు
- బెల్టు నిర్వహణ వద్ద నుండి రూ.50 వేలు వసూలు
- అన్నిటికీ మేమున్నాం అక్రమంగా సంపాదించుకో అంటున్న సిండికేట్

**పెదకూరపాడు, (అమరావతి) జనవరి 19 ప్రభాతవార్త :**







ఏ గ్రామంలో చూసినా మద్యం ఏరులై పారుతుంది. గల్లీ కో బెల్ట్ షాప్ పెట్టి గ్రామాల్లో తాగుబోతుల లొల్లి అధికంగా ఉంటుందని పలు మహిళా సంఘాలు ఆరోపిస్తున్నారు. సమయపాలన లేకుండా గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించడం జరుగుతుందని దీ ని ద్వారా మద్యానికి బానిస అయిన వారు డబ్బులు లేక దొంగతనాలు చేసే పరిస్థితి గ్రామాల్లో నెలకొందని పలువురు మహిళలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. బెల్టుషాపు నిర్వాహకులు రూ.50 వేలు చెల్లిస్తే చాలు అన్నిటికీ మేమున్నాం ప్రజలను దోచుకోండి అంటూ సిండికేట్ హామీలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. అసలు కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు మద్యం విషయంలో, ఇసుక పాలసి విషయంలో బహిరంగంగా మాట్లాడుతుంటే అందుకు అనుగుణంగా గ్రామాలలో మద్యం సిండికేట్లు విచ్చలవిడిగా తయారయ్యాయని స్థానిక ప్రజలు తెలిపారు. ధరలు తగ్గాయంటూ పాత స్టాక్ అయిపోయే వరకు షాప్ యాజమాన్యాలు కొత్త స్టాక్ తీసుకురావట్లేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఉన్నా సేలు గాని మద్యమే మందుబాబులకు పంచ పక్ష పరమాణాలుగా మారింది. కొత్త ఎంఆర్‌పి ధరల పేరుతో ఉన్న పాత స్టాక్‌ను వదిలించుకునేందుకు ఎలాంటి బ్రాండ్లు లేక పాత బ్రాండ్లకే మందుబాబులు బానిసవుతున్నారు. ఈ విషయమై పలువురు మహిళలు, ప్రజా సంఘాలు ఏ అధికారికి చెప్పినా సిండికేట్ పేరుతో తనిఖీలు నిర్వహించలేకపోతున్నామని బహిరంగంగానే చెబుతున్నారు. సిండికేట్ అంటే ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ కాదు కదా అలాంటప్పుడు బెల్టులు ఎందుకు నిర్వహిస్తారు దానికి అధికారులు ఎందుకు సహకరిస్తారు అనే అంశం ప్రశ్నార్థకంగా మారింది. పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, అమరావతి, పెదకూరపాడు మండలాలు తప్ప మరెక్కడా సిండికేట్ కనిపించడం లేదు.

**ఎవరి సిండికేట్...**

అధికారులను కట్టడి చేస్తున్న వ్యక్తులు ఎవరి సిండికేట్ అని పలువురు మహిళలు, ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏమన్నా అనుమతినిచ్చిందా ఈ సిండికేట్ కి నాయకులు ఎవరైనా చెప్పారా...ఈ సిండికేట్‌కి పలువురు మహిళలు నిలదీస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సిండికేట్ పేర్లతో బెల్టుషాపులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, మహిళలు కోరుతున్నారు. లేకుంటే బహిరంగనిరసనలతో స్థానికంగా జరుగుతున్న లోగుట్టు ఫిర్యాదుచేస్తామని ప్రజలు అంటున్నారు.

## పేదలకు పెన్షన్లు పంపిణీ

**గుంటూరు విద్య,జనవరి 19,ప్రభాతవార్త :**




స్థానిక అరండల్‌పేటలోని అవోపా కార్యాలయంలో ఆదివారం అవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షతన 108మంది పేదలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఇన్‌కం ట్యాక్స్ జాయింట్ కమీషనర్ ఏ.తాండవ కృష్ణమూర్తి,విశిష్ట అతిధిగా బచ్చు తేజో శ్రీనివాస్‌కుమార్,గౌరవాతిధులుగా జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ వేల్చూరి వెంకటేశ్వర్లు,గౌరవ కార్యదర్శి గార్లపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.తాండవ కృష్ణమూర్తి మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో ప్రతినెల 108మంది పేదలకు ఒక్కొక్కరికి రూ.500లు చొప్పున పెన్షన్ ఇవ్వడం,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం అభినందనీయమన్నారు.విశిష్ట అతిధి తేజో శ్రీనివాస్‌కుమార్‌మాట్లాడుతూ ఆవోపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు అందించడం ప్రతి వారం గోసేవ నిర్వహించడం అభినందనీయమన్నారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఒకనెల పెన్షన్ రూ.60వేలు విరాళంగా ఇస్తానని తెలిపారు.చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వెలూ్చరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు చాంబర్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.గార్లపాటి సత్యనారాయణ మాట్లాడుతూ అవోపా సమాజ సేవకు ఎప్పుడు ముందు ఉంటుందని పేదలను ఆదుకోవడం పేదల ఉన్నతికి వివిధ రకాల కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు మాట్లాడుతూ అవోపా శాఖలు ద్వారా విద్య వైద్యం ఉపాధి ఈ మూడు అంశాల్లో రాష్ట్రస్థాయిలో వివిధ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో ఆవోపా యూనిట్లు బలంగా ఉన్నాయని ఎక్కడ ఏ అవసరం వచ్చిన ఆవోపా ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంన్నామని పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,పోటి పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు వసతిని కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అడ్డగాళ్ళ రామారావు పేద విద్యార్థులకు రూ.20వేల స్కాలర్‌షిప్ అందజేశారు. కార్యక్రమంలో అవోపా కార్యదర్శి రాధాకృష్ణయ్య,ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు,మద్ది సాయి రమేష్,పెన్షన్ కన్వీనర్ వెంకట్రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచపూడి సుబ్బారావు,ఊటుకూరి నాగేశ్వరరావు,రమణానంద్,వరప్రసాద్,చామర్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విద్యా జోనల్ సమావేశాలు

**- స్కూల్ కాంప్లెక్స్‌లు క్లస్టర్లుగా మార్పు**

**గుంటూరు విద్య,జనవరి 19,ప్రభాతవార్త :**

జీవో 117రద్దు,ఉపాధ్యాయుల సర్దుబాటు,మోడల్ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు,తదితర అంశాలపై చర్చించేందుకు విద్యా జోనల్ సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా ఆయా ఉమ్మడి జిల్లాల్లో ఈనెల 20నుంచి 22వరకు జరగనున్నాయి.ఇప్పటికే స్కూల్ కాంప్లెక్స్‌ల స్థానంలో స్కూల్ క్లస్టర్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు.ప్రతి క్లస్టర్ పరిధిలో 40నుంచి 50మంది ఉపాధ్యాయులు క్లస్టర్ పరిధిలో ఉండేలా చర్యలు చేపట్టారు.ప్రతినెల క్రమం తప్పకుండా క్లస్టర్ సమావేశాలు కొత్త విధానంలో జరగనున్నాయి.ఉపాధ్యాయులకు శిక్షణ,పాఠశాలల మధ్య విద్యా అనుసంధానం,విద్యావనరుల సామాగ్రి తయారీ,తనిఖీలు,విద్యావ్యవస్థ పరిరక్షణ ,తదితర కార్యక్రమాలన్నీ క్లస్టర్ కేంద్రంగా జరగనున్నాయి.క్లస్టర్ కేంద్రంగా ఉన్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్లస్టర్ కేంద్ర ప్రధాన ఉపాధ్యాయులుగా వ్యవహరించనున్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా విద్యాజోనల్ సమావేశం ఈనెల 22వ తేది బుధవారం ఉదయం 9గంటలకు అమరావతిరోడ్డులోని హోసన్న మందిరం వెనుకవైపు ఉన్న నెక్ట్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు జరగనున్నది.ఈ సమావేశానికి మండల పరిధిలోని క్లస్టర్ పాఠశాల ప్రధానోపధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు హాజరుకానున్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా గుంటూరు జిల్లా నుండి 103మంది,పల్నాడు జిల్లా నుండి 167మంది,బాపట్ల నుంచి 132మంది మొత్తం 402మంది ఈ విద్యాజోనల్ సమావేశానికి హాజరు కానున్నారు.ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులు సమావేశానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేశారు.ఈ సమావేశానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

## కోటి రూపాయల విలువైన అక్రమ రవాణా సిగరెట్లను స్వాధీనం చేసుకున్న సెంట్రల్ జిఎస్టీ అధికారులు

**గుంటూరు విద్య,జనవరి 19,ప్రభాతవార్త :**




గుంటూరు సెంట్రల్ జిఎస్టీ కమీషనరేట్‌లోని విజయవాడ యాంటి ఎవేషన్ అధికారులు 25,38,000 సిగరెట్ స్టిక్స్ మరియు 46,000పౌచ్ స్పిట్ టోబాకో (ఖైనీ) స్వాధీనం చేసుకోవడంద్వారా పెద్ద అక్రమ నిల్వ మరియు అక్రమ వ్యాపారాన్ని అడ్డుకున్నారు.వీటి విలువ ఎంఆర్‌పి ప్రకారం మొత్తం కోటి రూపాయలు ఉంటుందని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమీషనర్ సాదు నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఒక ముఖ్యమైన ఆపరేషన్‌లో గుంటూరు సిజిఎస్టీ కమిషనరేట్‌లోని విజయవాడ అజిత్‌సింగ్ నగరంలో కస్టమ్స్ కమిషనరేట్ (ప్రివెంటివ్)అధికారుల సహాయంతో అంబాపురం పంచాయతీ లోని నమోదుకాని ప్రాంగణాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు.సరైన పత్రాలు లేకుండా భారతీయ మూలం సిగరెట్లు మరియు ఖైనీ (స్పిట్ టోబాకో) అక్రమ నిల్వ మరియు అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తద్వారా పన్ను చెల్లింపును ఎగవేసినట్లు గుర్తించారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకి గన్నవరం ఎయిర్‌పోర్టులో డాక్టర్ పెమ్మసాని వీడ్కోలు

**గుంటూరు క్రైమ్,జనవరి 19,ప్రభాతవార్త :**



కేంద్ర హోంమంత్రి అమిత్ షా కి గన్నవరం ఎయిర్‌పోర్టులో గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వీడ్కోలు పలికారు. గన్నవరం నియోజకవర్గంలోని కొండపావులూరు ప్రాంతంలో జరిగిన ఎన్డీఆర్ఎఫ్ 20వ ఆవిర్భావ వేడుకలకు విశిష్టఅతిధిగా పాల్గొన్న అమిత్‌షా తన రెండు రోజుల పర్యటనను ఏపిలో ముగించుకున్నారు.కాగా ఆదివారం ఢిల్లీకి ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమైన ఆయన్ను గన్నవరం ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలసి డాక్టర్ పెమ్మసాని గౌరవపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అమిత్‌షా కి పుష్పగుచ్చం అందజేసి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు,సహకారాలు అందుతాయని ఆశిస్తున్నట్లుగా అమిత్‌షా తెలిపారు.

## రజక విద్యసేవా సంఘం డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,జనవరి 19,ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రజక ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో రజక విద్య సేవా సంఘం డైరీలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద,మధ్యతరగతి రజక విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడమే గాక,విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక ఇవ్వడమే ముఖ్యధ్యేయంగా విద్యా సేవా సంఘాన్ని ఏర్పాటు చేశారని,వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే మాధవి వారికిసూచించారు,కార్యక్రమంలో రజక విద్యాపరిషత్ వ్యవస్థాపకులు అమృతలూరు సుబ్బారావు,సంఘం జనరల్ సెక్రటరీ పొదిలి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు వేంపాటి పాపారావు,ఎనుముల మల్లికార్జునరావు,ట్రెజరర్ పునుగుపాటి సత్య నారాయణ,చాగంటిపాటి శివప్రసాద్,జమ్ముల శ్రీనివాసరావు గోవాడ అంకమ్మరావు,దన్నవరపు స్వామి కొండలు,చాగంటిపాటి పద్మావతి,రజక భవన్ పగడాల సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృత్రిమ మేధను బూచిగా చూపించి కార్మికులను లొంగ దీసుకునే కార్పొరేట్ల కుట్ర

**గుంటూరు కల్చరల్,జనవరి 19,ప్రభాతవార్త :**

వారానికి 90గంటలు పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి అధినేత ఎస్ఎన్ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవని,కృత్రిమ మేధను బూచిగా చూపించి ఉద్యోగ,శ్రామికుల్ని లొంగతీసుకునేందుకు కార్పొరేట్లు ప్రారంభించిన కుట్రని అవగాహన సంస్థ ఖండిస్తుంది.గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వారానికి 70గంటలు పనిచేయాలని ప్రకటించి ఈ కుట్రకు నాంది పలికారని ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ మరో 20గంటలు అదనంగా కలిపి వారానికి 90గంటలు పనిచేయాలంటూన్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని దేశభక్తి పేరు చెప్పి భారతీయ కార్మికుల,రక్తమాంసాలను దోచు కోవడానికి పోటీ పడుతున్న కార్పొరేట్లు ప్రకటిస్తున్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.1886లో అమెరికా చికాగో నగరంలో పెద్దఎత్తున ఉద్యమించి అనేక మంది బలిదానంతో సాధించుకున్న 8గంటల పనిదినాల విజయాన్ని బలహీన పరిచి 18గంటల పనిదినాన్ని పునరుద్దరించాలన్న వాదనలను తిప్పి కొట్టాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో.. వైకాపా నేతల హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**జగ్గయ్యపేట, జనవరి 19, ప్రభాతవార్త :**



జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో గల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం జరిగన హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వైఎస్ఆర్‌సిపి నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొని భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించారు.

**ఉచిత కరెంటు హామీ పచ్చిమోసం**

ఎన్నికల సమయంలో రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని వాగ్ధాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, యూరియా (ఎరువు) ఎక్కడ, పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎక్కడా, రైతులకు ఎందుకు ఉచిత గం.9ల కరెంటు ఇవ్వటంలేదంటూ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. తొమ్మిది గంటల ఉచిత కరెంటు ఇవ్వకుంటే వరి, మొక్కజొన్న, మిర్చి ఎండిపోతే ఆస్కారం ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రూ.270లకు లభించాల్సిన యూరియా బస్తా మార్కెట్‌లో రూ.350లకు కూడా దొరకటంలేదని పక్క రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు.

## నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నందిగామ జనవరి 19 ప్రభాతవార్త:**



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 జయంతి సందర్భంగా మండవ వరలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతతో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నందిగామ పట్టణ స్థానిక 11 వ వార్డు నేతాజీ నగర్ లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 65 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయతులుగా వరలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మండవ పిచ్చయ్య నందిగామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి చిలుకల్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ స్వర్ణలత పాల్గొని పోటీల్లో ముగ్గులు వేసి పాల్గొన్న ముగ్గురు విజేతల్ని నిర్ణయించారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా దువ్వల సునీత, ద్వితీయ విజేతగా తోటకూర జ్యోతి, తృతీయ విజేతగా మారం లక్ష్మిని ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీహెచ్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాఅన్ని కాపాడుకోవాలని అన్నారు. పోటీల్లో మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ ద్వారా హుస్సేన్ న్యాయవాది గురునాథం, షేక్ మొహమ్మద్ రసూల్ జంగాల నరసింహారావు గోపాలు,చిన్ను నాగుల్ మీరా మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమిత్ షా గో బ్యాక్ అంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసిన సీపీఎం నాయకులు

**నందిగామ జనవరి 19 ప్రభాతవార్త:**



అంబేద్కర్‌ను దుర్భలాషలాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నందిగామ గాంధీ సెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం నందిగామ కార్యదర్శి కటారుపు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలికిన టిడిపి, జనసేన పార్టీలు ప్రజలకు ఎం సమాధానము చెపుతారని ప్రశ్నించారు. అంబేద్కర్ అవమానించిన అమిత్ షా తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు గోపి నాయక్, శ్రీనివాసరావు, ఎవి నారాయణ, హుస్సేన్, జక్కులూరి రవి. ఏసోబు, లాజర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ మీడియా జాతీయ మీడియా సంఘ నాయకులు పఠాన్ మీరా హుస్సేన్ ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఎవినారాయణ లు సంఘీభావం తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి: ఏసీపి తిలక్...

**కంచికచర్ల జనవరి 19 ప్రభాతవార్త:**



రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏసిపి తిలక్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కంచికచర్ల మండలం పరిధిలో కీసర స్వర్ణ టోల్ ప్లాజా వద్దఆదివారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ , సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలన్నారు. జాగ్రత్తలు పాటించడం వల్ల సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు అన్నారు. రోడ్డు భద్రత లు పాటించకుండా వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదానికి గురవుతే మనల్ని నమ్ముకొని ఉన్న కుటుంబ రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని అన్నారు. హెల్మెట్ పెట్టుకుని వాహనం నడిపే వాహనదారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి.రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు సాహితీ,సామాజిక చరిత్రలో ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,జనవరి 19,ప్రభాతవార్త**



తెలుగు సాహితీ,సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన అని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. దార్శనికుడు, ప్రజాకవి,సంఘ సంస్కర్త యోగి వేయమన జయంతి సందర్భంగా ఆయన తన కార్యాలయంలో యోగి వేమన చిత్ర పటానికి పూమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని మూఢాచారాల నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో పద్యాలను వినిపించి అందరిని మెప్పించిన మహాకవి వేమన అని అన్నారు. వేమన ఒక ప్రజాకవి,సంఘ సంస్కర్త అని ఆయన పద్యాలను వినని వారు,తెలియని వారు ఉండరనడంలో అతిశయోక్తి లేదన్నారు. అటువంటి మహనీయుని జయంతి రాష్ట్రవేడుకగా నిర్వహించుకోవడం,భావితరాలకు స్ఫూర్తిదాయకమని,వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ట్రైనీ ఐపిఎస్ మనీషా,సిపిఓ అధికారులు,పోలీసు అధికారులు,సిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కోడా కైలాక్‌కు 5స్టార్ రేటింగ్

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :**

భారత ఎన్సీఏపి క్రాష్ టెస్ట్లో 5స్టార్ రేటింగ్‌ను స్కోడా కైలాక్ సాధించిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా తెలిపారు. దీంతో కుషాక్, స్లావియా నెలకొల్పిన భద్రతా శ్రేష్ఠత బ్రాండ్ వారసత్వాన్ని కొనసాగిస్తుందన్నారు. ఆరు ఎయిర్‌బ్యాగులతో విస్తృత శ్రేణి యాక్టివ్, హాట్‌స్టాంప్డ్ స్టీల్ వాడకం, క్రాష్‌మేనేజ్‌మెంట్ సిస్టంతో పాసివ్ భద్రతా లక్షణాలు ప్రామాణికంగా వున్నాయన్నారు.

## పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త:**



నియోజకవర్గ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక సీపీఎం కార్యాలయం నందు ఏకగ్రీవంగా ఆదివారం జరిగింది. అధ్యక్షులుగా బి. ప్రసాదరావు, ఉపాధ క్ష్యులుగా ఎం. మూర్తి, ఆర్. శంకర్, కార్యదర్శిగా కె. వందనంబాబు, జాయింట్ కార్యదర్శిగా సిహెచ్ బాజి బీరం శ్రీను, ట్రెజరర్‌గా ఎస్.కె సైదాలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ కోసం కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ప్రజాకవి యోగివేమన జయంతి..

**ఈపూరు,జనవరి19,ప్రభాతవార్త:**



ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతి మండలకేంద్రమైన ఈపూరు శాఖా గంధ్రాలయ నందు ఆదివారం ఘనంగా జరిగింది. గ్రంధాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాస్, పాఠకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి

**- రైతు సంఘం నాయకులు రాము**

**వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. అయితే నిర్ణీత మొత్తం మేరకు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని చెప్పారు. దీన్ని వ్యాపారస్తులు అవకాశంగా మార్చుకొని రైతుల నుంచి తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తారని తద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం పునరాలోచించి రైతులకు మేలు చేయాలని కోరారు.

## నేటి నుంచి ఉచిత పశు వైద్య శిబిరాలు

**వినుకొండ,జనవరి19,ప్రభాతవార్త:**



మండల పశు వైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 20 నుంచి 30వ తేది వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వినుకొండ ఏరియా వెటర్నరీ ఆసుపత్రి పశు వైద వ్యధికారి డాక్టర్ బి.సరోజినిదేవి తెలిపారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పవువులకు చికిత్స, గొర్రెలకు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## నూతన సిఎస్ఐ చర్చికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్...

**చందర్లపాడు జనవరి 19 ప్రభాతవార్త:**



తోటరావులపాడు గ్రామం నందు ఆదివారం నాడు దైవ సేవకులు, సంఘస్తులు, క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు కూటమి నేతలతో కలసి నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సిఎస్ఐ చర్చి శంకుస్థాపన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు సంఘస్తులు పాల్గొన్నారు.

## ఆహార వృధా నివారణకు స్విగ్గి, ఆర్‌హెచ్ఎ భాగస్వామ్యం

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :**

ఆహార పదార్థాల వృధా అరికట్టడానికి తాము భాగస్వామ్యం చేసుకున్నట్లు స్విగ్గి మార్కెట్‌ప్లేస్ విభాగం హెడ్ రోహిత్ కపూర్, ఆర్‌హెచ్ఎ వ్యవస్థాపకులు నీల్‌ఘోష్‌లు తెలిపారు. రెస్టారెంట్ భాగస్వాముల నుండి తక్కువ సేవలందించే కమ్యూనిటీలకు మిగులు ఆహారాన్ని పునఃపంపిణీ చేయడం ద్వారా 2030 నాటికి 50 మిలియన్ల భోజనాలు అందించే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. ఇప్పటికే 33 నగరాల్లో 2వేలకంటే ఎక్కువ బోజనాలు పునఃపంపిణీ చేసామన్నారు.

## ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే కొలికపూడి

**తిరువూరు,జనవరి 19, ప్రభాతవార్త :**



తిరువూరు పట్టణంలోని 17వార్డు సాయిరాఘవ ఎస్టేట్‌లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్వయంగా తిరుగుతూ రోడ్డులను పరిశీలించారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యేకి ఘనస్వాగతాలు పలుకగా, ప్రజల సమస్యలను ఓపిగ్గా వింటూ పరిష్కార మార్గాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ హుస్సేన్ నాళ్లా సురేంద్ర పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## 26న కేంద్ర సాహిత్య అకాడమి వేదిక సంయుక్త అధ్యర్యంలో నాటకం, స్త్రీవాదం పై సదస్సు

**యడ్లపాడు, జనవరి 19, ప్రభాతవార్త :**



కేంద్ర సాహిత్య అకాడమి మరియు వేదిక(తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళనం, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా నిర్వాహకులు) సంయుక్త అధ్యర్యంలో యడ్లపాడు గ్రామంలో ఈ నెల 26వ తేది తెలుగు నాటకం, స్త్రీవాదం అనే అంశాలపై సదస్సు నిర్వహించనున్నట్లు వేదిక అధ్యక్షలు ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని అయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో సదస్సు నిర్వహణపై తెలిపారు. అయన వివరిస్తూ తెలుగు నాటకం, మహిళలను చైతన్యం చేసే విధంగా సాహిత్యం, స్త్రీవాదం రంగాల్లో అపార అనుభవం ఉన్నవారు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడూ ప్రధాన నగరాలలోనే జరుగుతుంటాయని, అయితే దీనిని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంలో ప్రప్రథమంగా యడ్లపాడులో నిర్వహించుతున్నట్లు తెలిపారు. ప్రారంభ సభతోపాటు ఉదయం, సాయంత్రం రెండు సమావేశాలు ఉంటాయని తెలిపారు. సాహిత్య అకాడమి సభ్యుడు వల్లూరి శివప్రసాదరావు, ప్రముఖ కథా, నవల రచయిత్రి ఓల్గా, వేదిక ప్రధాన కార్యదర్శి జేవీ మోహనరావు, అంబటి మురళీకృష్ణ, పిన్నమనేని మృత్యుంజయరావు, దేవి, కందిమళ్ళ సాంబశివరావు, నిభానుపూడి సుబ్బరాజు, నల్లూరి రుక్మిణి, సీహెచ్ సుశీలమ్మ, జె కనకదుర్గ, సదస్సులో ఉపన్యాసకులుగా, పత్ర సమర్పకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వేదిక సంయుక్త కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, సభ్యులు ముత్తవరపు రామారావు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా సాగిన రాజమీనాక్షి మురళీధరన్ గాత్ర శాస్త్రీయ సంగీత కచేరి

**గుంటూరు కల్చరల్,జనవరి 19,ప్రభాతవార్త :**

స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ నిర్వహణలో జనవరి 16నుంచి 20వ తేది వరకు జరిగే సద్గురు శ్రీత్యాగరాజస్వామి 178వ ఆరాధనోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం లఘు కచేరీల్లో భాగంగా ఏం.విజయలక్ష్మీ,లంక కళ్యాణి గాత్ర యుగళం,ఆర్.ఫణితేజ,వేణుడు వై.సంపూర్ణ రాజ్యలక్ష్మీ,వేమూరి సాత్విక,సుబ్రహ్మణ్యం శ్రీకర్,అమృతవల్లి,గీతామోహన్,భారతి పవన్‌కుమార్,గోకరాజు. లక్ష్మీగాయత్రి,బొల్లవరపు రోహిత మరియు అనుజ్ఞలు తమ గాత్ర మాధుర్యంతో ఆహుతులను అలరించారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.5,00,116లు

**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :**
మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణానికి ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన భక్తులు భూరీ విరాళం అందజేశారు. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్నపనేని సుబ్బారావు - నారాయణమ్మలు రూ.5,00,116లను అందజేశారన్నారు. వారి కుమారుడు సాంబశివరావు జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి ఈ మొత్తాన్ని అందించారని తెలియజేశారు. వారికి అమ్మవారి ఆశీస్సులు వెన్నంటి ఉంటాయన్నారు. దాతలు సమర్పించే విరాళాలకు ఆదాయపుపన్ను మినహాయింపు ఉంటుందని ఈవో మాధవిదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ కార్యవర్గ సమావేశం



నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : పట్టణంలో ఆదివారం వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ క్లబ్ ప్రమాణస్వీకారం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 25 క్లబ్‌ల ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని గవర్నర్ మునగాల చిరంజీవి తెలిపారు. ముఖ్యఅతిథిగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ గార్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు. 25 క్లబ్‌లకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, రీజనల్ ఆఫీసర్స్, రీజనల్ సెక్రటరీలు ప్రమాణ స్వీకారం చేశారన్నారు. ఆయా క్లబ్‌ల ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, సమాజానికి తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## అల్జీమర్స్ లక్షణాలను గుర్తించండి : డాక్టర్ లక్ష్మిమానస



నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త : ప్రతి ఒక్క వ్యక్తిల అల్జీమర్స్ లక్షణాలను ముందుగా గుర్తించడం ద్వారా ఆ లోపాలను అధిగమించవచ్చని ప్రముఖ నరములు, మెదడు వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. లక్ష్మిమానస తెలిపారు. ఆదివారం మ్యాక్సి కేర్ సాయితిరుమల హాస్పటల్‌లో అల్జీమర్స్ లక్షణాల గురించి మాట్లాడారు. మతిమరుపు అధికంగా ఉండటం, తేదీలు, సమయాలను గుర్తించడంలో ఇబ్బంది కలుగుతుందన్నారు. మానసిక స్థితి సైతం మారుతుందన్నారు. బాగా తెలిసిన పనులు కూడా కష్టంగా ఉంటాయన్నారు. నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. వస్తువులను పోగొట్టుకుంటారని తెలిపారు. ఇటువంటి లక్షణాలు అల్జీమర్స్ వ్యాధికి సంబంధించినవిగా గుర్తించాలన్నారు. మ్యాక్సి కేర్ సాయితిరుమల హాస్పటల్‌లో ఈ వ్యాధికి సంబంధించి పూర్తి స్థాయి వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ ఎస్.లక్ష్మిమానస తెలియజేశారు.

## టెన్నీస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం



నరసరావుపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాలలో టెన్నీస్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఇన్విటేషన్ టెన్నీస్ టోర్నమెంట్‌లో విజేతలకు ఆదివారం కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు బహుమతులను ప్రధానం చేశారు. ఐదు జిల్లాల నుండి 138 మంది ప్లేయర్స్ హాజరైనట్లు తెలిపారు. టెన్నీస్ క్రీడను రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేయాలన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన కోటిరెడ్డి, సుధీర్, ప్రసాద్, శ్రీధర్ తదితరులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు.

## ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో అన్నదానం



**నరసరావుపేట, జనవరి 19 ప్రభాతవార్త :**
మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్రం కన్వీనర్ బత్తుల మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నల్లపాటి చంద్రశేఖరరావు కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జి.రామకృష్ణ, చేగు వెంకటేశ్వరరావు, జెల్లి శ్రీనివాసరావు, సుబ్బారావు, కె.ఎం.ఎల్.ప్రసాద్, బొగ్గారపు బ్రహ్మానందంలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలచే లలిత సహస్రనామ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.

## గీత జ్ఞానయజ్ఞం



**నరసరావుపేట, జనవరి 19, ప్రభాతవార్త :**
పట్టణంలో టౌన్‌హాల్లో ఆదివారం గీతాయజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. భగవద్గీత 18వ అధ్యాయనానికి సంబంధించి వివరాలను స్వామిజీలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ప్రజలలో ఆధ్యాత్మికత భావాలు విస్తృతంగా ప్రచారం అవుతాయన్నారు. గీతా సారాంశం ప్రతి ఒక్కరి జీవితంలో అనేక దశలలో ఎలా ఉండాలో తెలియజేస్తుందన్నారు. ప్రస్తుతం మానసిక ఒత్తిడిని ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్నారని, గీతా పారాయణంతో మానసిక ఇబ్బందుల నుండి బయటపడవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు డాక్టర్ రామ్‌ప్రసాద్, బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు, అయినవోలు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలి



**రాజాపాలెం, జనవరి 19 ప్రభాతవార్త :**
ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని రాజుపాలెం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్ ఆదివారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జనసేన కేంద్ర కార్యాలయ భవనంలో గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగురవేయడం ఆందోళనను కలిగిస్తుందన్నారు. అదే విధంగా పవన్‌కళ్యాణ్ పర్యటనలో జరిగిన నకిలీ ఐపిఎస్ అధికారి హల్‌చల్ చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు, జనసేన శ్రేణులకు ఇవి ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. ఇప్పటివరకు జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం పవన్‌కళ్యాణ్‌కు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని కేదారి రమేష్ కోరారు.

## హిందీ పండిట్‌కు పూలే జాతీయ అవార్డు



**రాజాపాలెం, జనవరి 19 ప్రభాతవార్త :**
జాతీయ ఉపాధ్యాయిని దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే అవార్డును రాజుపాలెం మండలానికి చెందిన హిందీ పండిట్ రంగా జ్యోతిలక్ష్మి అందుకున్నారు. ఎమ్మెల్యే కె.ఎస్.లక్ష్మణరావు ఈ అవార్డును ప్రధానం చేశారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేయడం జరిగిందన్నారు. సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని జ్యోతిలక్ష్మి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇన్నారెడ్డి, ఫాదర్ విజయ్‌పీటర్,కిరణ్,ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాలు

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 19,ప్రభాతవార్త :**
జిల్లాలోని 18మండలాల్లోని అన్ని గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు జనవరి 20నుంచి 31వ తేది వరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో నిర్వహిస్తున్నారని గుంటూరు జిల్లా పశుసంవర్ధక శాఖ, సంయుక్త సంచాలకులు తెలియజేశారు. శిబిరాల్లో ఉచిత పశు ఆరోగ్య పరీక్షలు,తేలికపాటి శస్త్ర చికిత్సలు,ఎదకు రాని,చూలు కట్టని,ఇతర గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం కొరకు ప్రతి మండలంలో 2టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రతి టీమ్‌కు ఒక పశువైద్యుడిని,పశువైద్య సహాయకుడిని,గోపాలమిత్ర, సహాయ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పశు యజమానులు వినియోగించుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఓ.నరసింహారావు తెలియజేశారు.

## నవోదయ ప్రవేశపరీక్షకు 29 మంది

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన కారంపూడి ఎంపీపీ మెయిన్ స్కూల్ నుంచి జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 23 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయురాలు కె.పుల్లమ్మ తెలిపారు. పాఠశాలలో 69 మంది 5వ తరగతి చదువుతున్న విద్యార్థులుండగా 23 మంది ప్రవేశపరీక్షకు సిద్ధపడినట్లు చెప్పారు. తరగతి ఉపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు నాయక్, లక్ష్మీకుమారి వారికి తర్ఫీదునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పోటీ పరీక్షకు బయల్దేరిన విద్యార్థులనుద్దేశించి ప్రత్యేక కార్యక్రమం జరిగింది. పాఠశాల సిబ్బంది, మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, రవికుమార్, తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## షిరిడిసాయి మందిరంలో వైభవంగా లక్ష్మీకుబేర వ్రతం

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:**



స్థానిక వీరాంజనేయ షిరిడిసాయి మందిరంలో ఆదివారం లక్ష్మీకుబేర వ్రతం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 108 మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన అర్చకులు బీటీ దిలీప్ కుమారాచార్యులు పూజలు నిర్వహించారు. వ్రత కార్యక్రమం వ్యాఖ్యాతగా సింగరుట్ల దేవస్థాన అర్చకులు మారేపల్లి వెంకటరమణాచార్యులు వ్యవహరించారు. పూజలో పాల్గొన్న మహిళలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఏచూరి శంకరరావు, కొండవీటి రంగనాథాచార్యులు, మహిళా కమిటీ అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి, ఆతుకూరి సురేష్, ఆతుకూరి గోపి, భవిరిశెట్టి రామారావు, శ్రీను, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :**



కేంద్రమంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవహేళనగా మాట్లాడారన్నారు. పార్టీ నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, జాన్‌సైదా, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, వెంకయ్య, సుబ్బారెడ్డి, రమణయ్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమిత్‌షా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అల్లర్లు సృష్టించి మతాల మధ్య, కులాల మధ్య ఘర్షణపెట్టే బిజెపి వంటి మతతత్వ పార్టీలు అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు.

## పట్టణంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

**నరసరావుపేట క్రైం, జనవరి 19 ప్రభాతవార్త :**



పట్టణంలోని వరవకట్టలో ఆదివారం వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పోలీసులు పరిశీలించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరించామన్నారు. కొత్త వ్యక్తులు, అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు సంబంధించి సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వాహనాలకు సరైన పత్రాలను చూపకపోతే స్వాధీనం చేసుకుంటామని సి .ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు కిషోర్, అరుణారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా గ్రాండ్ మ్యూజికల్ నైట్

**గుంటూరు కల్చరల్,జనవరి 19,ప్రభాతవార్త :**






స్థానిక ఇన్నర్‌రింగురోడ్డులోని ఆర్టీవో కార్యాలయం దగ్గర శిల్పారామంలో సంగీత ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రాండ్ మ్యూజికల్ నైట్ ప్రేక్షకులను అలరింపచేసింది. సభకు నిర్వాహకులు ఎస్.వెంకట్ అధ్యక్షత వహించారు. అతిథులుగా ఇస్రో,నాసా మాజీ శాస్త్రవేత్త చందు సాంబశివరావు,ఏపి పోలీస్ సిఐడి గోలి లక్ష్మయ్య,కన్నా విద్యాసంస్థ అధినేత డాక్టర్ కన్నా మాస్టారు,సామాజిక కార్యకర్త అమానుల్లాఖాన్ తదితరులు పాల్గొని ప్రముఖ మృదంగ విద్వాంసులు తిరునగరం ప్రభాకర్ రావు, ప్రముఖ సంగీత విద్వాంసులు తిరునగరం శ్రీహరిబాబులను ఘనంగా సత్కరించారు. సభానంతరం జరిగిన సినీసంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖగాయనీ మున్ని ఆధ్వర్యంలో గాయనీ గాయకులు రసూల్ బాబు,బాబురావు, సుబ్రహ్మణ్యం, మోహన్,సన,జరీనాలు తమ గాత్రధారణలో అలనాటి మేటి హిందీ,తెలుగు చిత్రాల్లోని ఆణిముత్యాల వంటి గీతాలను ఆలాపించి ప్రేక్షకులకు శ్రవణానందం కలిగించారు. కార్యక్రమానికి డాక్టర్ అశోక్ ఆనంద్ కొప్పుల వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కీబోర్డుపై రవి,మీరా ప్యాడ్స్ పై రమణ,తబలపై బాలాజి,వాసు.జాజ్‌పై మనోజ్ చక్కటి వాయిద్య సహకారం అందించారు.

## జిల్లా రెవెన్యూ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఒంగోలులోని స్థానిక రెవెన్యూ భవన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులుగా పిన్నిక మధుసూదన్‌రావు, కార్యదర్శిగా ఆర్ వాసుదేవరావు, ట్రెజరర్‌గా ఊతకోలు శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులుగా వి కిరణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా ఏవి రవిశంకర్, జి రజనికుమారి, ఎన్‌విబి రాజేష్, కె కాశయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామశర్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా ఎస్ రామ్ నారాయణరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా కె కిషోర్ కుమార్, కె అశోక్, బివి సుబ్బారావు, శాంతి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా జె శ్రీనాథ్, ఎస్‌కె షాజహాన్, డి వెంకటేశ్వరరావు, యం గోపి, ప్రశాంత్‌నాయుడు, మాధవరావు, చైతన్యప్రకాష్‌లు ఎన్నికైయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని సిహెచ్ సురేష్‌బాబు, ఎస్‌కె మహబూబ్‌బాషా, పెంచల్‌రెడ్డిలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో కలెక్టరేట్ యూనిట్, ఒంగోలు, కనిగిరి, మార్కాపురం యూనిట్లు కార్యవర్గసభ్యులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులు ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.



## అంగన్‌వాడీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం: సీడీపీఓ సరళ



మాచర్ల, జనవరి 19 ప్రభాతవార్త: అంగన్‌వాడీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం సీడీపీఓ సరళ అన్నారు. పట్టణంలోని 18వ వార్డులోని అంగన్‌వాడీ కార్యకర్త కుమారి అయిదు రోజులక్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా సీడీపీఓ సరళ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన కుమారి కుటుంబానికి అండగా తోటి అంగన్‌వాడీ టీచర్లందరూ ఉన్నారని నిరూపిస్తూ రూ.30 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇదేవిధంగా ఐక్యంగా ఉంటూ ఒకరి బాధను మరొకరు పంచుకుంటూ, సహాయం చేసే దృక్పథాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**రెంటచింతల, జనవరి 19 ప్రభాతవార్త:**





ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన రెంటచింతల రైల్వేస్టేషన్‌లో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మండల పరిధిలోని పాలువాయి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు (49) సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చిన తన ఇద్దరు పిల్లలతో ఉల్లాసంగా గడిపాడు. పిల్లల సెలవులు ముగియనున్న క్రమంలో కూతురితో గుంటూరు వెళ్లేందుకు ఆదివారం పాలువాయి నుంచి ఆటోలో రెంటచింతల రైల్వేస్టేషన్ చేరుకున్నారు. గుంటూరు వైపు బయలుదేరే రైలు స్టేషన్ చేరుకోగానే కిక్కిరిసిన బోగీలోకి వారు ఎక్కగా, జారిన పాదరక్ష తీసుకునే క్రమంలో ఏడుకొండలు ప్రమాదవశాత్తు కదులుతున్న రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుడు గ్రామంలో ముఠామేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య పద్మ, బీటెక్ చదువుతున్న కుమారుడు శ్యామ్, ఇంటర్ చదువుతున్న కూతురు స్రవంతి ఉన్నారు. పండుగను పురస్కరించుకుని భార్య బిడ్డలతో ఇంట సంక్రాంతి సందడి చేసిన కుటుంబంలో ఇంటిదిక్కు ఏడుకొండలు దుర్మరణంతో విషాదం చోటు చేసుకుంది. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై వెంకట్రామయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వెల్దుర్తి మండలంలో ఎస్పీ పర్యటన

**వెల్దుర్తి, జనవరి 19 ప్రభాతవార్త:**
పల్నాడు జిల్లాలో సమస్యాత్మక ప్రాంతమైన వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు పర్యటించారు. వెల్దుర్తి మండలంలోని మారుమూల గ్రామమైన కొత్తపుల్లారెడ్డి గ్రామాన్ని ఎస్పీ సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న పోలీసు పికెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గొడవలకు, కొట్లాటలకు దూరంగా ఉంటేనే ప్రశాంతత సాధ్యమన్నారు. పోలీసులు శాంతి భద్రతల కోసం కృషి చేస్తారన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాషా, వెల్దుర్తి ఎస్సై సమందర్‌వలి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి విజేతలు మరింత ఉన్నతంగా రాణించాలి

### - గణేష్ యూత్ వీరవల్లి మురళి



తెనాలి, జనవరి 19 (ప్రభాతవార్త) : ఎపి స్టేట్ కిడ్స్ ఛాంపియన్ పోటీలలో కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి క్రీడాకారులు విభిన్న పథకాలు సాధించడం అభినందనీయమని, రెట్టించిన ఉత్సాహంతో మరింతగా తైక్వాండో, క్రీడలో రాణించాలని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి విజేతలను అభినందించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో బోధిధర్మ తైక్వాండో అకాడమీ, రాష్ట్ర తైక్వాండో అకాడమీ సంయుక్తంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 11,12తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో 10 జిల్లాలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు పాల్గొనగా గుంటూరు జిల్లా తెనాలి బోస్‌రోడ్డులోని కేఎస్ఆర్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు 24మంది పోటీలలో పాల్గొని తమదైన ప్రతిభ కనబరిచి 10బంగారు పతకాలు, 9వెండి పథకాలు, 5 కాంశ్య పథకాలు సాధించిన సందర్భంగా ఆదివారం కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి కార్యాలయంలో విజేతల అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, అంగలకుదురు గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణములు ఆత్మీయ అతిథులుగా పాల్గొని విజేతలను తీర్చిదిద్దిన అకాడమీ నిర్వాహకులను అభినందించారు. అకాడమి నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యక్రమంలో విజేతలందరూ రెట్టించిన ఉత్సాహంతో మరికొన్ని పోటీలలో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అలరించిన త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం


**తెనాలి, జనవరి 19 (ప్రభాతవార్త) :**



సమాజంలో ఆధ్యాత్మిక వికాసమే లక్ష్యంగా శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని విభిన్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామని ట్రస్టు అధ్యక్షులు ఆర్.వి.కిరణ్ పేర్కొన్నారు. స్థానిక షరాఫ్ బజారులో వేంచేసియున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపము నందు ఆదివారం శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాన్ని విశేషంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీ శారద సంగీత ఆలయం ద్వారా శాస్త్రీయ సంగీతంలో ఎందరో శిష్యులను తీర్చిదిద్దుతున్న గౌరావజుల ఆంజనేయ శాస్త్రి తమ శిష్యులతో త్యాగరాజ స్వామి పంచరత్న కీర్తనలను రసరమ్యంగా రాగతాళ యుక్తంగా ఆలపించి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ఓలలాడించారు. పంచరత్న కీర్తనలలో ప్రతి కీర్తన ఓ విశిష్టతను చాటుతుంది. శ్రీరామచంద్రుల వారిని త్యాగరాజ స్వామి భక్తి మీర కూర్చిన కీర్తనలలో పంచరత్న కీర్తనలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. రెండు దశాబ్దాల తర్వాత పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన త్యాగరాజ ఆరాధన ఉత్సవం భక్తులను, శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. త్యాగరాజ ఆరాధన అనంతరం వాగ్గేయకారులను, శ్రీ వికనస శ్రీనివాస ట్రస్ట్ నిర్వాహకులు సముచిత రీతిన సత్కరించారు. కార్యక్రమంలో ఆర్.వి.కిరణ్‌కుమార్, ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్.బి.శివ, ఆలయ కార్య నిర్వాహణ అధికారి అవుతు శ్రీనివాసరెడ్డి, మూర్తి, అనురాధ, తదితర భక్తులు పాల్గొన్నారు.

## మా ఎపిలో గుర్తింపు కార్డులు జారీ

**తెనాలి, జనవరి 19 (ప్రభాతవార్త)**



స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24విభాగాల యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఆయా విభాగాలకు చెందిన సినీ రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను జారీ చేసినట్లుగా సంస్థ వ్యవస్థాపకులు సినీ దర్శకులు దిలీప్‌రాజా తెలిపారు. గతంలో ఏ శాఖలో ఎవరి దగ్గర పని చేశారో, ఆయా రంగాల సాంకేతిక నిపుణులు ఇచ్చిన అనుభవం సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు కార్డులను అందజేసినట్లుగా ఆయన పాత్రికేయులకు వివరాలు తెలియజేశారు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రకు చెందిన వివిధ శాఖల్లో పని చేస్తున్న సినీ కార్మికుల అభ్యర్థన మేరకు మా ఏపి గుర్తింపు కార్డులను జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. పట్టణానికి చెందిన బోటిక్ సెంటర్ యజమాని పట్నాల పార్వతిని కాస్ట్యూమ్ డిజైనర్‌గా సినీ రంగానికి పరిచయం చేసినట్లు దిలీప్‌రాజా తెలిపారు.

## జంగయ్య మృతి బాధాకరం

**కారంపూడి, జనవరి 19 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈదుర జంగయ్య మృతి బాధాకరమని కారంపూడి మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. కారంపూడి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జంగయ్య పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జంగయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఏప్రిల్‌లో సుందరయ్య కళానిలయ జాతీయ స్థాయి నాటికల పోటీలు

**యడ్లపాడు, జనవరి 19, ప్రభాతవార్త :**



పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం జాతీయ స్థాయి అహ్వాన నాటికల పోటీలు ఈ ఏడాది ఏప్రిల్ 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. అదివారం అయన నివాసంలో పాత్రికేయుల సమావేశంలో వివరిస్తూ పుచ్చలపల్లి సుందరయ్య పేరిట ప్రతిసంవత్సరం యడ్లపాడులో పండుగ వాతావరణంలో నిర్వహించడం దశాబ్దాల నుంచి అనవాయితీగా వస్తుందన్నారు. ఏప్రిల్ మాసంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పోటీల నిర్వహణ ప్రతిసారీ విభిన్న తరహాలో నిర్వహించాలనే సంకల్పంతో కమిటీ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. త్వరలోనే నాటికల స్క్రూట్నీలు చేసి ఉత్తమోత్తమ వాటిని వేదికపై ప్రదర్శించేలా చర్యలు తీసుకుంట్నూమన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ముత్తవరపు రామరావు, పోపూరి నాగేశ్వరరావు ఉన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పిఎమ్ కృషి మరవలేనిది

**యడ్లపాడు, జనవరి 19, ప్రభాతవార్త :**



అం ధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా సాయం అందిసూత్తున్న ప్రధాన మంత్రి నరేద్రమోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు మరియు కార్మిక కర్షకులకు అందిసస్తున్నది కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనత పార్టీ విధివాదానాలని ప్రజలకు తెలియాజేయాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమాలు నిర్వహించుతున్నామని మండల అధ్యక్షులు టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు వేగేసిన అంజిరాజు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని వాస్తవికత లేదని చెప్పటానికి విశాక ఉక్కు పూర్వ వైభవానికి నిధులు కేటాయించటం జరిగిందన్నారు. రైతులకు అర్థిక సహాయం పెచ్చటం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో దాట్ల వెంకటేశ్వరరాజు అయిలవరపు రామారావు, బందెల శ్రీనివాసరావు, చక్క అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శివప్రియనగర్‌లో గ్యాస్ సిలెండర్ పేలి ఇల్లు ధ్వంసం

**నాదెండ్ల,జనవరి19,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గణపవరం గ్రామ సమీపంలో ఉన్న శివప్రియ నగర్‌నందు విధ్యాధరి బోర్‌వెల్స్ కార్యాలయంలో ఆదివారం వంటచేస్తుండగా

సిలెండర్‌పేలి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బోర్‌వెల్స్ కార్యాలయ యజమాని కె అనంతయ్య తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5గంటల సమయంలో కార్యాలయంలో కూలీలు వంటచేస్తుండగా గ్యాస్‌సిలెండర్ రెగ్యులేటర్ వద్ద గ్యాస్ లీకై మంటలు అంటుకున్నాయి. ఈ సంఘటలో గ్యాస్ సిలెండర్ పేలిపోయింది. ఆ ధాటికి కార్యాలయ గది, గదిలో ఉన్న వస్తువులు, వంటసామాగ్రి కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న చిలకలూరిపేట అగ్నిమాపక అధికారి కిరణ్‌కుమార్ రెడ్డి, ఎల్‌ఎఫ్ వెంకయ్య, సిబ్బంది రాము, పూర్ణచంద్రరావు, కెఎల్‌ఎన్ రాజు అక్కడకు చేరుకొని మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు.

## తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### - పశ్చిమ నియోజకవర్గంలో భారీగా అన్నదాన,సేవా కార్యక్రమాలు

**గుంటూరు క్రైమ్,జనవరి 19,ప్రభాతవార్త :**





తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని ఆయన స్వర్గస్తులై 29ఏళ్ళు అయినా కూడా వాడవాడలా ఆయన్ను స్మరించుకుంటూ పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామంటే ఎన్టీఆర్ వ్యక్తికాదని, ఆయన ఓ యుగపురుషుడు అని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పశ్చిమలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్‌వర్ధంతి కార్య క్రమాలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. భారీగా అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, విగ్రహావిష్కరణలు జరిగాయి.

## ప్రముఖులకు ఎన్టీఆర్ ఆత్మీయ పురస్కారం

**గుంటూరు కల్చరల్,జనవరి 19,ప్రభాతవార్త :**





స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక పై కెఆర్కె ఈవెంట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాపరిషత్ 20వ నాటకోత్సవాల సందర్భంగా ప్రముఖులకు ఎన్టీఆర్ ఆత్మీయ



పురస్కార సభ జరిగింది. సభకు పరిషత్ కన్వీనర్ రామకృష్ణప్రసాద్ కాట్రగడ్డ అధ్యక్షత వహించారు. అతిథులుగా విద్యాసంస్థల డైరెక్టర్ పివి శంకర్రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సంస్థ సభ్యులు వేములపల్లి విశాల్, బొప్పన నరసిం



హారావు, జి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొని ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ వైస్ చైర్మన్ కాట్రగడ్డ ప్రసాద్, కన్వీనర్ అట్లూరి నారాయణరావు లను ఎన్టీఆర్ ఆత్మీయ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. నవనాటక సహృదయ ద్రోణాదుల వారు అద్దేపల్లి భరత్‌కుమార్ రచనకు, డి.మహేంద్ర దర్శకత్వం వహించిన పర్ణ ప్రేమ్ హోం నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## ప్రజల గుండె చప్పుడు వేమన కవిత్వం

**యడ్లపాడు, జనవరి 19, ప్రభాతవార్త**



తెలుగు జాతి సంస్కృతి ఉన్నతకాలం వేమన పద్యం మారుమోగుతుందని, ప్రజల గుండె చప్పుడు మహాకవి వేమన పద్యవైభవమని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ దీవి నరసింహదీక్షిత్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు కోటలో ఉన్న వేమన మండపం వద్ద పల్నాడు అటవీశాఖ మరియు కొండవీడు హెరిటేజ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వేమన జయంతి వేడుకలలో విశిష్ఠ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసంసమాజ నిర్మాణం కోసం సమతాభావన కోసం అసలైన అక్షరతత్త్వబోధన కోసం ఆటవెలదిని ఈటెగా విసిరిన ధిట్ట వేమనఅని, ఆయన చెప్పిన ప్రతిపద్యం తెలుగు సాహిత్యవైభవాన్ని ప్రపంచవేదిక పై చాటుతుందన్నారు. కొండవీడు హెరిటేజ్ సొసైటీ సంయోజకులు కల్లి శివారెడ్డి తొలుత సభకు స్వాగతం పలుకుతూ వేమన వంటి కవి లేదని అన్నారు. మరో అతిథి శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ వేమన వెలుగులో ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత సిపి బ్రౌన్‌కి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పిఎమ్ శ్రీ పాఠశాల విద్యార్థులు అలపించిన వేమన పద్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

## పవన్‌కళ్యాణ్ పోరాటంతోనే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆగింది : గాదె

**గుంటూరు తూర్పు, (కార్పోరేషన్) జనవరి 19 ప్రభాతవార్త :**



ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పోరాటంతోనే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆగిందని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు అన్నారు. ఆదివారం లాడ్జి సెంటర్‌లో జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విశాఖ పరిశ్రమ కేవలం పరిశ్రమ కాదని ఆంధ్రులు ఎంతో పోరాటం, త్యాగాలు చేసి సాధించుకున్నదని ఆంధ్రులకు, వారి మనోభావాలకు సంబంధించిన విషయం అని అన్నారు. ఆంధ్రుల మనోభావాలను గౌరవించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,440 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. గుంటూరు జిల్లా జనసేన పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి గుంటూరు జిల్లాకు ప్రత్యేక అనుబంధం ఉందని, విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమంలో గుంటూరు జిల్లాకు చెందిన టి.అమృతరావు కీలకపాత్ర పోషించారని, వారు జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ రోజున వారి కృషి, త్యాగం నిర్వీర్యం కాకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ త్యాగాన్ని నిలబెట్టారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు వలన స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి వెళ్లిందని, అలా నష్టాల్లోకి వెళ్ళిన స్టీల్ ప్లాంట్‌ని లాభాలు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే అందులో ఉండే భూములను కొట్టివేయొచ్చని గత ప్రభుత్వం పన్నాగం పన్నిందన్నారు. కాలనీ మొదటి నుండి పవన్ కళ్యాణ్ స్లీట్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళి ప్రైవేటీకరణను ఆపడంతో పవన్‌కళ్యాణ్ కృషి ఎనలేనిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికార కుళాయిల తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి : కమిషనర్

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 19 ప్రభాతవార్త :**



నగరంలో వార్డు సచివాలయాల వారీగా అనధికార కుళాయిల తొలగింపుపై ఇంజనీరింగ్, రెవిన్యూ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం కమిషనర్ శ్రీనివాసులు శ్యామలానగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, బ్రాడీపేట, లక్ష్మీపురం, పెద్దపలకలూరు రోడ్డు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను, గుజ్జనగుండ్ల సెంటర్‌లో వెండింగ్ జోన్ ప్రతిపాదిత ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్యామలానగర్‌లో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌కు అనధికారికంగా మున్సిపల్ ట్యాప్‌లు ఉండటం గమనించి, సంబంధిత పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి తక్షణం డిస్ కనెక్షన్ చేయాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకి ముందే గతంలో ఉండే హౌస్ ట్యాప్ కనెక్షన్‌ని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. బహుళ అంతస్తు భవనాల్లో ఫ్లాట్ల వారీగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వేచి ఉండకుండా ఆస్తి పన్ను విధించాలని అడ్మిన్ కార్యదర్శులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. అలాగే భవనాల ర్యాంప్‌లు రోడ్ల మీదకు రాకుండా, బహుళ అంతస్తు భవనాలు డ్రైవ్‌ని అవుట్ ఫాల్ డ్రైవ్ వరకు కనెక్ట్ చేయాలన్నారు. అలాగే నివాస ప్రాంతాల్లో గేదెల డైరీ ఏర్పాటు చేసి, వ్యర్థాలను డ్రైన్‌లోకి వదులుతున్న వారికి నోటీసులు జారీ చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ని ఆదేశించారు. పలు ప్రదేశాల్లో డ్రైన్లను శుభ్రం చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రతి రోజు మధ్యాహ్న సమయంలో గ్యాంగ్ వర్క్ ద్వారా కాల్వలు శుభ్రం చేయాలని, డెబ్రిస్‌ని ప్రత్యేకంగా ట్రాక్టర్లను తీసుకొని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, వెంకటేశ్వరరావు, డిఈఈలు రమేష్‌బాబు, శ్రీనివాసరావు, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీత్యాగరాజ స్వామి ఉంచవృత్తి పంచరత్నసేవ

**గుంటూరు కల్చరల్,జనవరి 19,ప్రభాతవార్త :**



స్థానిక లక్ష్మీ మ్రపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ నిర్వహణలో జనవరి 16 నుంచి 20వ తేది వరకు సద్గురు శ్రీ త్యాగరాజస్వామి 178వ ఆరాధనోత్సవాల్లో భాగంగా శ్రీకాంత్ బృందంచే మంగళ వాయిద్యంతో ప్రారంభమై నాయి. త్యాగరాజ స్వామిని సంగీత కళాకారులు ఆకర్షణీయంగా అలంకరించి ద్విభాషా హరికథ కులు తుర్లపాటి శంభయాచారి భాగవతార్ త్యాగరాజస్వామి వేషధారణలో పురవీధుల్లో త్యాగరాజ కీర్తనలను ఆలాపిస్తూ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం చెన్నై కళాకారులు మోహన్ సంతానం స్థానిక కళాకారులు, వాయ్యిద కళాకారులు అందరూకలసి పంచరత్న కీర్తనలను ఆలాపించారు. మూలవిరాట్ త్యాగరాజస్వామికి విశేషాభిషేకార్చనలు జరిగాయి. అనంతరం ప్రముఖ ద్విభాషా హరి కథకులు తుర్లపాటి శంభయాచారి భాగవతార్ సౌజన్యంతో భోజన ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం ప్రధాన కచేరీల్లో భాగంగా మోహనసంతానం, శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరి గింది. వీరికి వయోలిన్‌పై పప్పుజ్ఞాన్‌దేవ్ చెన్నై, మృదంగంపై సద్గురు చరణ్, విజయవాడ, ఎస్.హను మంతరావు తాడేపల్లిగూడెం వారుచక్కటి వాయిద్య సహకారాన్ని అందించారుఈ సందర్భంగా కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రాజమీనాక్షి మురళీధరన్, బెంగళూరు గాత్రి కచేరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ పర్యవేక్షణలో కళాకారులకు సత్కారం జరిగింది.

## సామాజిక విప్లవకారుడు,సంఘ సంస్కర్త,ప్రజా కవి యోగి వేమన

**గుంటూరు విద్య,జనవరి 19,ప్రభాతవార్త :**



ఆనాటి సమాజంలోని అపచారములను మూఢనమ్మకాలను ఎత్తి చూపి తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచిన అభ్యుదయ వాది, ప్రజాకవి, సంఘసంస్కర్త, నిజాన్ని మన ముందు ప్రతిబింబించిన హేతువాది, సామాజిక విప్లవకారుడు యోగివేమ అని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిరల్ గేరా మోహనరావు పేర్కొన్నారు. ప్రజాకవి యోగివేమన జయంతి సందర్భంగా శాఖ గ్రంథాలయం, నందు వేమన జయంతిని గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ మోహనరావు మాట్లాడుతూ పండిత లోకానికి పరిమితమైన వేదాంతాన్ని పామరులకు కూడా అర్థమయ్యే రీతిలో సరళమైన పదాలతో, స్వచ్ఛమైన అచ్చమైన తెనె లాంటి తేట తెలుగు పద్యాలతో వివరించిన మహానుభావుడు వేమన అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషినితోపాటు కొలగాని మంజుల, శివయ్య, వీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ఫోటోగ్రాఫర్ సునీల్‌కుమార్‌కు బెస్ట్ ఇమేజ్ అవార్డు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 19,ప్రభాతవార్త :**



అమరావతి ఫెస్టివల్స్ సొసైటీ నిర్వహించిన ఫోటోగ్రఫీ-2025 పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫోటోగ్రాఫర్ గుత్తా సునీల్‌కుమార్‌కు బెస్ట్ ఇమేజ్ అవార్డు లభించింది. ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో సునీల్ తీసిన యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్ ఫోటోకు అవార్డు రావడం జరిగింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అమరావతి ఫెస్టివల్స సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పట్టాభిరామయ్య సునీల్‌కుమార్‌కు పతకం, ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఫోటో కాంటెస్ట్ చైర్మన్ డాక్టర్ జి.సురేంద్ర మాట్లాడుతూ ఈ అవార్డులు ఫోటోగ్రాఫర్లకు ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఫోటో కాంటెస్ట్ కోఆర్డినేటర్ టి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 58మంది ఫోటోగ్రాఫర్లు రెండు చొప్పున 116ఫోటోలు పంపారని వాటిలో ఉత్తమమైన 20చిత్రాలను ఎంపిక చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్, జల ఉద్యమ నాయకుడు అక్కినేని భవాని ప్రసాద్, కామ్రేడ్ జిఆర్‌కె, పోలవరపు సాంస్కృతిక సమితి ప్రతినిధి గోళ్ళ నారాయణరావు పాల్గొన్నారు.

## నేడు డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం



గుంటూరు కార్పోరేషన్, జనవరి 19 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23వతేదీ సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టం) కార్యక్రమం ద్వారా నగర ప్రజలు ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామన్నారు. ఫిర్యాదులను : 0863-2224202 కు తెలిపాలన్నారు.

## ద్విచక్రవాహనం,ట్రాక్టర్ ఢీ - ఒకరు మృతి

**పిట్టలవానిపాలెం, జనవరి 19, ప్రభాతవార్త:**



ద్విచక్రవాహనం, ట్రాక్టర్ ఢీ కొనడంతో యవకుడు మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని భవనవారిపాలెం గ్రామంలో అదివారం చోటు చేసుకుంది. చందోలు ఎస్ఐ ఆర్ స్వామి శ్రీనివాస్ కధనం మేరకు మండల పరిదిలోని భవనవారిపాలెంకు చెందిన కొండవీటి వెంకటప్రసాద్ ద్విచక్రవాహనం(టివిఎస్‌ఎక్స్ ఎల్) పై చందోలు బండ్లమ్మ తల్లి గుడి నుంచి ఇంటికి వెలుతున్నాడు. అదే మార్గంలో వెలుతున్న ట్రాక్టర్ కు తగిలి కింద పడిపోయాడు అసమయంలో మృతుని తలపై నుంచి ట్రాక్టర్ వెనుక చక్రం తలపై నుంచి వెల్లడంతో తల పగిలి అక్కడి కక్కడే మృతి చెందాడన్నారు. మృతుడు వెంకటప్రసాద్‌కు బార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న చందోలు ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. మృతుని బార్యఇచ్చిన పిర్యాదు మేరకు ఎ స్ఐ సాయి శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోటో గ్రాఫర్ నాగరాజుకు బెస్ట్ ఇమేజ్ అవార్డు

**బాపట్ల, జనవరి 9, ప్రభాతవార్త:**



బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన పివిఎస్ నాగరాజుకు బెస్ట్ ఇమేజ్ అవార్డు దక్కింది. ఈ మేరకు అవార్డు అందుకున్న నాగరాజుకు బాపట్ల ప్రముఖ ఫోటో గ్రాపర్స్ అదివారం ఆయనకు అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత నాగరాజు మాట్లాడుతూ అమరావతి ఫోటో పెస్టివల్ 2025 అమరావతి అభివృద్ధి అన్న అంశంపై ఫోటోగ్రఫీ ఫోటీలను అమరావతి పెస్టివల్ సోసైటీ అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ అకాడమి ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించారన్నారు. ఈ పోటీలలో తాను తీసిన ఫోటోకు బెస్ట్ ఫోటోగ్రాఫర్ అవార్డుతో పాటు బంగారు పధకం లబించిందన్నారు. ఈ ఆవార్డునువిజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఈ నెల 18వ తేదిన జరిగిన అవార్డు పంక్షన్‌లో పెస్టివల్ సోసైటీ చైర్మన్ కె.పట్టాభిరామయ్య ,ఫోటో కాంటెస్ట్ చైర్మన్ జి.సురేంద్ర చేతులు మీదుగా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐపిసి డిజిటల్ ఫోటో జర్నలిజం విభాగం చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి, గోళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 50 సంవత్సరాలుగా ప్రగతి నర్సింగహోం సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి


**చిలకలూరిపేట, జనవరి 19,ప్రభాతవార్త:**



పట్టణంలోని పోలీస్‌స్టేషన్ రోడ్‌లో ఉన్న ప్రగతి నర్సింగ్‌హోం స్థాపించి 50సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా ఆదివారం వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని నర్సింగ్‌హోం వ్యవస్థాపకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, డాక్టర్ హేమంతి దేవిలను సత్కరించారు. అదేవిధంగా వారి కుమారుడైన డాక్టర్ కొల్లా అమర్ దంపతులను కూడా ప్రత్తిపాటి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పట్టణంలో వైద్యసేవలు అంతగా విస్తరించని రోజులలో డాక్టర కొల్లా రాజమోహన్ దంపతుల ఆధ్వర్యంలో ప్రగతి నర్సింగ్‌హోం స్థాపించి దానిద్వారా పేద ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. చిన్నపిల్లలకు వైద్యం, అత్యవసర చికిత్సలకు ఈ ఆసుపత్రి కేంద్రంగా ఉండేదని అన్నారు. ఆ రోజులలోనే అన్ని సదుపాయాలతో కూడిన మెరుగైన వైద్యం ప్రజలకు వారందించారని వివరించారు. ఆ దంపతుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆసుపత్రి భాద్యతలు స్వీకరించిన డాక్టర్ కొల్లా అమర్, డాక్టర్ భాగ్యమాల ఆధ్వర్యంలో నేడు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ముఖ్యంగా కరోనా సమయంలో వారు ప్రజలకు అందించిన సేవలకు ప్రభుత్వం ప్రశంసలు అందించిందని వివరించారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు సమద్‌ఖాన్, కక్కెర నాగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌లు పాల్గొన్నారు.

## ప్రగతి నర్సింగ్‌హోం ద్వారా డాక్టర్ రాజమోహన్ దంపతులు సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటటౌన్,జనవరి19,ప్రభాతవార్త :**



పట్టణంలో 50 సంవత్సరాల క్రితం డాక్టర్ కొల్లా రాజమోహన్ దంపతులచే స్థాపించబడిన ప్రగతి నర్సింగ్‌హోం ద్వారా వారు పేద ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ అన్నారు. అదే విధంగా తల్లిదండ్రుల అడుగు జాడలలో నడుస్తూ తండ్రికి మించిన తనయుడిగా పేద ప్రజలను అక్కున చేర్చుకొని వారికి అవసరమైన వైద్యాన్ని అన్నివేళలా అందిస్తున్న డాక్టర్ కొల్లా అమర్, డాక్టర్ కొల్లా భాగ్యమాలలను రాజశేఖర్ సత్కరించి అభినందించారు. రాజశేఖర్‌తో పాటు గేరా లింకన్, సాతులూరి కోటి, జమీర్, కోటేశ్వర రావు, హనుమంతురావు, నరేంద్రరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శరత్‌చంద్, హమద్, శ్యాం, దాసు, జిలాని, మహబుల్లా, దేవరకొండ గోపి, బిస్కెట్‌బాబు, విజయ్ యాదవ్‌లు పాల్గొని అభినందనలు తెలియచేశారు.

## చిలకలూరిపేటలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎపి కల్చరల్ అకాడమీ చైర్మన్ పొడపాటి తేజస్విని

**చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త:**





చిలకలూరిపేట ప్రాంతంలో పలు కార్యక్రమాలలో రాష్ట్ర కల్చరల్ అకాడమీ చైర్మన్ పొడపాటి తేజస్విని పాల్గొన్నారు. తొలుతగా బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో పొడపాటి తేజస్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి సోంబాబు, ఈదర వెంకట్రావు, గుంటు కోటేశ్వరరావులు స్వాగతం పలికి అనంతరం వారిచే దేవాలయంలో పూజలు చేయించారు. వారికి స్వామివారి చిత్రపటాన్ని దేవాలయ అర్చకులు బహుకరించారు. అనంతరం అనంతవరంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకపోటీల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాపరిషత్ నిర్వాహకులు రాష్ట్ర కల్చరల్ అకాడమీ చైర్మన్ పి తేజస్విని దంపతులను వేదికపై ఘనంగా సత్కరించారు. అనంతరం నాటక, నాటిక పోటీలను పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కల్చరల్ సంస్థ వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబులతో కలసి తిలకించారు.

## కొండవీటి కళా ప్రాభవాన్ని పునరుజ్జీవింపచేయడమే మా లక్ష్యం : స్నేహ నాట్య అకాడమీ చైర్మన్ డాక్టర్ పి ప్రతిమ

**చిలకలూరిపేట,జనవరి19,ప్రభాతవార్త:**



తెలుగునేలమీద కళావైభవ, ప్రాభవాలు విరాజిల్లిన కొండవీడు కీర్తిని వ్యాపింప చేయడమే లక్ష్యంగా చిలకలూరిపేటలో త్వరలో భరతనాట్య కళాశాలను స్థాపించబోతున్నామని స్నేహ నాట్య అకాడమీ చైర్మన్ డాక్టర్ పువ్వాడ ప్రతిమ తెలిపారు. ఆదివారం పలు దేవాలయాలలో తన శిష్యబృందంచే రెండు గంటలపాటు కొండవీటి కళాప్రాభవం గురించి నాట్య కళారూపాలను ప్రదర్శించారు. అద్భుతమైన గానం, విశిష్టమైన నాట్యంతో భక్తులు, కళాభిమానులు ఈ నాట్య ప్రదర్శనను తిలకించి ఆనంద పరవశం చెందారు. చివరగా ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ప్రదర్శించిన కొండవీటి కళావైభవాన్ని చూసిన కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ ఎవి సురేష్‌కుమార్, కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, కోశాధికారి యం రాజు, సభ్యులు రాచమల్లు సూర్యారావు, కొప్పురావూరి నాగేశ్వరరావు, కెవిఎస్ కృష్ణుడు, పి వెంకటసత్యనారాయణ, సామా శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు, టిడిపి కౌన్సిలర్ కొత్త కుమారి, సామా లలిత, విశ్రాంత ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణ, టిడిపి పట్టణ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, మాజీ కౌన్సిలర్ షేక్ కరిమూన్, కె అశోక్‌రాయుడు, కె స్వప్నకుమార్ తదితరులు ఈ బృందాన్ని అభినందించారు. అదేవిధంగా వివిధ దేవస్థానాలకు సంబంధించి పూజారులు, ఈ బృందానికి అభినందనలు తెలియచేశారు.

20-1Pg5.qxd:20-1Pg5.qxd 01/01/01 8:15 AM Page 1



# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభమేళా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల వర్గాలప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాలప్రజలు ప్రయాగరాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభమేళాకు పెద్దసంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సాంప్రదా యాలను తెలుసుకున్నపుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచదేశాలనుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మహాకుంభ్‌మేళా అన్ని ప్రాంతాలు, అన్నివర్గాలప్రజలను ఒకేవేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. మనసులో మాట పేరుతో ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. అయితే ఈనెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్రదినోత్సవం కావడంతో మూడో ఆదివారం మన్‌కీబాత్ 118వ ఎపిసోడ్‌ను ప్రసారం చేసారు. ఈ గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమైనదని, ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలుపూర్తవుతుందని మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగపరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టంచేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతంచేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. దీనితో స్టార్టప్ ఇండియా రూపు దిద్దుకుంటున్నదని సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని దేశాభి వృద్ధిలో మహిళలు కీలకపాత్రపోషిస్తున్నారని వెల్లడించారు. నేటి ఆధునిక భారత్‌యువత తమ అభివృద్ధిగురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషిచేస్తుందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన స్టార్టప్ సంస్థ ద్వారా నిరాశ్రయులకు సాయంచేస్తున్నాడని ప్రశంసించారు. ఈనెల 25వ తేదీ జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సంఘం ఎన్నికలప్రక్రి యను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టం చేస్తున్నదన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అయోధ్య రామ మందిరం వార్షికోత్సవంపై మాట్లాడిన మోడీ ఇది ఎంతో పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.



## అమలులోకి 'గాజా' శాంతి ఒప్పందం..
### చివరి వరకు ఇజ్రాయెల్ దాడులు!

**జెరూసలేం, జనవరి 19:** గాజాలో ఎట్టకేలకు కాల్పులు విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమలులోకి రావాల్సి ఉండగా దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమైందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.



## సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్

**గువాహతి, జనవరి 19:** అస్సాం పోలీస్ చీఫ్ జ్ఞానేంద్రప్రతాప్‌సింగ్‌ను కేంద్ర రిజర్వుపోలీస్ దళం సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా కేంద్రం నియమించింది. కేంద్ర వ్యక్తిత్వ మానవవనరులశాఖ ఈమేరకు నోటిఫికేషన్ జారీచేసింది. 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ అస్సాం మేఘాలయ కేడర్‌కు చెందినవారు. కేబినెట్ నియామకాల కమిటీ సింగ్ సిఆర్‌పిఎఫ్‌డిజి నియామకాన్ని ఆమోదించింది. ఆయన 2027 నవంబరు 30వరకూ ఈ పోస్టులో కొనసాగుతారు. సీనియర్ ఐపిఎస్ అధికారి విటుల్ కుమార్ ఇప్పటివరకూ ఇన్ ఛార్జిగా కొనసాగుతున్నారు. అప్పటిసిఆర్‌పిఎఫ్ డిజి అనిశ్ దయాల్‌సింగ్ డిసెంబరు 31వ తేదీ పదవీ విరమణ చేయడంతో అప్పటినుంచి వితుల్‌కుమార్ ఇన్‌ఛార్జిగానే కొనసాగుతున్నారు.

## రైతునేతలతో చర్చలకు ప్రభుత్వప్రతినిధుల ఆహ్వానం

### ఫిబ్రవరి 14న చండీఘర్‌లో చర్చలు
### వైద్యచికిత్సలకు అంగీకరించిన రైతునేత దల్లేవాల్
### నిరవధిక దీక్షలు ఉపసంహరించుకున్న 121 మంది రైతులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరివద్ద రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ వైద్యచికిత్సకు అంగీకరించిన నేపథ్యంలో వైద్యులు ఆయనకు ముందుగా నిస్సత్తువను తొలగించేందుకు సెలైన్ ఎక్కిస్తున్నారు. అయితే దల్లేవాల్‌కు మద్దతుగా ఆదివారంనుంచి 121 మంది రైతులు ఖనౌరి నిరసన కేంద్రం వద్దనే దల్లేవాల్‌కు సంఘీభావంగా ఆమరణదీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్ వైద్య చికిత్స తీసుకునేందుకు అంగీకరించడంతో వారు తమ నిరవధిక దీక్షను ఆదివారంనుంచే ఉపసంహరించుకున్నారు. 70 ఏళ్ల దల్లేవాల్ గడచిన రెండు నెలలుగా ఆమరణదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి నేటివరకూ ఆయన చికిత్సలకు అంగీకరించలేదు. ముందుగా ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాతనే తాను వైద్యసాయం పొందుతానని తెగేసి చెప్పడంతో అటు కేంద్రం, ఇటు పంజాబ్ రాష్ట్రాలమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వచ్చేనెల 14వ తేదీ రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్రం ఆహ్వానించడంతో దల్లేవాల్ తన దీక్షను కొంతమేర సడలించుకున్నారు. రోజురోజుకూ దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, ప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో 121 మంది రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఇపుడు దల్లేవాల్ చికిత్సకు అంగీకరించడంతో 121 మంది రైతులు పండ్లరసం సేవించి తమ దీక్షను విరమించారు. డిఐజి మన్‌దీప్‌సింగ్ సిద్దు, పాటియాలా సీనియర్ సూపరింటెండెంట్ నానక్‌సింగ్‌ల సమక్షంలో వారు దీక్షలు విరమించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రియారంజన్ ఆధ్వర్యంలోరైతు నాయకుడు దల్లేవాల్ ఇతర రైతు ప్రతినిదులను కలిసి చర్చలుజరిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా కిసాన్‌మజ్దూర్‌మోర్చానేతలతో ముందురోజు వారిని సంప్రదించి ప్రభుత్వంతో చర్చలకు ఆహ్వానించారు. చండీఘర్‌లో వచ్చేనెల 14వ తేదీ చర్చలు పునఃప్రారంభం అవుతాయని రైతు నేతలు ఈసందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన రావడంతో దల్లేవాల్ వైద్య చికిత్సలకు అంగీకరించారు. ఇంట్రావీనస్‌డ్రిప్‌తో ఆయనకు వైద్యులు చికిత్సలు ప్రారంభించారు. అయితే రైతు పంటలకు కనీసమద్దతుధర చట్టబద్ధం చేసేంతవరకూ దల్లేవాల్ తన దీక్షను విరమించరని రైతునేతలు స్పష్టం చేసారు.

## తప్పుచేస్తే కొడుకునైనా శిక్షించాల్సిందే..!
### నా కుమారుడు సంజయ్ శిక్షార్హుడే
### ఆర్జీకర్ ఆసుపత్రి కేసులో నిందితుడి తల్లి మీడియాకు వెల్లడి



**కోల్‌కత్తా, జనవరి 19:** ఆర్టీకర్ ఆసుపత్రి పిజి వైద్యవిద్యార్థినిపై హత్యాచారంకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌ను కోల్‌కత్తా కోర్టు దోషిగా నిర్ధారించిన క్రమంలో ఆమె తల్లి స్పందించింది. తన కొడుకు తప్పుచేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేసారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వైద్యురాలు పడిన బాధను నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేసారు. నాకొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో కానీ ఓ యువతి పట్ల ప్రవర్తించిన తీరుకు సంజయ్‌కు జీవించే హక్కులేదని, ఆతడికి మరణశిక్ష విధించినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏతల్లీ ఊరుకోదని ఆమె అన్నారు. ఈకేసుపై సుప్రీంకోర్టుకు వెళతారా అన్న ప్రశ్నపై సంజయ్‌సోదరి మాట్లాడుతూ ఆ ఉద్దేశ్యం తమకు లేదని తెలిపారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తమెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తోపాటు మరికొంతమంది ఉన్నట్లు వివరాలు వస్తున్నాయని ఈ విషయమై సిబిఐ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి తగిన శిక్ష విధించాలని కోరారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈకేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విదించబోయేది సోమవారం ప్రకటిస్తామని కోల్‌కత్తాలోని సీల్దా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ ప్రకటించారు. 31 యేళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన సంగతి తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈకేసులో తీర్పువచ్చింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్థలాలిస్తే ఇళ్లు కట్టిస్తాం

## ప్రధాని మోడీకి కేజ్రీవాల్ మరోలేఖ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మరింత సమీపిస్తున్న కొద్దీ ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రధాని మోడీకి లేఖాస్త్రాలను మరిన్ని సంధిస్తున్నారు. ఇప్పటికే రెండుమూడు లేఖలు సంధించిన కేజ్రీవాల్ తాజాగా మరో లేఖను రాసారు. ఢిల్లీలోప్రభుత్వ ఉద్యోగులందరికీ నివాసాలు ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఇందుకోసం ఒక స్కీమ్ తీసుకొచ్చి ఆ స్కీంద్వారా వారికి ఇఎంఐల రూపంలో నగదు చెల్లించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆదివారం ఆయన మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీప్రభుత్వానికి భూములు ఇవ్వండి. ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లునిర్మించుకోడానికి ఈభూమిని పంపిణీ చేద్దాం. రాజ్యాంగంప్రకారం దేశ జాతీయ రాజధాని ఢిల్లీలో భూపంపిణీ చేసే అధికారం అక్కడి రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఈ అంశం కేంద్రపరిధిలో ఉంది. అందుకే ప్రధానిమోడీకి లేఖ రాసానని అన్నారు. ఢిల్లీలోని పారిశుధ్య కార్మికులు గురించి కూడా లేఖలో మోడీకి వివరించామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్డీఎంసి, ఎంసిడిల్లోపనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నివాసం ఏర్పాటు ఎంతో అవసరమని వారికి రాయితీలు కల్పించి తక్కువ రేట్లకు భూమిని ఇస్తే వారు గృహాలు ఏర్పాటుచేసుకుంటారని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరిది కీలకపాత్రఅని వారు నగరానికి బ్యాక్‌బోన్ వంటి వారన్నారు. భూమికోసం వీరుతీసుకున్న రుణాన్ని నెలవారీ పద్దతుల్లో తిరిగి చెల్లించే విధంగా స్కీం తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. వారు ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన వాటిల్లో నివసిస్తున్నారని అవి తాత్కాలికమేనని రిటైర్మెంట్ అయిన తర్వాత వారు ఆ గృహాలను వదిలేయాల్సిన పరిస్థితి ఉందని, శానిటేషన్ కార్మికులు వేరే ఇళ్లు కొనుక్కోవాలన్నా ఢిల్లీ వంటి మహానగరంలో అద్దెకు ఉండాలన్నా అదిభరించలేనంతగా ఉంది. అలా కాకుండా వారికి భూమిని ప్రభుత్వమే ఇచ్చి ప్రోత్సాహం ఇస్తే వారికి ఎ ంతోమేలుచేసిన వారిగా మిగిలిపోతామని లేఖలో అన్నారు. ఇటీవలే ఢిల్లీలో నివసిస్తున్న జాట్స్ కులస్తులను ఓబిసిలో చేర్చాలనే డిమాండ్‌తోప్రధానిమోడీకి లేఖరాసారు. ఓబిసిలో చేర్చడంవల్ల రాజస్థాన్ నుంచి వచ్చే జాట్స్ ఢిల్లీయూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందడంతోపాటు ఎయిమ్స్‌లోకూడా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వసంస్థల్లో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఢిల్లీలో వచ్చేనెల ఐదో తేదీ జరిగే ఎన్నికలకు సంబంధించి బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీలు పోటాపోటీప్రచారాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ముందురోజు తమ అధినేత కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగిందంటూ ఆప్ కేడర్ పెద్దఎత్తున నిరసనలకు దిగింది. రెండు పర్యాయాలు గెలిచిన ఆప్ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌సాధించేదిశగా వెళుతోంది. ఇదిలా ఉంటే బిజెపి, కాంగ్రెస్‌లు ఢిల్లీలో తమ పూర్వ వైభవాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలన్న పట్టుదలతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నాయి.



## నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్
# 77 మంది ప్రాణాలు బుగ్గిపాలు

**అబుజా, జనవరి 19:** పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77 మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు సంభవించింది. దీంతో పెట్రోల్‌ను పంప్ చేస్తున్న వారితోపాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్న వారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండువారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గత యేడాది అక్టోబరులో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.



## రాహుల్‌పై గువాహతిలో కేసు నమోదు

**పాట్నా, జనవరి 19:** రాజ్యాంగపరిరక్షణకు కాంగ్రెస్‌పార్టీ దేశంతోనూ పోరాడుతోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయనపై అస్సాంలోని గువాహతి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేసారు. రాహుల్ వాక్‌స్వాతంత్ర్య పరిమితులను దాటారని అవిజాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పుకలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతి తోపాటు వేర్పాటువాద భావాలుకలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్‌కు ఉందని కానీ ఆయన అందుకు బలుదుగా అబద్దాలు వ్యాప్తిచేసి దేశ ఐక్యతను సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని చాటియా ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయాన్ని ఇటీవలేప్రారంభించారు. ఈ కార్యక్రమంలోనే రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి భారత్ దేశంపైనా కూడా రాజ్యాంగపరిరక్షణకు పోరాడుతున్నామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుపట్టారు. కాంగ్రెస్ అసలు రూపం ఈవ్యాఖ్యలతో బయటకు వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు మంత్రి జగ్‌ప్రకాష్ నడ్డా అన్నారు.

## జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు అందుబాటులోకి రైలుసేవలు



**రాంచీ, జనవరి 19:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటాక తొలిసారిగా జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలుమార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్టు కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార్ఖండ్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టు సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కి.మీ., గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత యేడాది ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ. 6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

## సైఫ్ ఆలీఖాన్‌పై దాడి నిందితుడు అరెస్టు



### మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్‌గా పోలీసులు గుర్తింపు

**ముంబయి,జనవరి 19:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిని శనివారం అర్ధరాత్రి దాటాక పోలీసులు థాణెలో అరెస్టు చేసారు. ఆదివారం ఉదయం డిసిపి దీక్షిత్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 16వ తేదీ తెల్లవారు జామున 2 గంటలకు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదుచేసాం. 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించాం. ఆతడిని అరెస్టుచేసాం. దొంగతనంచేయాలనే ఉద్దేశ్యంతోనే ఆతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడని డిసిపి తెలిపారు. ఆతడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిస్తే ఐదురోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. ఆతడు బంగ్లాదేశీ యుడని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. భారత్ వచ్చాక విజయ్‌దాస్‌గా పేరు మార్చుకుని ఆరునెలల క్రితం ముంబయి వచ్చాడని, భారతీయుడని చెప్పడానికి ఆతడివద్ద సరైన ఆధారాలు లేవన్నారు. బాంద్రాలోని సైఫ్‌నివాసంలో 16వ తేదీ తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి వెళ్లాడని, దుండగుడినిచూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలువేయగా సైఫ్ అక్కడికి చేరుకున్న సమయంలోనే పెనుగులాట జరిగిందని, ఈక్రమంలో సైఫ్ గాయపడ్డాడని పోలీసులు తెలిపారు. ఆరుచోట్ల కత్తిపోట్లుఉన్నాయని, హుటాహుటిన లీలావతి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఉన్నారని వైద్యులు ప్రకటించారు. ఐసియునుంచి ప్రత్యేక గదికి మార్చారని, ప్రస్తుతం సైఫ్ ఆలీఖాన్ లీలావతి ఆసుపత్రిలోనే ఉన్నట్లు తెలిపారు. దాడిఘటనపై కేసునమోదుచేసుకున్న ముంబయి పోలీసులు సుమారు 30బృందాలుగా ఏర్పడి 70 గంటల పాటు అనేక వ్యయప్రయాసలకోర్చి ఎట్టకేలకు నిందితుడిని థాణెలో అరెస్టు చేసారు. ఈకేసులో పోలీసులు అనేక గంటల సీసీటివిఫుటేజిని కూడా పరిశీలించారు. అంధేరిలోని డిఎన్‌నగర్‌లో నిందితుడు తచ్చాడుతున్నట్లు పోలీసులు సిసిటివిలో గుర్తించారు. నిందితుడు బైక్‌నుంచి దిగుతుండటం కనిపించింది. టూవీలర్‌నెంబరు ఆధారంగా ముందు గాలించారు. స్థానిక ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం వొర్లిలోని కోలివాడలో ఒక అద్దె ఇంటిని కూడా తనిఖీ చేసారు. నిందితుడు మరో ముగ్గురుతో కలిసి నివసిస్తున్నట్లు తేలింది. పోలీస్ టీమ్ ఆతడు నివసించేగదికి వెళ్లి అకనకడి ప్రజలను ప్రశ్నించారు. దీనితో ఆతడిపేరు, సమాచారం కొంత రాబట్టారు. అలాగే పోలీ సులు ఆతడి ఫోన్‌నంబరు కూడా తీసుకుని ఆతని ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసారు. ఇదిలా ఉండగా ముంబయి కోర్టు నగర పోలీసులకు నిం దితుడిని ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమ తించింది. అరెస్టుచేసిన వెంటనే ఆతడిని కోర్టులో హాజరుపరిచారు. 14రోజులు కస్టడీకావాలని కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఐదురోజులకు అనుమతించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ మాట్లా డుతూ బాంద్రా ప్రాంతంలో అనేకమంది సెలబ్రి టీలు ఉన్నారని, నిందితుడు సైఫ్ ఇంట్లోకి వచ్చా డని ప్లాన్‌ప్రకారమే కొనసాగినట్లు తెలిపారు. నిందితుడి తరపున దినేష్‌ప్రజాపతి న్యాయవాది వచ్చారు. తమ క్లయింటునుంచి రికవరీ చేసిందేమీలేదని, ఎలాంటి డాక్యుమెంట్లుకూడా నివేదించలేదని, ఆతడు బంగ్లాదేశీ అని చెప్పడానికి సరైనా ఆధారాలు చూపించలేకపోయారని ప్రజా



## డిఎంకెలో చేరిన నటుడు సత్యరాజ్ కుమార్తె

**చెన్నై, జనవరి 19:** బహుభాషా నటుడు సత్యరాజ్‌కుమారెనత దివ్యసత్యరాజ్ డిఎంకెలో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ సమక్షంలో ఆదివారం ఆమె డిఎంకెపార్టీలోచేరారు. పోషకాహార నిపుణురాలయిన దివ్యసత్యరాజ్ డిఎంకేలో చేరిన అంశాన్ని ఆపార్టీ ఎక్స్‌వేదికగా ప్రకటించింది. డిఎంకె ఎంపి టిఆర్‌బాలు పార్టీ నేతలు కెఎన్‌నెహ్రూ, పికె శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్‌ను కలిసిన సమయంలో డిఎంకెలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ఊహాగానాలు వచ్చాయి అయితే కేవలం మర్యాదపూర్వకంగా మాత్రమే కలిసానని ఇరుకుటుంబాల మధ్య సన్నిహిత సంబం ధాలున్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా డిఎంకెలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటినుంచే డిఎంకె విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆపార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె తానొక పోషకాహార నిపుణురాలినని, డిఎంకే ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ అని అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను అన్ని మతాలను గౌరవించే పార్టీ డిఎంకె అని అన్నారు.

20-1Pg6exHMNWJQE.qxd:20-1Pg6exHMNWJQE.qxd 01/01/01 8:53 AM Page 1



## అధికార నంది కుంభాభిషేకం: విగ్రహ ప్రతిష్ఠలు

**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో కుంబాభిషేకాలు,విగ్రహ ప్రతిష్టల కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప వద్ద రెండేళ్ళ క్రితం అధికార నంది విగ్రహం ఒరిగిందన్నారు. అయితే దానిని గతంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టామన్నారు.కానీ శాశ్వత మరమ్మత్తులు చేసి నంది విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈ విగ్రహానికి ఆదివారం అర్చకుల సూచనలతో కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించారు.ఈ మేరకు ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా హోమాలు,కలశాలు ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.పూజలు నిర్వహించిన తరువాత పూర్ణాహుతి జరిపారు. కార్యక్రమాలను 16కాళ్ళ మండపం లో కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి సంకల్పంతో అధికార నంది కలశాభిషేక పూజలు జరిపారు. పూజలతో పునీతమైన కలశ జలాలతో కొత్తగా ప్రతిష్టించిన అధికార నంది విగ్రహానికి అభిషేకించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓతో పాటు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్



అధికార నంది విగ్రహానికి అభిషేకం జరుపుతున్న దృశ్యం,

సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ఇన్స్ పెక్టర్ హరియాదవ్, ఆలయ ప్రధానార్చకులు సంబంధంగురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాస గురుకుల్ ఆలయాధికారులు పాల్గొన్నారు. కాగా రూ.1.25కోట్లతో నిర్మించిన వాహనాల మండపంలో గణపతి, చండీకేశ్వర స్వామి ప్రతిష్టల కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించినట్లు సమాచారం.

## ఏనుగుల దాడిలో నారావారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి

### రాకేష్ కుటుంబానికి అండగా ఉంటా: ఎంఎల్ఏ నాని

**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** ఏనుగుల దాడిలో కందులవారిపల్లి (నారావారిపల్లి) ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి (33) శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత పంచాయతీ, కందులవారిపల్లి,



మామిడిమాను గడ్డకు చెందిన ఉప సర్పంచ్, ఐటిడిపి మండల అధ్యక్షుడు మారుపూరి తరీష్ బాబు (రాకేష్ చౌదరి) నారావారి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడుగా వున్న రాకేష్ మృతి తెలుగుదేశం పార్టీకి, పంచాయతీ ప్రజలకు తీరనిలోటును మిగిల్చింది. సంక్రాంతి సంబరాలకు సొంతూరు చేరుకున్న నారావారి కుటుంబానికి అవసరమైన మేరకు సేవలందించారు. గత వారం రోజులుగా సుఖ సంతోషాల నడుమ సంక్రాంతి సంబ రాలను జరుపుకుని నారావారిని సాగనంపారు. శనివారం రాత్రి వరకు అందరితో మాట్లాడిన రాకేష్ నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి తమ గ్రామ సమీప పొలల్లోకి ఏనుగుల గుంపు వచ్చినట్లు సమాచారం అందున్నాడు. గ్రామస్థులతో కలసి టార్చిలైట్స్ తీసుకుని ఏనుగుల గుంపును తరిమేందుకు బయలుదేరి వెళ్ళారు. ఏనుగుల గుంపు వేళ్ళిపోతున్న క్రమం లో ఓ గున్న ఏనుగు తన గుంపులో నుండి తప్పిపోయింది. అయితే ఆ గున్న ఏనుగు కోసం వచ్చిన పెద్ద ఏనుగు గ్రామస్థులను తరుముకున్నది. గ్రామస్థుల తలో దిక్కు పరుగులు పెట్టగా, కొంత మంది చెట్లెక్కి ప్రాణాలను రక్షించుకున్నారు. ఏనుగుల గుంపు వెళ్ళిపోయినట్లు భావించి ఏమరుపాటుతో వున్న రాకేష్‌పైకి వచ్చిన ఏనుగు తన తొండంతో కొట్టి, కాలితో తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాకేష్ మృరణ వార్త తెలుసుకున్న ఎంఎల్ఏ పులివర్తి నాని దిగ్భ్రాంతికి లోనై అర్ధరాత్రి హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఎంఎల్ఏ పులివర్తి నాని కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి సమాచారం అర్ధరాత్రి వేళ వేగంగా వ్యాపించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు. ఘటనా స్థలి నుండి ఎంఎల్ఏ మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బోరున విలపించారు. ఈ క్రమంలో రాకేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంఎల్ఏ అండగా వుంటానని ధైర్యం చెప్పారు. అక్కడి నుండి రాకేష్ మృతదేహాన్ని చంద్రగిరి ప్రభుత్వ ఏరియాఆసుపత్రికి తరలించారు. ఎంఎల్ఏ వెంట టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు గౌస్‌భాషా, ఏజి పల్లిబాల, శానంబట్ల తులసిరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకున్నారు.

## లారీని ఢీకొట్టిన కారు..ఇద్దరు చిన్నారులు మృతి

### మరో నలుగురికి తీవ్రగాయాలు



**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** కారు లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు (ఒక బాబు, పాప) అక్కడికక్కడే మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ, జక్కలవారిపల్లి వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలో పాతరోడ్డుపై తమిళనాడు, కోయంబత్తూరు నుండి తిరుమలకు వస్తున్న కారు చిత్తూరు వైపు వెళుతున్న లారీని నేరుగా ఢీకొట్టడంతో కారు లారీ క్రిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు జీవన్ (10), విశ్వ (06), తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో కార్తికేయన్ (50), సతీష్ (35), కలైవేణి (45), ఐశ్వర్య (30) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిఐ సుబ్బరామిరెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను హైవే అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## పెద్దన్న రాజీ పడని పోరాట యోధుడు

### ఎఫ్‌టియు (న్యూ)రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ పండా

**అనంతపురం, జనవరి 19,ప్రభాతవార్త బ్యూరో:** సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కమిటీ పెద్దన్న హలో పెరుగుని పోరాట యోధుడని (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా అన్నారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్దన్న వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ పండా మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దన్న చిన్న వయసు నుంచే కమ్యూనిస్టు ఉద్యమాలవైపు ఆకర్షితులో అయ్యారన్నారు. తరిమెల నాగిరెడ్డి తో పాటు విప్లవ ఉద్యమ లో పని చేసారన్నారు. ఎన్జీవో అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయన ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పీడిత వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఏపీ లైటింగ్స్, ఆయిల్ ఫెడ్, పంపు మెకానిక్స్ యూనియన్ తదితర సంఘాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఇఫ్టూ (న్యూ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయ పడిన క్షతగాత్రులు సకాలంలో రక్తం అం దక ప్రాణాలను పోగొట్టు కుంటున్నా రన్నారు. రక్తదానంతో వారి ప్రాణా లను కాపాడిన వారవుతార న్నారు. ఈ కార్యక్ర మంలో మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, సభ్యుడు సలీం, సం ఘం నాయకులు రాజా, హాజీ వలి, చక్రపాణి, రమ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఎపి అభివృద్ధికి ప్రత్యేక సాయం

### ప్రభుత్వ అధికారయంత్రాంగంతో సమస్యలుంటే సిఎంకు చెప్పండి

### కేంద్రం చేస్తున్న సాయం గురించి ప్రజలకు వివరించండి

### బిజెపి కార్యకర్తలతో భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని అభివృద్ధి చేయడంలో కేంద్రం కీలక వ్యవహరిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆరునెలల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు రూ.50వేలకోట్లు దాకా నిధులు ఇచ్చామన్నారు.వీటిలో కీలకంగా అమరావతి నిర్మాణానికి, పోలవరం పనులకు,విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి నిధులు అందిస్తున్నామన్నారు.ప్రతి బిజెపి కార్యకర్త రాష్ట్రంలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వమని గుర్తించుకోవాలన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను జరిగే అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్రానికి కేంద్రానికి అందించే సాయం గురించి ప్రజలకు బలీయంగా వివరించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఇబ్బందులు గమనిస్తే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు.ఎటువంటి అంశమైన అంతర్గతంగా పరిష్కారం జరగాలన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడలోని ఓ హోటల్ లో ఆదివారం జరిగింది. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు , ఎంపీలు 20 మంది నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి అందజేసే సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపైన చర్చ జరిగింది.ఎమ్మెల్యేలు.ఎంపీలు అభిప్రాయాలను అమిత్‌షా అడిగి తెలుసుకున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వ నిర్ణయాలు.పార్టీ పరిస్థితి పైన ఆయన ఆరా తీసారు. పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు. పార్టీ సమావేశాల గురించి ఆరా తీసారు. పార్టీ లో సమన్వయం ఉండాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వంలో కొనసాగుతున్నా.. పార్టీ పరంగా కార్యక్రమాలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రం నుంచి ఏపీకి పెద్ద ఎత్తున సాయం అందుతోందని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేసారు. పార్టీలో బూత్ స్థాయి నుంచి బలోపేతం పైన మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా బీజేపీ కేడర్‌కు కీలక అంశాలపై అమిత్ షా దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని పట్టించుకోలేదు, హడ్కో ద్వారా అమరావతికి రూ.27,000ల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై చంద్రబాబుతో నేను ప్రత్యేకంగా చర్చించాను. 2028 లోపు ఆంధ్రప్రదేశ్ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు



పారిస్తాం. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు మోడీ అండదండలు ఉన్నాయి. విశాఖలో రూ.2 లక్షల కోట్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు రానున్నాయి. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టాలెక్కించాం అని అమిత్ షా వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగుజాతి మనోభావాలతో ముడిపడిన అంశం కాబట్టే ప్యాకేజీ ఇచ్చి ఆదుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. విశాఖ ఉక్కుకు మంచి భవిష్యత్ ఉందన్న ఆయన అందరూ సమిష్టిగా కృషి చేసి లాభాల్లోకి తీసుకురావాలని చంద్రబాబుకు సూచించామన్నారు.ఈ విషయంలో ఎన్డీఏలో భాగస్వామ్య పక్షంగా బిజెపికుడా లీడ్ తీసుకోవాలన్నారు.ఈ విషయంలో కేంద్రం అందించిన సహకారాన్ని గురించి విస్తృతంగా ప్రజల్లోకి ప్రచారం చేయాలన్నారు.. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనే అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందంటూ పురందేశ్వరి అమిత్ షా వద్ద ప్రస్తావించారు. భారతరత్నకు ఎన్టీఆర్ అన్ని విధాల అర్హుడని అమిత్‌షా అన్నారు.

**వికసిత్ భారత్ లో విపత్తుల నిర్వహణ కీలకం**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్ లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనావేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్ ను సాధించే దిశగా ప్రధాని మోడీ చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోందన్నారు. విజయవాడలో జరిగిన విశ్వహిందూ పరిషత్‌సభ గురించి ఆరా తీసినషా. ఏపీలో తాజాపరిణామాలపైన చర్చించారు. ఏపీలో బీజేపీ ఎదిగేందుకు ఇప్పుడు అనుకూల సమయం ఉందని కేంద్రం అందిస్తున్న మద్దతు పైన ప్రజల్లో సానుకూలత ఉందని అమిత్‌షా అభిప్రాయపడ్డారు. పార్టీలో కమిటీల నియామకం గురించి షా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆరోగ్యశాఖమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తున్న సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు.ప్రతి విషయంలో సమన్వయంతోనే ముందుకు అడుగులు వేయాలన్నారు.

## పారాగ్లైడింగ్‌లో పట్టుతప్పి లోయలోపడి ఇద్దరు మృతి

**పనాజి, జనవరి 19:** పారాగ్లైడింగ్‌చేస్తూప్రమాదవశాత్తూ వంద అడుగుల ఎత్తునుంచి లోయలో పడిపోవడంతో పర్యాటకురాలు ఇన్‌స్ట్రక్టర్ మృతిచెందారు. ఈ ఘటన ఉత్తరగోవాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మహారాష్ట్రలోని పూణెకు చెందిన 27 ఏళ్ల మహిళా పర్యాటకురాలు శనివారంసాయంత్రం గోవాలోని కేరి గ్రామానికి వచ్చింది. సుమల్ నేపాలి(26) అనే ఇన్‌స్ట్రక్టర్ సాయంతో పారాగ్లైడింగ్‌కు వెళ్లింది. 100 అడుగుల ఎత్తులో వీరు పట్టుతప్పి లోయంలోపడిపోయారు. ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అడ్వెంచర్‌స్పోర్ట్స్ కంపెనీచట్ట విరుద్ధంగా పారా గ్లైడింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. కంపెనీ యజమాని శేఖర్ రైజాదాపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే రెండురోజులక్రితం హిమాచల్‌ప్రదేశ్‌లోనికాంగ్రా, కులు జిల్లాల్లో24 గంటల వ్యవధిలో రెండు వేరువేరు పారా గ్లైడింగ్‌ప్రమాదాల్లో ఇద్దరు పర్యాటకులు మృతిచెందారు. గార్సా ల్యాండింగ్ సైట్ సమీపంలో ఒక పారాగ్లైడర్‌ప్రమాదవశాత్తూ మరో పారాగ్లైడర్‌ను ఢీకొనడంతో తమిళనాడుకు చెందిన వ్యక్తిప్రాణాలు కోల్పోయాడు. ధర్మశాల సమీపంలోని ఇంద్రునాగ్ సైట్‌లో పారాగ్లైడింగ్‌చేసేందుకు టేకాఫ్ అవుతుండగా పట్టుతప్పి పడిపోవడంతో గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతిచెందాడు.




## గంగానదిలో పడవ బోల్తా ముగ్గురు మృతి,నలుగురు గల్లంతు

**కతిహార్(బీహార్)జనవరి 19:** రాష్ట్రంలోని కతిహార్ జిల్లాలోని గంగానదిలో ఒక పడవ మునిగిపోవడంతో ముగ్గురుచనిపోగా మరో నలుగురు గల్లంతయ్యారు. మొత్తం 17 మందితో ఈ పడవ గంగనాదిలో వెళుతోంది. ఆందాబాద్‌ప్రాంతంలోని గోలాఘాట్‌వద్ద ఈ పడవ హటాత్తుగా మునిగిపోయింది. ఈప్రమాదంనుంచి పది మందిని ఇప్పటివరకూ రక్షించామని కొందరు ఈతకొట్టుకుంటూ ఒడ్డుకు చేరారన్నారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతునాన్నాయి. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ మనేష్‌కుమార్‌మీనా చెప్పారు. మృతుల్లో ఇద్దరు 60 ఏళ్లపవన్‌కుమార్, 70 ఏళ్లసుధీర్ మండల్ అని తేలింది. మిగిలినవారిని కూడా గుర్తించాల్సి ఉందని జిల్లామేజిస్ట్రేట్ చెప్పారు.



## శుభలేఖలు ఇచ్చేందుకువెళ్లి కారులో మంటలకు ఆహుతి!

**న్యూఢిల్లీ, జనవరి 19:** కొద్దిరోజుల్లోనే పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు విద్యుత్ షార్ట్‌సర్క్యూట కారణంగా కారులో లేచిన మంటల్లోనే సజీవదహనం అయిపోయాడు. దేశరాజధాని న్యూఢిల్లీలో జరిగిన ఈఘోరంపై అందరూ కన్నీటిపర్యంతం అయ్యారు. వచ్చేనెల 14వ తేదీ జరిగే ఆతడి వివాహంకోసం అందరికి శుభలేఖలు ఇచ్చేందుకు తానేస్వయంగా వరుడు బయలుదేరాడు. గ్రేటర్‌నోయిడాలోని నవాడాకు చెందిన అనిల్ తన బంధుమిత్రులందరికీ తానేస ్వయంగా ఇవ్వాలన్న లక్ష్యంతో బయలుదేరాడు. ఈక్రమంలో ఘాజీపూర్‌బాబా బోకేహాల్ సమీపంలో ఆతడుప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ఈప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో దాదాపుగా అగ్నికి ఆహుతి అయిన ఆతడిని మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆహ్వానపత్రాలు తీసుకెళ్లిన అనిల్‌కు కుటుంబసభ్యులు ఆతడి సెల్‌కు అనేకసార్లు ఫోన్‌చేసారు కానీ స్పందన లేకపోవడంతో కంగారుపడ్డారు. రాత్రి 11.30 గంటల సమయంలో పోలీసులు అనిల్‌కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి జరిగిన సంఘటన వివరించారు. దీనితో వారంతా కన్నీరుమున్నీరవుతూ ఆసుపత్రికి చేరు కున్నారు. అనిల్‌బామరిది యోగేష్ మాట్లాడుతూ తన సోదరితో అనిల్‌కు పెళ్లి నిశ్చయం అయిందని, ఫిబ్రవరి 14న వారి వివాహాన్ని పెద్దలు నిశ్చయించారని తెలిపారు. కారులో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనేది తను ఇప్పటికీ అంతుబట్టని విషయంగా ఉందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిసానతమని, కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు.



## తెలంగాణలో ఉచిత గృహ విద్యుత్‌కు రూ.125.84 కోట్లు విడుదల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహజ్యోతి పథకం కింద అమలు చేస్తున్న ఉచిత కరెంట్ నిమిత్తం విద్యుత్ పంపిణీ సంస్థలకు సబ్సిడీ సొమ్మును రాష్ట్ర సర్కార్ విడుదల చేసింది. ఈనెలకు గాను రూ.125.84 కోట్లను విద్యుత్ సంస్థలకు విడుదల చేస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 200 యూనిట్ల దాకా వినియోగించే పేద వర్గాలకు ఈ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్న విషయం విదితమే. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 148.5 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో గృహ జ్యోతి పథకం అమలు చేస్తున్నప్పటి నుండి ఇప్పటి వరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు 1,485 కోట్ల రూపాయలను చెల్లించింది. కాగా నెలకు 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగిస్తున్న 50 లక్షల కుటుం బాలకు గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులను విద్యుత్ పంపిణీ సంస్థలు జారీ చేస్తు న్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 10.52 లక్షల కుటుంబాలు గృహ జ్యోతి పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయి.





ఆదివారం వేమన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

## వేమన విజ్ఞానం వెలుగులోకి రావాలి

### వేమన జయంతి సభలో మాజీ వైస్ ఛాన్సలర్ హుసేన్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, జనవరి 19, ప్రభాతవార్త బ్యూరో:** వేమన పద్యాలలోని నైతిక మానవతా విలువలతో పాటు ఆనాటి విజ్ఞాన అంశాలు కూడా వెలుగులోకి రావాలని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రసాయన శాస్త్ర ఆచార్యులు హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కళాశాల ప్రాంగణంలో వేమన జయంతి సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన హుసేన్ రెడ్డి పాల్గొని వేమన మార్గం భావితరాలకు స్ఫూర్తి దాయకమని, సమాజ పురోగతికి శాస్త్రీయ ఆలోచనలకు వేమన తాత్వకత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాల సమర్పించారు. వేమన పౌండేషన్ కార్యక్రమాల నివేదికను కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి వివరించారు. వేమన భావాజాలం సమాజంలోనికి తీసుకెళ్లడానికి ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సామాజిక నాయకులు కె.వి రమణ, విశ్రాంత ఉద్యోగులు మనోహర్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, కవి టివి రెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డి, నాగశేషారెడ్డి, పరంధామరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆప్టా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ నియ మించాలని సీఎం చంద్రబాబును ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు గణపతిరావు, ప్రకాశ్‌రావు కోరారు. ఉం డవల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆప్టా డైరీ క్యాలెండర్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర సహ అధ్యక్షుడుఎంజీ మహది, కర్నూలు జిల్లా నాయ కులు ఆర్ సేవాలాల్‌నాయక్, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

## దేశంలో 90కోట్లు దాటేసిన ఇంటర్నెట్ వినియోగదారులు

**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశంలో ఇంటర్నెట్ వినియోగించే చందాదారుల సంఖ్య 90 కోట్లను దాటేసింది. డిజిటల్ కంటెంట్‌కోసం ప్రాంతీయ భాషల వినియోగంపెరగడమే ఇందుకు కారణమని ఐఎఎంఎఐ కాంటార్‌నివేదిక స్పష్టం చేసింది. ది ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్ 2024 పేరిట ఈ నివేదిక విడుదలచేసింది. 2023తోపోలిస్తే 2024లో ఇంటర్నెట్ చందాదారులసంఖ్య 8శాతంపెరిగి 88.6 కోట్లుగా ఉంది. గ్రామీణభారత్‌లో 48.8 కోట్లమంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారు. మొత్తం ఇంటర్నెట్ జనాభాలో గ్రామీణ వాటా 55శాతంగా ఉంది. భారత్‌లో ఇంటర్నెట్ వినియోగధోరణు ల్లో ప్రాంతీయభాషలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారత భాషల్లోని కంటెంట్‌ను 98శాతం మంది ఇంటర్నెట్ వినియోగదారులు వాడుతున్నారు. తమిళం, తెలుగు, మలయాళం ఇందులో ముందున్నాయి ఈభాషల్లో కంటెంట్ అధికంగా లభించడమే ఇందుకు కారణమని తేలింది.పట్టణ ఇంటర్నెట్ వినియోగదారుల్లో 57శాతంమంది ప్రాంతీయ భాషల కంటెంట్ వినియోగానికి ఆసక్తిచూపి స్తున్నారు. అన్నిభాషల్లోను స్థానిక కంటెంట్‌కు డిమాండ్ పెరుగుతోంది. భారత్‌లో డిజిటల్ లింగభేదం స్థిరంగా తగ్గుతున్నట్లు సర్వే వెల్లడించింది. ఇంటర్నెట్ కస్టమర్లలో ప్రస్తుతం 47శాతంమంది మహిళలున్నారు. గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌వాడే మహిళల వాటా 58శాతంగా ఉంది. కొన్నేళ్లలో డిజిటల్ పరంగా పురోగతి సాధించడాన్ని ఇది చూపిస్తోంది. గ్రామీణప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వృద్ధినెమ్మదించింది.



గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం తక్కువగా ఉండటం కూడా అధిక వృద్ధికి కారణం అవుతోంది. పట్టణప్రాంతాల్లో స్మార్ట్ టివిలు స్మార్ట్ స్పీకర్‌ల వినియోగం 54శాతంపెరిగింది. పట్టణ గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను మొబైళ్లలో ఎక్కువగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒటిటి విడియో, మ్యూజిక్‌స్ట్రీమింగ్ ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సోష ల్‌మీడియా వంటి వాటిని ఎక్కువ వినియోగిస్తుంటే పట్టణప్రాంతాల్లో నెట్‌కామర్స్, డిజిటల్ చెల్లింపులు ఆన్‌లైన్ విద్యకోసం వాడుతున్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీసువిభాగంలో శాంతిభద్రతల కోసం 573 ఎఆర్ కానిస్టేబుల్ల అటాచ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతల పరిరక్షణకు సాయుధ బలగంలో వున్న 573 మంది కానిస్టేబుళ్లను శాంతి భద్రతల విభాగానికి అటాచ్ చేశారు. ఇందులో 223 మంది మహిళలు కాగా 350 మంది పురుషులు వున్నారు. వీరిని నగరంలోని 71 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లకు 284 మంది, ట్రాఫిక్ విభాగానికి 225 మంది, ఎస్‌బికి 25, టాస్క్‌ఫోర్స్‌కు 25 మంది, నార్కోటిక్ వింగ్‌కు ఎనిమిది మంది, సైబర్ క్రైం విభాగానికి ఆరుగురిని కేటాయించారు. ఈ మేరకు సిటీ కొత్వాల్ ఆనంద్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతల విభాగానికి అటాచ్ అయిన సాయుధ బలగం కానిస్టేబుళ్లతో కమిషనర్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త సిబ్బంది ఎలా విధులు నిర్వహించాలనే దానిపై ఆయన సూచనలు చేశారు.

20-1P g7exHMNWJQE.qxd:20-1P g7exHMNWJQE.qxd 01/01/01 8:52 AM Page 1



# జోరందుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు
### బిజెపి అభ్యర్థులను ప్రకటించగా.. ఇంకా ప్రకటించని కాంగ్రెస్, బిఆర్ఎస్
### మార్చిలో రెండు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
### మరో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు కూడా..
### నెలాఖరులో లేదా ఫిబ్రవరి మొదటి వారం షెడ్యూల్ జారీ

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్‌లో 8 ఎమ్మెల్సీ స్థానాలకు గడువు ముగియ నుండటంతో.. ఆయా స్థానాలకు మార్చిలోనే ఎన్నికలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ఈ నెల చివరి వారంలో గానీ లేదా ఫిబ్రవరి మొదటి వారంలోగానీ ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలు, ఒక గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఉండగా.. మరో 5 ఎమ్మెల్సీలను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం జోరందుకుంది. ప్రధాన ఉపాధ్యాయ సంఘాలుగా కొనసాగుతున్న యూటీఎఫ్, పీఆర్‌టీయూ రెండు స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించాయి. ఇప్పటికే ఆయా సంఘాలు ప్రకటించిన అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. టీఎస్ యూటీఎఫ్ తరపున నల్గొండ - వరంగల్ -ఖమ్మం నియోజకవర్గానికి ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని తిరిగి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పీఆర్‌టీయూ టీఎస్ తరపున ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న పింగిలి శ్రీపాల్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించగా ఆదిలాబాద్- నిజామాబాద్- కరీంనగర్- మెదక్ అభ్యరిగా వంగ మహేందర్‌రెడ్డిని ఎంపిక చేయగా.. ఇద్దరు అభ్యర్థులు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.
నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజక వర్గానికి సంబంధించి ఎస్‌టీయూ టీఎస్‌తోపాటు జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్(జాక్టో) తరపున మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పోటీలో కొనసాగుతున్నారు. ఇదే స్థాన నుంచి బీజేపీ తన అభ్యర్థిగా మాజీ పీఆర్‌టీయూ నేత పి సరోత్తమ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించగా.. ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ నుంచి ప్రైవేటు విద్యా సంస్థల యజమాని కొమురయ్యను అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ఇప్పటికే అభ్యర్థులుగా ఎంపికైన వారు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటి వరకు రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు.
కాంగ్రెస్ పార్టీ ఈ రెండు స్థానాల నుంచి పోటీ చేయకుండా వామపక్ష పార్టీలకు తమ మద్దతును ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానానికి త్వరలోనే అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ స్థానం ప్రస్తుతం కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం.. టీ జీవన్ రెడ్డి గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. అయితే ఈ మధ్య కాలంలో ఆయనకు పార్టీకి మధ్య సమస్యలు కొనసాగుతున్నాయి..
ఈ నేపథ్యంలో తిరిగి ఆయనకే టికెట్‌ను ఇస్తారా? లేకపోతే వేరేవారికి ఇస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి తమ అభ్యర్థిని ప్రకటించింది. ఇక మొన్నటి వరకు రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కానీ ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత తనయ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశంతోనే ఈ మధ్య కాలంలో కవిత ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనడమే కాకుండా.. పార్టీ తరపున ఆందోళనా కార్యక్రమాలను, ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ధర్నాలను సైతం నిర్వహిస్తున్నారు.
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ఉపాధ్యాయ సంఘాలే కాకుండా తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు, ఇతర చిన్న చిన్న సంఘాల తరపున కూడా అభ్యర్థులు పోటీ చేస్తామని ప్రకటించారు. కొందరైతే ఇప్పటికే అభ్యర్థులను కూడా ప్రకటించారు. ఈ మూడు స్థానాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల చివరివారంలోగానీ లేదా ఫిబ్రవరి మొదటి వారంలోగానీ వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



## తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి

### అవినీతిరహిత పాలన కావాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిందే: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
### పార్టీలో చేరిన వివిధ పార్టీ నాయకులు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో అవినీతి రహిత పాలన అందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న, అవినీతి, నష్టాలకు, అక్రమాలకు, దోపిడికి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణమని చెప్పారు. దేశంలో గత పదేళ్ల అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులపై, ప్రభుత్వంపై ఒక్క రూపాయి అవినీతి చేసినట్లు కనీసం ఆరో పణలు కూడా రాలేదని అన్నారు. ఆదివారం మధ్యాహ్నం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు, కార్యకర్తలు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రజానీకం బిజెపిని ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నారని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది పార్లమెంట్ స్థానాలు ఇచ్చారని గుర్తు చేశారు.

## నేటితో ముగియనున్న టెట్ పరీక్షలు

### ఫిబ్రవరిలో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత కోసం నిర్వ హించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)2024-25కి సంబంధించిన పరీక్షలు నేటి(సోమవారం)తో ముగియనున్నాయి. పేపర్-1 పరీక్షలు శని వారంతో ముగియగా.. నేటి(సోమవారం)తో పేపర్-2 పరీక్షలు కూడా ముగి యనున్నాయి. ఈ నెల 2 నుంచి ఆన్‌లైన్ విధానంలో టెట్- 2024-25 పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షల ఫలితాలను ఫిబ్రవరిలో విడుదల చేయడానికి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. టెట్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 2,75,753 మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 94,327 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,81,426 దరఖాస్తులు వచ్చా యి. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలకు కొన సాగిస్తున్నారు. టెట్-2 పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఈ నెల 2 నుంచి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. మొత్తం 10 రోజులపాటు 20 సెషన్ లలో పరీక్షలను పూర్తిచేశారు. టెట్-2 ఫలితాలు వెలువడిన అనంతరం ఏప్రిల్, మే నెలల్లో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ)-2025 నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉంది. సుమారు 6 వేల పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని ఇప్పటికే పలువురు మంత్రులు ప్రకటించిన విషయం తెలిసిందే.

## నెహ్రూ హయాంలో మృత్యుహేల..

### మోడీ సారథ్యంలో మహాద్భుతంగా మహాకుంభమేళా
### ఎక్స్(ట్విట్టర్)లో రాష్ట్ర బిజెపి

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** నెహ్రూ హయాంలో మృత్యుహేల.. మోడీ సారథ్యంలో మహాద్భుతంగా మహా కుంభమేళ అని బిజెపి తెలంగాణ ఆరోపించింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ఘనంగా జరుగుతున్నదన్నారు. మహాకుంభమేళాకు అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా మహా కుంభమేళా ఏర్పాట్ల విషయమై కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తూ.. బిజెపి తెలంగాణ ఆసక్తికర ట్వీట్ చేసింది. ఇందులో 144 యేళ్ల కొకసారి జరిగే మహా కుంభ మేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతారు అనేది సత్యమని, అందుకు తగిన ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ నిత్యం విఫలమవుతూ వస్తోందన్నారు. 1954లో జరిగిన మహాకుంభమేళాలో ఫిబ్రవరి 3న మౌని అమావాస్య రోజున అసంఖ్యాకంగా భక్తులు, సాధువులు, అఘోరాలు తరలివచ్చారు. అదే రోజు ప్రధాని నెహ్రూ వస్తున్నారని బారికేడ్లు ఏర్పాటు చేయడంతో జరిగిన తొక్కిసలాటలో అధికారికంగా 800 వందల మంది చనిపోయినా అనధికారిక లెక్కల ప్రకారం 2 వేల మంది చనిపోయి ఉండవచ్చన్న సమా చారం ఉందని తెలిపింది. 2013 మహాకుంభమేళాలో కూడా అలహాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 36 మంది చనిపోయారని తెలిపింది. ఇప్పుడు జరుగుతున్న కుంభమేళాలో మోడీ ప్రభుత్వం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిందని వివరించింది. ఇక దీనిపై మహా కుంభమేళాను నెహ్రూ మృత్యు కలిగా మార్చారని, 2 వేల మంది సాధువులు, భక్తు లను పొట్టన బెట్టు కున్నారని ఆరోపించారు. అలాగే అదే నిర్లక్ష్యంతో 2013లోనూ భక్తుల చావుకు హస్తం పార్టీ కారణమైనదని, కానీ మోదీ సారథ్యంలో మహాద్భు తంగా మహాకుంభమేళా జరుగుతుందని రాష్ట్ర బిజెపి ట్విట్టర్‌లో పేర్కొంది.




సమావేశంలో మాట్లాడుతన్న సిపిఐ నాయకుల చాడ వెంకటరెడ్డి

## పేదల హక్కుల కోసం మళ్లీ పోరాటాలకు సిద్ధం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, చాడ వెంకట్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన పార్టీ అని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలోని శివానుభవ మండపంలో ఆది వారం నిర్వహించిన సిపిఐ శతజయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కూడు, గూడు, భూమి కోసం అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచిన పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందన్నారు. కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కాలరాస్తుందన్నారు. రా బోయే రోజుల్లో ప్రజల్లో ఉంటూ పేదల హక్కుల కోసం మరోసారి పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సభలో పార్టీ కోసం యేళ్ల తరబడి పనిచేసిన సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కా రించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహిం చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు రామిరెడ్డి, మల్లేష్, దయానందరెడ్డి, అశోక్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి

### తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ నెట్‌వర్క్ హాస్పి టల్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు రాకపోవడంతో అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఈ నెల 10 నుంచి ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్సను నిలిపివేశామని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ నాయకులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ నాగార్జున రెడ్డి తెలిపారు. ఆదివారం అసోసియేషన్ నేతలు మీడియాతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులు రాకపోవడంతో ఈ నెల 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపి వేస్తామని ప్రభుత్వానికి చెప్పిన నేపథ్యంలో ఆరోగ్యశ్రీ సీఈవో అసోసియేషన్ నేతలతో ఈ నెల 9న చర్చలు జరిపారు. అయితే చర్చల్లో ఏ ఒక్క హామీ లభించకపోవడంతో ఈ నెల 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినట్టు తెలిపారు. కేవలం అత్యవసర సేవలను మాత్రమే కొనసాగి స్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యశ్రీ సేవలను నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో నిలిపి వేయడానికి కారణాలు తెలుపుతూ.. ఆసుపత్రులు కన్సల్టేషన్ మొత్తాలను, జీతాలను చెల్లించలేనందున కన్సల్టెంట్‌లు పని చేయడానికి ఇష్టపడటం లేదన్నారు. గత ఆరు నెలలుగా ఆసుపత్రులు డబ్బులు చెల్లించలేక పోయినందున సరఫరాదారులు తమ సరఫరాలను నిలిపివేశారని తెలిపారు. నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ నేతలు తమ ప్రధానమైన నాలుగు డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశామని.. కానీ ప్రభుత్వం వాటిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను రిలీజ్ చేయాలని అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. రూ. 1200కోట్లకు పైగా పెండింగ్ నిధులున్నాయని అసోసియేషన్ నేతలు చెబుతున్నారు.

## ఆదిలాబాద్‌లో అప్పుల బాధకు మరో రైతు ఆత్మహత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** పంట సాగుబడి కోసం చేసిన పెట్టుబడులు చేతి కందక అప్పుల ఊబిలో కూరుకుపోయిన అన్నదాతలు ఆత్మహత్యల బాటపడుతున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంకులో పురుగులమందు తాగి జాదవ్ దేవరావు (60) శనివారం తనువు చాలించిన ఉదంతం మరవక ముందే, ఆదివారం మరో గిరిజన రైతు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం కలకలం రేపింది. వీరిద్దరూ గిరిజన రైతులే కావడం, బ్యాంకుల అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి మృత్యువాత పడిన ఘటనలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం లింగోజి తాండకు చెందిన రాథోడ్ గోకుల్ (40) కౌలు రైతు గత 20 ఏళ్లుగా పది ఎకరాల భూమిని సాగుచేస్తూ పంట పెట్టుబడి కోసం గతంలో రూ.6 లక్షలు యాక్సిస్ బ్యాంకు నుండి రుణం తీసుకున్నాడు. పంట దిగుబడి రాక సంక్షోభంలో ఉన్న రైతు గోకుల్ కు రుణం చెల్లించాలని బ్యాంకు సిబ్బంది వేధించడం వల్లే ఈనెల 12న క్రిమిసంహారణ మందు (గడ్డి నివారణ మందు) తాగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. విషమ పరిస్థితిలో ఉన్న రైతు గోకుల్‌ను ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. గిరిజన రైతు ఆత్మహత్యఘటన వారి కుటుంబంలో తీరని విషాదం నింపింది.

**దేవరావుకు కన్నీటి వీడ్కోలు..**

శనివారం ఐసిఐసిఐ బ్యాంకు లోనే పురుగుల మందు తాగి చనిపోయిన రైతు జాదవ్ దేవరావు (60) అంత్యక్రియలు ఆయన సొంత గ్రామం రేణిగుడలో జరిగాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న, రైతు సంఘాల నేతలు, లంబాడ హక్కుల పోరాట సమితి నేతలు హాజరై నివాళులర్పించారు. ప్రభుత్వ సహాయం అందకపోవడం, బ్యాంకుల అప్పులు తీర్చలేక, సిబ్బంది వేధింపులకు గురై రైతులు ఆత్మహత్య బాటపడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

**రైతన్నలూ.. ఆత్మహత్యలొద్దు: మాజీమంత్రి హరీశ్‌రావు**

ఆదిలాబాద్ జిల్లాలో 24 గంటలు గడవకముందే రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని, రైతులెవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ పూర్తి చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్యాంకుల వేధింపులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల చావులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఉసురు ఎందుకు తీస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వమే బాధ్యత వహించాలి..రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని తెలిపారు. వరుసగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని.. అలాంటి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇప్పటి వరకు 402 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇంత జరుగుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేవంత్‌రెడ్డి విదేశ పర్యటనలతో ప్రయోజనం శూన్యం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యట నలతో రాష్ట్రానికి రూపాయి లాభం లేదని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి వివేకా నంద ఆరోపించారు. రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనలతో పెట్టుబడులు రాబోతున్నా యని అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. గతంలో ఆమెరికా, దావోస్ పర్యటనలతో పెట్టుబడులు తెచ్చామని ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు.
పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న విధంగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైజమని ఆరోపించారు. అదానీ కంపెనీ నుంచి రూ. 12వేల కోట్ల పెట్టుబడులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.862 కోట్లు మాత్రమే తీసుకొచ్చిందని వివరించారు. ఫార్మా సిటీ, ఎయిర్ పోర్ట్ మెట్రో, ఫార్ములా ఈ రేస్ రద్దు చేసిన సీఎం నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం వస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకపోవడంతో రాష్ట్రం నుంచి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని వెల్లడించారు.
వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అని మోసం చేశారని, దేవుళ్లపై ప్రమాణం చేసి రుణమాఫీ అని రైతులను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు వల్ల వచ్చాయని చెప్పుకుంటున్న రూ. 40,232 కోట్ల పెట్టుబడుల్లో అసలు నిజాలు ఏమిటి ? అదాని సంస్థలకు చెందిన రూ. 12,400 కోట్ల పెట్టుబడి అనుమానాస్పదంగానే ఉందని స్పష్టం చేశారు. గోడి కంపెనీ రూ. 160 కోట్ల విలువ చేసే ఒక చిన్న షెల్ కంపెనీ తెలంగాణలో రూ. 8,000 కోట్లు పెట్టుబడి ఎలా పెడుతుందనే సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. జేఎస్‌డబ్ల్యు సంస్థ ప్రకటించిన రూ. 9,000 కోట్ల పెట్టుబడి, వెబ్ వర్క్స్ సంస్థ ప్రకటించిన రూ. 5,200 కోట్ల పెట్టుబడి, గోద్రెజ్ సంస్థ ప్రకటించిన రూ. 1,270 కోట్ల పెట్టుబడిలో రూ. 300 కోట్లు గత బీఆర్ఎస్ హయాంలో జరిగినవేనని తెలిపారు. అప్పటి పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్ చొరవతో టాటా గ్రూప్, గోద్రెజ్ సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని గుర్తు చేశారు.




## శ్రీశైలం బ్యాక్‌వాటర్ దోపిడీకి గురవుతున్నా పట్టింపులేని తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు

### సామాజికశాస్త్రవేత్త అశోక్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ దోపిడికి పాల్పడుతున్న ప్రైవేటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థపై తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఉదాసీనత వదిలి చర్యలు తీసుకోవాలని సామాజికశాస్త్రవేత్త అశోక్ కుమార్, కె.ప్రభాకర్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి సైదారావు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం కుడికాలువ నుంచి పోతిరెడ్డిపాడు మీదుగా పిన్నాపురం రిజర్వాయర్‌కు చేరిన నీటిని దాని సమీ పంలోని సౌరవిద్యుత్ ఉత్పత్తి సంస్థ జలచౌర్యానికి పాల్పడుతోందని తెలి పారు. ఉదయం వేళ సౌరవిద్యుత్‌ను తయారించి రాత్రి వేళలో అక్రమంగా నీటిని ఉపయోగించు కొంటుందని ఆరోపించారు. పిన్నాపురం రిజర్వాయర్ 2015లో ఎపి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు నుంచి నీరు తరలించడం వల్ల హైదరాబాద్‌తోపాటు ఇతర తెలుగు రాష్ట్రాలకు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని వారు తెలిపారు.

## ఎల్లలు దాటిన తెలుగు సంస్కృతీ సంప్రదాయం

### మెల్‌బోర్న్‌లోని తెలుగు సంఘం సంబరాల్లో పిసిసి చీఫ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాలతో తెలుగు సం స్కృతి సంప్రదాయం ఎల్లలు దాటిందని మనం ఎక్కడ ఉన్నా మూలాలను మరిచిపోవద్దని వాటిని కాపాడుకుంటూ ముందుకు పోవాలని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మెల్‌బోర్న్ తెలుగు అసోసియేషన్ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాకు వచ్చినా మనవారి లోగిళ్ళ ముందు రంగురంగుల రంగవళ్ళులతో అలంకరించడంతో తెలుగుపల్లెలలో విహరిస్తున్నట్లు ఉందని ఆయన అన్నారు. ఇక్కడ కూడా పండగను ఆనందంగా జరుపుకుంటున్నారు అని అన్నారు. తెలంగాణలో మన ప్రభుత్వం ఉందిద ఇక్కడ ఉన్న తెలుగు పారిశ్రామిక వేత్తలు మీ ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టాలని అక్కడ అభి వృద్ధికి బాటలు వేయాలని కోరారు. మీ అందరి జీవితాలలో సంక్రాంతి వెలు గులు నిండాలని ఆయన ఆకాంక్షవ్యక్తంచేశారు. టిపిసిసి చీఫ్‌తో శివసేనారెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల వెనుకబాటుకు మాలలు కారణం కాదు

### ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు




రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రొ.హరగోపాల్, ఐలయ్య, వినోద్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 19, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై భిన్న మైన అవగాహనతో ఏర్పడిన వివాదం సమాజానికి శ్రేయ స్కరం కాదని పేర్కొంటూ రిజర్వేషన్ల వర్గీకరణపై కోర్టు తీర్పులో సూచించిన అంశాల్లో అపోహలు, వాస్తవాలపై 'సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రిసెర్చ్ ఫౌండేషన్' ఆధ్వ ర్యంలో ఆదివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కులాలు సజాతీయులు కారని, క్రిమి లేయర్, ఎంపరికల్ డేటా, ప్రాతినిధ్య భాగ స్వామ్యం, న్యాయపరమైన సమీక్ష పరిధి తదితర అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్నవారు తమతమ అభిప్రాయాలు తెలిపారు. ప్రొ.హర గోపాల్ మాట్లాడుతూ మాదిగల వెనుకబాటుకు మాలలు కారణం కాదన్నారు. బిజెపికి 400 పార్లమెంటు సీట్లు వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు ఉండేవి కాదన్నారు. కంచే ఐలయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రాష్ట్ర పతి ఉత్వర్వులకు విరు ద్ధం అన్నారు. రాష్ట్రపతి నోటిపై చేసిన కులాలను సజాతీయులు కావు అన డాన్ని అంగీకరిస్తే రాష్ట్ర పతి ఉత్తర్వులను తిరస్క రించినట్లే అని పేర్కొ న్నారు. గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ అంటరానితనం ఇంకా అమలులో ఉన్నప్పుడు వర్గీకరణ ద్వారా అంటరానితనం పోతుందా అని ప్రశ్నించారు. 371డి ప్రకారం రాష్ట్రాలు, జిల్లా, జోనల్ పోస్టుల వర్గీకరణ చేయాలన్నారు. సుప్రీం తీర్పు ప్రకారం వర్గీకరణ చేస్తే క్రిమిలేయర్ వర్తిస్తుందని హెచ్చరించారు. హైకోర్టు సీనియర్ కౌన్సిల్ ఉపేందర్‌రావు మాట్లాడుతూ ఏకసభ్య కమీషన్‌కు చట్టబద్దత లేదని, న్యాయసమీక్షలో నిలువదని తెలిపారు. ప్రొ.కోదండరామ్, పిఎల్. విశ్వేశ్వర్‌రావు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను సమర్థిం చారు. న్యాయవాది శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా రమేష్ బాబు తీర్పులోని లొసుగులను తెలి పారు. సమావేశం అనంతరం మరో సారి చర్చ జరపనున్నట్లు పేర్కొన్నారు. సమా వేశంలో విద్యా, సామాజికవేత్తలు సర్వ య్య, మందాల భాస్కర్, బైరి వెంకటేశ్, మామిడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలో లలిత జ్యుయెలరీ మార్ట్ ప్రారంభం



**హనుమకొండ బ్యూరో. ప్రభాతవార్త, జనవరి 19:** ప్రముఖ నగల రుద్రవరం సంస్థ లలిత జ్యువెలరీ హన్మకొండ నగరంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అయింది .షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మేయర్ గుండ సుధారాణి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి, లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మేయర్ గుండ సుధారాణి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రముఖ నగల షోరూం హనుమకొండ నగరంలో ప్రారంభం రావడం సంతోషదాయకం శుభసూచకం అన్నారు ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో నగల ధరలు ఉండడం మంచి పరిణామం అన్నారు. సందర్భంగా షోరూంలోని నగలను వస్త్రాభరణాలను పరిశీలించి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాల పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామియా గుర్తింపు తెచ్చుకున్న లలిత జ్యువెలరీ ఇప్పుడు హనుమకొండలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొంది పంది ఇప్పుడు హనుమకొండ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు సర్వం సిద్ధమైందన్నారు. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు తక్కువ ధరలో నగలు ఇవ్వాలని ఉద్దేశంతో వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని నగల దుకాణాలలో ధరలు చెక్ చేసుకుని మా షోరూంలో ధరలను సరిచూసుకోండి డబ్బులు ఊరికే రావని ఎక్కడ తక్కువ ఉంటే అక్కడ కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మా షో రూమ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఈ ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు నగపై తరుగులో రెండు శాతం తగ్గింపు అదేవిధంగా క్యారెట్ కు 6000 తగ్గింపు ఉన్నట్లు తెలిపారు లలిత జ్యువెలరీ షోరూంలో మార్కెట్ కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందజేస్తామన్నారు ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని డబ్బును ఆదా చేయాలని చైర్మన్ కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, శ్రీమాన్, జ్యువెలరు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20-1pg10exR.qxd:20-1pg10exR.qxd 01/01/01 8:24 AM Page 1



# అండర్19 వరల్డ్ కప్‌లో.. భారత్ బోణీ

## వెస్టిండీస్‌పై 9 వికెట్లు తేడాతో గెలుపు

## మరో మ్యాచ్‌లో మలేసియాపై 135 రన్స్‌తో శ్రీలంక విన్



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ బోణీ కొట్టింది. కౌలాలంపూర్ వేదికగా వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూల్చారు. పరుణిక సిసోడియా మూడు, ఆయుశి శుక్లా, జోషిత్ వీజేతలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో ముగ్గురు విండీస్ బ్యాటర్లు రనౌటయ్యారు. విండీస్ ఇన్నింగ్స్‌లో అసాబి ఖలందర్ 12 పరుగులు, కేనిక కస్సార్ 15 పరుగులు చొప్పున రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. ఏకంగా ఐదుగురు విండీస్ బ్యాటర్లు డకౌటయ్యారు. ఇక 45 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ గొంగడి త్రిష 4 పరుగులు చేసి ఔట్ అయింది. ఇక కమలిని 16 పరుగులు, సనికా ఛల్కే 18 పరుగులతో భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. విండీస్ బౌలర్ క్లాక్స్‌టన్‌కు త్రిష వికెట్ దక్కింది. కాగా, ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్, శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్‌తో కలిసి గ్రూప్ ఏలో పోటీపడుతుంది. ఈ గ్రూప్‌ఏలో భాగంగా ఆదివారం జరిగిన మరో మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక 139 పరుగుల భారీతేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మలేషియా 23 పరుగులకే ఆలౌటైంది.

# విజయ్ హజారే ఛాంపియన్ కర్ణాటక

## ఫైనల్లో 36 పరుగుల తేడాతో విదర్భ ఓటమి



**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025 టైటిల్‌ను కర్ణాటక జట్టు చేజిక్కించుకుంది. విదర్భతో వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో కర్ణాటక 36 పరుగుల తేడాతో నెగ్గి ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 349పరుగులు ఛేదనలో విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌటైంది. ధ్రువ్‌షోరే 111 బంతుల్లో 110 పరుగులు,8ఫోర్లు, 2సిక్సలు కొట్టి శతకంతో చెలరేగినా విదర్భకు ఓటమి తప్పలేదు. కర్ణాటక బౌలర్లలో వాసుకి కౌశిక్, ప్రసిధ్ కృష్ణ, అభిలాష్ శెట్టి తలో 3 వికెట్లు పడగొట్టగా హార్దిక్ రాజ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. భారీ ఛేదనలో విదర్భ స్కోర్ బోర్డు ముందుకు కదులుతున్న ప్పటికీ వికెట్లు క్రమంగా పడ్డాయి. యశ్ రాథోడ్ 22 పరుగులు, కరుణ్ నాయర్ 27 పరుగులు, జితేశ్ శర్మ 34పరుగులు చేసి భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. చివర్లో హర్ష్‌దుబే 63పరుగులుచేసి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో పోరాడిన హర్ష్ దూబే మ్యాచ్‌పై ఆశలు రెకెత్తించినా, మరో ఎండ్‌లో వికెట్లు పడ్డాయి. ఇక అభిలాష్ శెట్టి బౌలింగ్‌లో హర్ష్ దూబే క్యాచ్ ఔట్ అవ్వడంతో మ్యాచ్ ముగిసింది. ఇక విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ ఒంటిచేత్తో జట్టను ఫైనల్ వరకూ తీసుకువచ్చాడు. భారీ ఛేదనలో కరుణ్ 27 పరుగులతో ఆకట్టుకోలేకపోయాడు. అయితే ఈ ఎడిషన్‌లో మాత్రంఅత్యధిక రన్‌స్కోరర్‌గా నిలిచాడు.8 మ్యాచ్‌ల్లో కరుణ్ 779 పరుగులతో టోర్నీని ముగించాడు. అంతకుముందు కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 348 పరుగుల తో భారీస్కోర్ సాధించింది.సమరన్ రవిచంద్రన్ 101 పరుగులు; 92 బంతుల్లో 7ఫోర్లు, 3 సిక్సర్లుతో శతక్కొట్టాడు. క్రిష్ణన్ శ్రీజిత్ 78 పరుగులు, అభినవ్ మనోహర్79 పరుగులతో చెలరేగారు. విదర్భ బౌలర్లలో భూట్లే, దర్శన్ చెరో 2 వికెట్లు పడగొట్టగా యశ్ ఠాకూర్, యశ్ కాదం తలో వికెట్ తీశారు.

# లక్నో జెయింట్స్‌లో కెప్టెన్ రేస్

## పోటీ పడుతున్న సీనియర్లు

## పటిష్ట పరిచే దిశగా ఫ్రాంచైజీ



**ఢిల్లీ:** ఈసారి కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో ఇండియన్ సూపర్ లీగ్ (ఐపీఎల్)-2025లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సీజన్లో అయినా తొలి టైటిల్ కైవసం చేసుకోవాలని ఆ జట్టు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాను వేస్తుంది. లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్లలో ప్లే ఆఫ్ స్థాయి జట్టుగా నిలిచినప్పటికీ ఐపీఎల్-2024లో తమ ప్రదర్శనతో నిరాశపరిచింది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచిన లిలీబి లోనెట్ రన్ రేట్ కారణంగా ప్లేఆఫ్‌ను కోల్పోయింది. ఈ నేపథ్యంలో, ఐపీఎల్-2025 సీజన్‌కు ముందుగా తమ కొత్త కెప్టెన్‌ను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ తమ జట్టు కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను వదులుకొని, రిషబ్ పంత్, నికోలస్ పూరన్‌నులో ఒకరిని కొత్త సారథిగా నియమించనున్నట్లు సమాచారం. రిషబ్ పంత్ తన అనుభవంతో ముందస్తు ఎంపికగా కనిపిస్తుండగా, పూరన్ కూడా సమర్థమైన ప్రత్యామ్నాయంగా ఉంది. ఇదే సమయంలో రిషబ్, పూరన్‌తో పాటు, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోనీలు సైతం పోటీ పడుతున్నారు. అయితే కెప్టెన్సీ రేసులో వారిలో రిషబ్ పంత్, నికోలస్ పూరన్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. దీంతో ఫ్రాంచైజీ యాజమాన్యం కెప్టెన్సీ ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రూ.27 కోట్లకు 2024 మెగా వేలంలో లిలీబి ద్వారా కొనుగోలు చేయబడ్డ పంత్, కెప్టెన్సీ రేసులో ముందు ఉన్నాడు. 2021-2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్న పంత్, తన కెప్టెన్సీ అనుభవంతో ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. 2023 సీజన్ మినహా, ఇతర సీజన్లలో అతని నాయకత్వం జట్టుకు బలాన్నిచ్చింది. అలాగే వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ పూరన్ లక్నో జట్టులో ప్రధాన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. 2024 సీజన్‌లో పూరన్ అత్యధిక రన్లు సాధించాడు. ప్రస్తుతం ఐఎల్‌టి20లో ఎంఐ ఎమిరేట్స్‌కు నాయకత్వం వహిస్తున్న పూరన్, ఫ్రాంచైజీ క్రికెట్‌లో కెప్టెన్సీ అనుభవం కలిగి ఉన్నాడు. కాగా 2022 నుంచి లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన రాహుల్, 2024 ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమి తర్వాత యజమాని సంజీవ్ గోయెంకాతో వచ్చిన మనస్పర్థల కారణంగా జట్టును విడిచాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరాడు. గతంలో ముంబై ఇండియన్స్‌తో పని చేసిన జహీర్ ఖాన్, ప్రస్తుతం లక్నో జట్టుకు మెంటార్‌గా సేవలందిస్తున్నాడు. అతని మార్గదర్శకత్వంలో, జట్టు పునర్నిర్మాణం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈ నెల 20న కోల్‌కతాలోని ఆర్‌పి సంజీవ్ గోయంకా గ్రూప్ (ఆర్‌పిఎస్‌జి) ప్రధాన కార్యాలయంలో జరగబోయే విలేకరుల సమావేశంలో గ్రూప్ చైర్మన్ సంజీవ్ గోయెంకా కొత్త కెప్టెన్ పేరును వెల్లడిస్తారని సమాచారం. ఫ్రాంచైజీ కొత్త జెర్సీ ఆవిష్కరణ కూడా జరిగే అవకాశం ఉంది.

# సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి

## ఇండియన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ ప్రస్థానం

**ఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో భారత ప్రస్థానం ముగిసింది. టైటిల్‌పై ఆశలు రేపిన భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పోరాటానికి సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 14-21తో మలేషియాకు చెందిన గో జి ఫి-నూర్ ఇజుద్దీన్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఏడో సీడ్‌సాత్విక్, చిరాగ్‌జంట తొలి గేమ్‌లో మాత్రమేఒకింత దీటైన పోటీనిచ్చింది.అయితే కీలకమైన రెండో గేమ్‌లో ప్రత్యర్థికి సవాలు విసిరేందుకు ప్రయత్నించినా లాభంలేకపోయింది. మెరుపులాంటి స్మాష్‌లకు తోడు సుదీర్ఘమైన ర్యాలీలతో మలేషియా జోడీ పాయింట్లు ఖాతాలోవేసుకుని మ్యాచ్‌ను తమవశం చేసుకుంది.





# తొలి టెస్టులో పాకిస్థాన్ గెలుపు

## 127 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో గెలుపొందింది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ చేతులెత్తేసింది. పాక్ స్పిన్నర్లు సాజిద్ ఖాన్ (15-3-50-5), అబ్రార్ అహ్మద్ (11.3-2-27-4), నౌమన్ అలీ (10-1-42-1) చెలరేగడంతో విండీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 123 పరుగులకే కుప్పకూలింది. విండీస్‌ను గెలిపించేందుకు అలిక్ అథనాజ్ (55) విఫలయత్నం చేశాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ (12), మికైల్ లూయిస్ (13), టెవిన్ ఇమ్లాచ్ (14), కెవిన్ సింక్లెయిర్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కీసీకార్తీ 6, జస్టిన్ గ్రీవ్స్ 9, కవెమ్ హాడ్జ్, మోటీ, వార్రికన్ డకౌటయ్యారు. విండీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జోమెల్ వా రికన్ (18-3-32-7) స్పిన్ మాయాజాలం దెబ్బకు పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులకే ఆలౌటైంది. గుడకేశ్ మోటీ ఓ వికెట్ తీయగా, ఇద్దరు పాక్ ఆటగాళ్లు రనౌట్ అయ్యారు. పాక్ ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ (52) టాప్ స్కోరర్ కాగా, ముహమ్మద్ హురైరా 29, బాబర్ ఆజమ్ 5, కమ్రాన్ గులామ్ 27, సౌద్ షకీల్ 2, మహ్మద్ రిజ్వాన్ 2, సల్మాన్ అఘా 14, నౌమన్ అలీ 9, సాజిద్ ఖాన్ 5, ఖుర్రమ్ షెహజాద్ డకౌటయ్యారు. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే కుప్పకూలింది. నౌమన్ అలీ (11-2-39-5), సాజిద్ ఖాన్ (12-0-65-4), అబ్రార్ అహ్మద్ (1.2-16-1) విండీస్ నడ్డివిరిచారు. విండీస్ ఇన్నింగ్స్‌లో 10, 11వ నంబర్ ఆటగాళ్లు వార్రికన్ (31 నాటౌట్), జేడన్ సీల్స్ (22) మాత్రమే 20కి పైగా పరుగులు చేశారు. బ్రాత్‌వైట్ (11), కెవిన్ సింక్లెయిర్ (11), మోటీ (19) రెండంకెల స్కోర్లు చేయగా, మికైల్ లూయిస్ (1), కీసీకార్తీ (0), కవెమ్ హాడ్జ్ (4), అలిక్ అథనాజ్ (6), జస్టిన్ గ్రీవ్స్ (4), టెవిన్ ఇమ్లాచ్ (6) సింగిల్ డిజిట్ స్కోర్లకే టపా కట్టేశారు. ఇక ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (84), మహ్మద్ రిజ్వాన్ (71) అర్ధ సెంచరీలు సాధించి పాక్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ 11, ముహమ్మద్ హురైరా 6, బాబర్ ఆజమ్ 8, కమ్రాన్ గులామ్ 5, సల్మాన్ అఘా 2, నౌమన్ అలీ 0, సాజిద్ ఖాన్ 18, ఖుర్రమ్ షెహజాద్ 7 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో వార్రికన్, జేడన్ సీల్స్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, కెవిన్ సింక్లెయిర్ 2, మోటీ ఓ వికెట్ దక్కించుకున్నారు. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టెస్ట్ ఇదే వేదికగా ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది.

# వాణిజ్యం

# 53% పెరిగిన రియల్ ఎస్టేట్ విక్రయాలు

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతదేశంలో విలాసవం తమైన గృహాల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ప్రత్యేకించి రూ.4 కోట్లు, అంతకంటే ఎక్కువ ధర ఉన్న గృహాల డిమాండ్ బాగా పెరిగిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ సీబీఆర్ఈ డేటాలో విశ్లేషించింది. ఈ గృహాల విక్రయాలు 2024లో ఏడు ప్రధాన నగరాల్లో 53 శాతం పెరిగాయని పేర్కొంది. గత ఏడాది విక్రయించిన మొత్తం లగ్జరీ హౌసింగ్ యూనిట్ల సంఖ్య 19,700గా ఉంటే, 2023లో విక్రయించిన 12,895 యూనిట్లుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం లగ్జరీ గృహాలకు అతిపెద్ద మార్కెట్‌గా



అవతరించిందని ఆ డేటాలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ఏరియా అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలను నమోదుచేసిందని, 2024లో ఈ ప్రాంతంలో 10,500యూనిట్లు అమ్ముడయ్యాయి. అయితే 2023లో కేవలం 5,525 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. జాతీయ రాజధాని ప్రాంతంలో హైఎండ్ రియల్ ఎస్టేట్‌కు పెరుగుతున్న డిమాండ్ పెరుగుతున్న విక్రయాల బట్టి అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.
లగ్జరీ గృహాల అమ్మకాల జోరు భవిష్యత్‌లో కూడా కొనసాగుతుందని, రాబోయే త్రైమాసికాల్లో అమ్మకాలతో పాటు కొత్త గృహాల యూనిట్ లాంచ్‌లు రెండూ స్థిరంగా ఉంటాయని సీబీఆర్ఈ ఇండియా, సౌత్‌ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా చైర్మన్, సీఈఓ అన్షుమాన్ మ్యాగజైన్ చెబుతున్నారు. నోయిడా, బెంగళూరు, పుణె, చెన్నై వంటి నగరాల్లో మధ్యతరగతి అభివృద్ధితో సాంప్రదాయకంగా అనుబంధం ఉన్న నగరాల్లో ఉన్నతస్థాయి ప్రాజెక్టుల వైపు ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపు తున్నారని చెబుతున్నారు. లగ్జరీ గృహాల డిమాండ్ పెరగడం అనేది గృహయజమానులపై ప్రజల అవగాహనలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుందని నిపుణులు చెబుతున్నారు లగ్జరీ హౌసింగ్ మార్కెట్‌లో కీలకమైన ముంబైలో అమ్మకాలు బాగా పెరిగాయి. 2024లో 5,500 లగ్జరీ యూనిట్లు అమ్ముడుకాగా 2023లో 4,200 యూనిట్లు అమ్ము డయ్యాయి. పూణేలోని లగ్జరీ హోమ్ మార్కె ట్ గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈ నగరంలో అమ్మకాలు 400 యూనిట్ల నుంచి 825 యూనిట్లకు పెరిగా యి. అయితే బెంగ ళూరులో స్వల్ప క్షీ ణత నమోదైంది. ఇక్కడ అమ్మ కాలు గతేడా ది 265 యూని ట్లు ఉంటే ప్రస్తుత త్రైమాసికంలో 50 యూనిట్లు మాత్రమే అమ్ము డయ్యా యి. అలాగే కోల్‌కతాలో, విలాసవంతమైన గృహాల విక్రయాలు 310 నుంచి 530 యూనిట్లకు పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో లగ్జరీ గృహాల అమ్మకాల్లో స్థిరమైన పెరుగుదల కనిపించింది. 2023లో 2,030 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 2,100యూనిట్లకు చేరుకుంది. చెన్నైలో 2024లో 165-275 యూనిట్లకు పెరి గింది.

# వరల్డ్ నం.3 స్టార్టప్ ఎకోసిస్టంగా భారత్

**న్యూఢిల్లీ, జనవరి 19:** పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) జనవరి 15 నాటికి దాదాపు 1.59 లక్షలకు పైగా స్టార్టప్‌లను గుర్తించిందని, దీంతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఏర్పడినట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం (జనవరి 15) తెలిపింది. 2016 నుంచి 2024 అక్టోబరు 31 వరకు దేశ యువతకు 16.6 లక్షలకుపైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించినట్లు వెల్లడించింది. ఇవి నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడ్డాయని పేర్కొంది. వీటిల్లో ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీ 2.04 లక్షల ఉద్యోగాలతో అగ్రగామిగా కొనసాగుతుంది. ఆ తర్వాత 1.47 లక్షల ఉద్యోగాలతో హెల్త్‌కేర్ అండ్ లైఫ్‌సైన్స్, దాదాపు 94 వేల ఉద్యోగాలతో ప్రొఫెషనల్ అండ్ కమర్షియల్ సర్వీస్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2016, జనవరి 16న భారత్‌లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' తొమ్మిదేళ్ల పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. 2016లో ప్రారంభమైన స్టార్టప్ ఇండియా దేశంలోనే ఒక పరివర్తనాత్మక ప్రయాణమని కొనియాడింది. అందుకే జనవరి 16వ తేదీని 'నేషనల్ స్టార్టప్ డే'గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీవిదిళి వంటి ప్రధాన కేంద్రాలు స్టార్టప్ ఇండస్ట్రీలో ముందంజలో ఉన్నాయి. అయితే చిన్న నగరాలు దేశం వ్యవస్థాపక ఊపందుకోవడానికి ఎక్కువగా దోహదపడ్డాయని పేర్కొంది. ఫిన్‌టెక్, ఎడ్‌టెక్, హెల్త్‌టెక్, ఇ-కామర్స్‌లోని స్టార్టప్‌లు స్థానిక సవాళ్లను అధిగమించి ప్రపంచ గుర్తింపును పొందినట్లు పేర్కొంది.గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య 2016లో 500 ఉండగా 2025 జనవరి 15 నాటికి వాటి సంఖ్య అనూహ్యంగా 1,59,157కి పెరిగినట్లుతెలిపింది. గతేడాది అక్టోబర్ 31నాటికి గుర్తింపు పొందిన దాదాపు 73,151 స్టార్టప్‌లలో మహిళా డైరెక్టర్‌లు ఉన్నారని, ఇది దేశంలో మహిళా పారిశ్రామికవేత్తల పురోగతిని వెల్లడిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.




# ఈక్విటీ మార్కెట్లకు 11 కంపెనీల ఎంట్రీ

**ముంబై, జనవరి 19:** జనవరి నాలుగో వారంలోనూ ఐపీఓల హవా కొనసాగనుంది. మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్‌తో పాటూ ఎస్ఎంఈ విభాగం నుంచి మూడు సంస్థలు సిద్ధమవుతున్నాయి. మరో 7 కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్ లిస్ట్ కానున్నాయి.మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.220.50 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యం గా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయ నుంది. ధరల శ్రేణిగా రూ.279-294ను నిర్ణయిం చింది. ఇష్యూ22న ప్రారం భమై 24న ముగియనుం ది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు)కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఎస్ఎంఈ విభాగం నుంచి కేపిటల్ నంబర్స్ ఇన్ఫోటెక్ పబ్లిక్‌ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.169.37 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ధరల శ్రేణి రూ.250-263గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 20న ప్రారంభమై 22న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.20లక్షల తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా రూ.84.69 కోట్ల విలువైన షేర్లు జారీ కానున్నాయి. జనవరి 27న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో జాబితా కానున్నాయి. రెక్స్‌ప్రోలో ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఐపీఓ ద్వారా రూ.58.65 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.50 లక్షల తాజా షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 4.50లక్షల షేర్లు జారీ చేయనున్నారు. బిడ్డింగ్ విండో జనవరి 22న ప్రారంభమై 24న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.145గా ప్రకటించింది. రూ.24.58 కోట్లు సమీకరించాలనే ఉద్దేశంతో ఎస్ఎంఈ విభాగం నుంచి జీబీ లాజిస్టిక్స్ కామర్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 24న మొదలై 28న ముగుస్తుంది. ధరల శ్రేణి ఇంకా ప్రకటించలేదు. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణను




సొంతం చేసుకున్న డెంటల్ ఉత్పత్తుల కంపెనీ లక్ష్మీ డెంటల్ లిమిటెడ్ షేర్లు జనవరి 20న జాబితా కాను న్నాయి. కాబ్రా జ్యూయెలర్స్ జనవరి22, రిషబ్ సెక్యూ రిటీస్ జనవరి22, ల్యాండ్‌మార్క్ ఇమిగ్రేషన్ జనవరి23, స్టాలియన్ ఇండియా ఫ్లోరోకెమికల్స్ షేర్లు జనవరి 23, ఇఎంఇ పార్ట్‌నర్స్ జనవరి24న ఎంట్రీ ఇవ్వను న్నాయి.


# పాన్‌కార్డు అప్‌డేట్ పేరిట కొత్త సైబర్ క్రైమ్

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఇటీవల కాలంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) కస్టమర్‌లు తమ పాన్ కార్డ్ వివరాలను అప్‌డేట్ చేయనందుకు 24 గంటల్లో తమ బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేసినట్లు మెసేజ్‌లు వస్తున్నాయి. అంతేకాకుండా ఆ మెసేజ్‌లో అనుమానాస్పద లింక్‌లు ఉంటున్నాయని, వాటి ద్వారా పాన్ కార్డు వివరాలను అప్‌డేట్ చేయాలని సూచిస్తున్నాయి. అయితే ఆ మెసేజ్‌లను ఎవరైనా క్లిక్ చేస్తే స్కామ్ వెబ్‌సైట్‌లకు రీ డైరెక్ట్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్కామర్‌లు ఫిషింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేస్తున్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఈసందేశాలను ఫేక్ అని స్పష్టంచేసింది. ఇండియా పోస్ట్ అటువంటి హెచ్చరికలను పంపదని స్పష్టం చేసింది. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయడం,వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మానుకోవాలని ప్రజలకు సూచించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేసింది. ఫిషింగ్ స్కామ్ ద్వారా స్కామర్లు పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్‌ల వంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారు. సాధారణంగా మీ బ్యాంక్ లేదా షాపింగ్ వెబ్‌సైట్ వంటి విశ్వసనీయ సంస్థల నుంచి వచ్చినట్లుగా కనిపించే నకిలీ ఇ-మెయిల్‌లు, సందేశాలు లేదా లింక్‌లను పంపుతారు. మీరు ఆ లింక్‌లపై క్లిక్ చేస్తే లేదా మీ వివరాలను ఇచ్చినట్లయితే, స్కామర్‌లు మీ సమా చారాన్ని దొంగిలించి, మీకు హాని కలిగించేలా ఉపయోగించవచ్చు.




# శరవేగంగా విస్తరిస్తున్న క్విక్ కామర్స్

**ముంబై, జనవరి 19:** కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులను నిమిషాల్లో డెలివరీ చేస్తామని హామీ ఇస్తున్న క్విక్ కామర్స్ బిజినెస్ పట్టణ ప్రాంతాల్లో వేగంగా ప్రజాదరణ పొందుతోంది. ఇప్పటికి బ్లింకిట్, ఇన్ని మార్ట్, బిగ్ బాస్కెట్, జెప్టో వంటి సంస్థలు ఈ సర్వీసులు అందిస్తున్నాయి. అయితే ఈ బిజినెస్‌పై ప్రజాదరణతోపాటు విమర్శలు సైతం పెరుగుతున్నాయి. ఇందుకు కొన్ని కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యతిరేక పోటీ విధానాలు క్విక్ కామర్స్ సంస్థలు వ్యతిరేక పోటీ విధానాలను అనుసరిస్తున్నాయనే వాదనలున్నాయి. సాంప్రదాయ రిటైలర్లు, ముఖ్యంగా కిరాణా దుకాణాదారులపై క్విక్ కామర్స్ ప్రభావం భారీగా ఉంది. ఈ సంస్థలు అందించే డిస్కౌంట్లు, నేరుగా ఇంటికి డెలివరీ చేసే సేవలతో కిరాణాదారుల వ్యాపా రం తీవ్రంగా దెబ్బతింది. వినియోగదారులకు వేగంగా సర్వీసులు అందించేందుకు స్థానికంగా డార్క్ స్టోర్లను, చిన్న, ఆటోమేటెడ్ గోదాములను ఉపయోగిస్తున్నాయి.సాంప్రదాయ రిటైల్ విధానంలో వివిధ దశల్లో ఉండే మధ్యవర్తుల కమీషన్ల బాదరబందీ లేకపోవడంతో క్విక్ కామర్స్ సంస్థలు ఆకర్షణీయమైన ధరకే ఉత్పత్తులను అందిస్తుండటం సైతం కస్టమర్లు వాటి వైపు మొగ్గు చూపేందుకు దోహదపడుతోంది. ఈ నేపథ్యంలో నిత్యావసరాల మార్కెట్లో ఆధిపత్యం ఉన్న కిరాణా స్టోర్స్ మనుగడ కోసం పోరాడి పరిస్థితులు నెలకొంటున్నాయి. క్విక్ కామర్స్ వినియోగం 2024-25లో 74%వృద్ధి నమోదు చేయనుంది. 2023-28 మధ్యలో 48% వార్షిక వృద్ధితో అత్యంత వేగంగా ఎదిగిన మాధ్యమంగా నిలవనుందని కొన్ని నివేధికలు చెబుతున్నాయి. విదేశీ పెట్టుబడుల దుర్వినియోగం క్విక్‌కామర్స్ వాణిజ్యం పెరగడం స్థానిక రిటైలర్లకు గొడ్డలిపెట్టుగా మారింది. సౌలభ్యం, తక్కువ ధరలకు ఆకర్షితులైన చాలా మంది వినియోగదారులు తమ షాపింగ్ అలవాట్లను మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మార్పు ఫలితంగా సాంప్రదాయ దుకాణాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. రిటైల్ మార్కెట్‌ను పూర్తి తమ వైపు తిప్పుకోవాలనే ఉద్దేశంతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు విదేశీ పెట్టుబడులను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14